అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 15-2-2024 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 45 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

వీల్‌చైర్ నాటకాలు మానండి
ప్రగల్భాలొద్దు..చర్చకు రండి



- కాళేశ్వరం, గోదావరి జలాలపై వాస్తవాలు తేలాలి
- మాజీ సీఎం స్థాయిలో ఎలాంటి భాషను వాడుతున్నారు?
- చచ్చిన పామును మేమెందుకు చంపుతాం : కేసీఆర్‌నుద్దేశించి అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులపైనా, గోదావరి నదీ జలాలపైనా చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, బీఆర్ఎస్ఎల్పీ నేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రగల్భాలు మాని సభలో చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బుధవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల, పంపు హౌజ్‌ల విషయంలో చాలా విషయాలపైనా వాస్తవాల ప్రాతిపదిక చర్చ జరిగేలా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ సమాజం, రైతులు, ప్రజల పట్ల గౌరవం ఉంటే ప్రధాన ప్రతిపక్షం తమ ఆహ్వానాన్ని మన్నించి మేడిగడ్డకు వస్తే బాగుండేదన్నారు. సభ్యులమంతా ప్రాజెక్టులను పరిశీలించి అక్కడ జరిగిన నష్టాన్ని, రైతులకు వచ్చిన కష్టాన్ని అర్థం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపే అవకాశాన్ని బీఆర్ఎస్ వదులుకున్నదన్నారు. మేడిగడ్డకు రాకపోనూ కొత్తగా వచ్చిన తమ ప్రభుత్వమే ఏదో తప్పు చేసినట్టు చిత్రీకరించే ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. 'మాజీ ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ నల్లగొండలో మాట్లాడిన భాషపై ...8లో



ప్రభుత్వం మా గొంతు నొక్కుతోంది

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరాలు 8లో..
- అసెంబ్లీ మీడియా పాయింటు వద్దకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్ల వద్ద ఎమ్మెల్యేల బైటాయింపు



కోరం లేదు.. మేం వెళ్లిపోతాం : హరీశ్‌రావు

- సభను పక్కదోవ పట్టించొద్దు.. కోరం ఉంది : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'సభలో కోరం లేదు..మేం వెళ్లిపోతాం' అని హరీశ్‌రావు అనగా..సభను పక్కదోవ పట్టించొద్దు. కోరం ఉంది అని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. బుధవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభానికి ముందు ఈ ఘటన చోటుచేసుకున్నది. సభ ప్రారంభంకాగానే పాలకపక్షాన్ని ఇరుకునపెట్టేందుకు ప్రతిపక్ష సభ్యులు యత్నించారు. 'సెక్రెటరీగారూ..సమయం 10:05 అవుతున్నది. ఇంకా గంట మోగలేదు. ఇదేంటండి. కనీసం ...8లో

సమ్మిళిత అభివృద్ధి జరగాలి

- మేడిగడ్డ వ్యవహారం బాధ కలిగిస్తోంది
- కారకులపై చర్యలు తీసుకోవాలి
- బడ్జెట్‌లో పొందుపర్చిన అంశాలు ఆశాజనకంగా ఉన్నాయి.
- పద్దును స్వాగతిస్తున్నాం : శాసన మండలిలో అలుగుబెల్లి నర్సిరెడ్డి




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధి జరగాలని భావించిన ప్రభుత్వం, ఆ విషయాన్ని బడ్జెట్ ప్రసంగంలో వ్యక్తం చేయటం అభినందనీయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ...8లో

దశాబ్దం నుంచి దగా
మోడీ హామీలు నీటి మీద రాతలే....!

- రెట్టింపు కాని అన్నదాతల ఆదాయం
- ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమంటూ బుకాయింపు
- యూపీఏ పాలనలో కంటే దారుణం
- ఎంఎస్‌పీల పెంపూ కనిష్టమే



2016లో జరిగిన పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. 2022 నాటికి దేశంలో అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానని అందులో సగర్వంగా ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తామని 2019లో విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలో కూడా బీజేపీ నమ్మబలికింది. ఇందుకోసం సంస్థాగత సంస్కరణల నిమిత్తం నగదు బదిలీ సహా పలు చర్యలను ఏకరువు పెట్టింది. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మోడీ ఇచ్చిన హామీ అలాగే మిగిలిపోయింది. ఆయన హయాంలో రైతన్నల ఆదాయం మరింత పడిపోయింది.

న్యూఢిల్లీ : అన్నదాతల్ని ఆదుకుంటామంటూ మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చింది...ఆ లక్ష్య సాధన కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు 2016లోనే ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2012-13లో జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం ...15లో

జులుం తగదు..



అన్నదాతలపై జులుం తగదు. తులపై పోలీసుల చర్యను ఖండిస్తున్నాం. రైతులపై టియర్ గ్యాస్ షెల్స్ కాల్చడానికి డ్రోన్‌లను ఉపయోగించడం, అన్ని రకాల బారికేడ్లు ఏర్పాటు చేయడం గురించి మేము ఎప్పుడూ వినలేదు. రైతుల పాదయాత్రను ఆపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. రైతులను గౌరవించడం, మనందరికీ అన్నం పెట్టే అన్నదాతలను గౌరవించడం ప్రభుత్వం బాధ్యత. ఈ అణచివేతకు తక్షణమే ముగింపు పలకాలి. అర్థవంతమైన చర్చలు జరగాలని కోరుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం జరగనుంది. కార్మిక సంఘాలతో పాటు రంగాల పారిశ్రామిక సమ్మె కూడా జరుగుతుంది. ఇది మోడీ ప్రభుత్వం విస్మరించలేని విషయం. ఇది వెంటనే అంగీకరించాలి".

- సీతారాం ఏచూరి
సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి



రైతులపై పోలీసుల కర్కశం

- మళ్లీ టియర్ గ్యాస్ ప్రయోగం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' నిరసన ప్రదర్శనను అడ్డుకునేందుకు ఢిల్లీలో అడుగడుగునా భద్రతా ఏర్పాట్లు చేయడం, సెంట్రల్ ఢిల్లీలో హర్యానా ...15లో

నేరస్తులుగా చూడొద్దు

- వారితో సంప్రదింపులు అవసరం : మధురా స్వామినాథన్ సూచన



న్యూఢిల్లీ : అన్నదాతలను నేరస్తులుగా చూడవద్దని హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె, ...15లో

16న సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి
వామపక్ష పార్టీల పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు తలపెట్టిన కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ - మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల వేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) సంయుక్తంగా దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయని తెలిపాయి. ఈ మేరకు తమ్మినేని వీరభద్రం (సీపీఐఎం), కె సాంబశివరావు (సీపీఐ), పోటు రంగారావు (సీపీఐఎంఎల్ ప్రజాపంథా), చలపతిరావు (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), సాదినేని వెంకటేశ్వరరావు (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), ...8లో

ప్రజలాశీర్వదిస్తే
పదేండ్లు నేనే ముఖ్యమంత్రిని

- మీ రేవంతన్నగా యువతకు అండగా ఉంటా
- నిరుద్యోగుల తల్లిదండ్రుల కండ్లల్లో ఆనందం చూడాలి
- ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ
- టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసాం
- కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ సమాజం తిరస్కరించింది
- దారిలేకే కేసీఆర్ నీళ్ల దారి పట్టిండు : కానిస్టేబుల్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయే పదేండ్లు ఈ రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రిని. ప్రజలాశీర్వదిస్తే మరో పదేండ్లుంటా. మీ రేవంతన్నగా యువతకు అండగా ఉంటా. నిరుద్యోగుల తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలని ఉంది. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో వేసిన చిక్కుముడుల్ని ఒక్కొక్కటిగా విప్పుకుంటూ ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాం. నల్లగొండ సభలో కేసీఆర్ చెప్పినట్టు పాలిచ్చే బర్రెను కాదని ప్రజలు దున్నపోతును తెచ్చుకోలేదు... కంచరగాడిదను ఇంటికి పంపించి రేసు గుర్రాన్ని తెచ్చుకున్నారు. కల్వకుంట్ల ...8లో

రాజ్యసభకు సోనియా
రాజస్థాన్ నుంచి నామినేషన్ దాఖలు

- ఏడు రాష్ట్రాల నుంచి అభ్యర్థులు ఖరారు
- తెలంగాణ నుంచి రేణుక చౌదరి, అనిల్ కుమార్‌కు చోటు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని ఏడు రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల్ని ప్రకటించింది. ఈ మేరకు బుధవారం కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కెసి వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. రాజస్థాన్ నుంచి సోనియా గాంధీ, బీహార్ నుంచి అఖిలేశ్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వి, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండేరేల పేర్లను ప్రకటించింది. కాగా రాజస్థాన్ నుంచి పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ ...8లో

భూగర్భ శోకం
అడుగంటుతున్న జలాలు



- వర్షాభావంకు తోడు తీవ్రమైన ఎండలు
- 10 మీటర్లకు పైగా పడిపోయిన నీటిమట్టం
- ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలే..!
- సాగర్‌లో నీరు లేక కృష్ణా పరివాహకంలో ఆందోళన
- ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామంటున్న అధికారులు

నవతెలంగాణ- ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ ప్రాంతీయ ప్రతినిధుల బృందం/విలేకరులు

ఐదారు నెలలుగా చినుకు రాలకపోవడంతో రాష్ట్రంలో పలుచోట్ల భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితులకు తోడు ఫిబ్రవరి నెల నుంచే ఎండలు తీవ్రం కావడంతో భూగర్భ నీటిమట్టం పడిపోతున్నది. ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలు తప్పేలా లేదు. ప్రాజెక్టులు, చెరువుల్లో నీరు తగ్గుతుండడంతో బావులలో నీరు ఉండటం లేదు. పలుచోట్ల నెర్రలు బారిన పొలాలు పశువుల మేతగా మారాయి. 10 మీటర్లకు పైగా భూగర్భ నీటిమట్టం పడిపోవడం కూడా ఈ ఆందోళనకు కారణమైంది. గతేడాది ఫిబ్రవరితో పోల్చుకుంటే భూగర్భ జలాల్లో 3 మీటర్లకు పైగా వ్యత్యాసం ఉంది. ప్రాజెక్టులు, చెరువులు, బావుల్లో నీటిమట్టం అడుగంటుతుండటం యాసంగి పంటలపై ప్రభావం చూపుతోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య తీవ్రతను అర్థం చేసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు.

కృష్ణాతో పాటు గోదావరి పరివాహకంలోనూ నీటి వెతలు

రాష్ట్రానికి ఆదరువుగా ఉన్న కృష్ణా, గోదావరి పరివాహంలో నీటి వెతలు నెలకొన్నాయి. గోదావరిపై నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్ నుంచి కూడా నీరు రావట్లేదు. ఇటు కృష్ణా నదిలోనూ నీరు అడుగంటడంతో నాగార్జున సాగర్ ఆయకట్టూ ఎండుతోంది. కృష్ణా, గోదావరిని అనుసంధానం చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు నీరందించేందుకు 2016లో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం 2019 నాటికి పూర్తి కావాల్సి ఉండగా నేటికీ నిర్మాణ దశలోనే ఉంది.

మండుతున్న ఎండలు

ఉమ్మడి మెదక్ జిల్లాలో 3.50 లక్షల బోరు బావులున్నాయి. వీటి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2వేల వరకు చెరువులున్నాయి. ఎండల తీవ్రతకు నీరు అడుగంటడంతో తాగునీటి కష్టాలు చుట్టుముట్టుతున్నాయి.

విస్తీర్ణంలో 30శాతం వరి పంట సాగు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఎడమ కాల్వ పరిధిలో 3 లక్షలా 94 వేలా 285 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం ఉన్నది. ఇందులో 3,03,350 ఎకరాలు సాగునీటిపై ఆధారపడి ఆయకట్టు ఉండగా 41 ఎత్తిపోతల పథకం కింద 90,922 ఎకరాలు ఆయకట్టు ఉన్నది. ఈ సీజన్లో తీవ్ర వర్షాభావం కారణంగా ...3లో

అరుతడి పంటలకు నీటిని విడుదల చేయాలి



రెండెకరాలు వరి పంట సాగు చేశాను. పొట్ట దశలో ఉంది. బోర్లలో నీళ్లు రాక, చెరువులు ఎండిపోయి, భూగర్భజలాలు లేక పొలాలు వాడుబడుతున్నాయి. ఏఎంఆర్‌పీ 8, 9 డిస్ట్రిబ్యూటరీ కాలువలకు వారబంధి ప్రకారమైనా నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.

- పాల్తీ మంగ్లా నాయక్ (పాల్తీ తండా)
రెండెకరాలు వరి పంట సాగు

ఆ నిర్ణయాలు సరైనవి కావు..
నియోజకవర్గాల పునర్విభజన, జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో తీర్మానం



చెన్నై : తాజా జనగణన ఆధారంగా 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజన, 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో బుధవారం రెండు తీర్మానాలను ఆమోదించారు. ఈ రెండు విషయాల్లోనూ కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్లకూడదని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. తాజా జనాభా లెక్కలతో 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతుందని స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ చర్యలను దక్షిణాది రాష్ట్రాలు అత్యంత చిత్తశుద్ధితో అమలు చేశాయని, అందుకు అవి శిక్షకు గురికాకూడదని తెలిపారు. ఇందుకు పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించిన 'ప్రస్తుత నిష్పత్తి'నే పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు కొనసాగించాలన్నారు. 2026లో జరిగే పునర్విభజనను తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు 'తలపై వేలాడుతున్న కత్తి'గా అభివర్ణించిన స్టాలిన్.. ఈ పునర్విభజన ఆయా రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. 'దీనిని మొగ్గలోనే తుంచేయాలి. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటు స్థానాల సంఖ్యను తగ్గించడానికి ఈ పునర్విభజన ప్రక్రియ ఒక కుట్ర కూడా కావచ్చు' అని స్టాలిన్ తెలిపారు. తాజా జనగణన ఆధారంగా 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో జరిగే నష్టాలను ఉదాహరణలతో స్టాలిన్ వివరిస్తూ '1971లో తమిళనాడు, బీహార్ జనాభా ఒకే విధంగా ఉండడంతో వీటికి 39, 40 లోక్‌సభ ...8లో

బీఆర్ఎస్‌ను నిందించేందుకే ఈ బడ్జెట్ : కవిత

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలాగా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత ప్రభుత్వాన్ని నిందించటం కోసమే బడ్జెట్ పెట్టారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలపై సరైన స్పష్టత లేదని చెప్పారు. ఆరు గ్యారెంటీలకు తగిన విధంగా బడ్జెట్ పెట్టలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇస్తామని చెప్పారనీ, ఇంత వరకు ఎక్కడా ఇవ్వలేదని చెప్పారు. బుధవారం శాసన మండలిలో బడ్జెట్‌పై చర్చలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలో కరెంటు కోతలు పెరిగాయన్నారు. ఇచ్చిన వాగ్దానాల అమలుకు సాధ్యం కాని బడ్జెట్ పెట్టారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి రోజూ ప్రజలను సీఎం కలుస్తారని చెప్పి, ప్రజావాణి పెట్టామని చెప్పారు..ఒక్క రోజు మాత్రమే సీఎం ప్రజలకు కలిశారని గుర్తు చేశారు. ఆ తరువాత ఇద్దరు ముగ్గురు మంత్రులే ప్రజావాణిలో ఉన్నారనీ, చివరకు ఐఏఎస్‌లే ప్రజా వాణిలో ఉంటున్నారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాన్ని వింటామంటూ ఢిల్లీ వాణి వింటున్నారని ఎద్దేవా చేశారు. కౌన్సిల్ గౌరవ మర్యాదలను కించపరిచిన సీఎం తన మాటలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంలా మారిందని విమర్శించారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు తెలంగాణ బస్సులు పెట్టారని కవిత ఆరోపించారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి : ఎంఎస్ ప్రభాకర్‌రావు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ సభ్యుడు ఎంఎస్ ప్రభాకర్‌రావు అన్నారు. అయితే ఈ పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన కింద అంశంపై ఆయన మాట్లాడారు. కొందరు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని గుర్తు చేశారు. వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దళితబంధు అమలు చేస్తారా? లేదా? స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ర్యాగింగ్‌ను అరికట్టాలి : కవిత

రామగుండం మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ జరగడం అమానవీయమని బీఆర్ఎస్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ర్యాగింగ్‌ను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌సీఈఆర్టీలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ఈనెల తొమ్మిదిన నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. ఈనెల 12న గురుకుల ఉపాధ్యాయులూ దరఖాస్తు చేసుకోవచ్చంటూ రీనోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. పాఠశాల విద్యాశాఖలో పనిచేసే ఉపాధ్యాయులతోనే ఎస్‌సీఈఆర్టీలో డిప్యూటేషన్లు గతంలో ఇచ్చే వారని గుర్తు చేశారు. ప్రభుత్వం రీనోటిఫికేషన్ ఇవ్వడంతో గందరగోళం నెలకొందనీ, దానిపై దృష్టిసారించాలని సూచించారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : జీవన్‌రెడ్డి

రాష్ట్రంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి కోరారు.వారి కుటుంబ సభ్యుల కోసం వారు నెలకు రూ.వెయ్యి కోట్లు పంపిస్తున్నారనీ, ఇది దేశ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహద పడుతుందని గుర్తు చేశారు. ఏటా రూ.12 వేల కోట్లు విదేశాల నుంచి తెలంగాణకు వస్తున్నాయని అన్నారు. అక్కడి నుంచి తిరిగొస్తే స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. గల్ఫ్‌లో వారు ప్రమాదవశాత్తు చనిపోతే ఎక్స్‌గ్రేషియా రూ.ఐదు లక్షలు ప్రకటించాలని సూచించారు.

భద్రాచలంలో కరకట్ట నిర్మాణాన్ని పూర్తి చేయాలి : తాతా మధు

భద్రాచలంలో కరకట్ట నిర్మాణం అసంపూర్తిగా ఉందని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు అన్నారు. వర్షాకాలం వస్తే అక్కడి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు.

'కాళేశ్వరం'పై కథలేనా?

జ్యుడీషియల్ విచారణ జరిపిస్తాం :మంత్రి శ్రీధర్‌బాబు

- రాష్ట్ర ప్రభుత్వం లేఖ ఇస్తే... సీబీఐ విచారణ జరిపిస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసిన చరిత్ర ఉంది : ఏలేటి
- బీఆర్ఎస్‌ను రక్షించేందుకు బీజేపీ ఆరాటం: కాంగ్రెస్
- ఆ రెండు పార్టీలు కలబోవన్న గ్యారంటీ ఇస్తారా? రాజ్‌ఠాగూర్
- లేఖ ఇస్తేనే ఈడీ, ఐటీ దాడులు చేస్తున్నారా? యెన్నం
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ ఎందుకు విచారించలేదు : ఆది శ్రీనివాస్
- కేసీఆర్ బినామీ కిషన్‌రెడ్డి : పొన్నం
- అసెంబ్లీలో వాడివేడీ చర్చ





నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటును పరిశీలించిన అధికార కాంగ్రెస్ ...మరోవైపు కృష్ణా జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పోరుబాట సభ...ఆ రెండు వేదికల్లో రేవంత్, కేసీఆర్ మాటల తూటాలు అసెంబ్లీలో మంటలు రేపాయి. బుధవారం శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య వాడివేడీ చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యూడీషియల్ విచారణ జరిపిస్తామంటూ అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. హైకోర్టును సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలంటూ సీజేను కోరామని తెలిపింది. సిట్టింగ్ జడ్జిని ఇవ్వబోమంటూ హైకోర్టు తెలిపిన విషయాన్ని బీజేపీ గుర్తు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం లేఖ ఇస్తే, 24 గంటల్లో సీబీఐ చేత విచారణ జరిపిస్తామంటూ బీజేపీ సవాల్ చేసింది. దీంతో శాసనసభలో పద్దులపై చర్చ పక్కదారి పట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నెలకొన్న అవినీతి, పిల్లర్ల కుంగుబాటు తదితర అంశాలపై చర్చ మళ్లింది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటున్నాయనీ, అందుకే బీజేపీ సభ్యులు కాళేశ్వరం వద్దకు రాలేదంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు. గతంలో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కిషన్‌రెడ్డి, కె లక్ష్మణ్‌ల బృందం పరిశీలించిందనీ, ఇప్పుడు కొత్తగా చూసేదేముందనీ, పిక్నిక్‌కు పోవడం తప్పా? అంటూ బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ దశలో బీజేపీకి, బీఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం ఉండటం వల్లే కమలం పార్టీ...ప్రాజెక్టు పరిశీలనకు రాలేదంటూ రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఉంటాయనే తమ సభ్యులు చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా బీజేపీ సభ్యులు దాట వేస్తున్నారని విమర్శించారు. ఆ రెండు పార్టీలు కలబోవని హామీ ఇవ్వగలరా? గ్యారంటీ ఏమైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన సమస్యలను పరిష్కరించకుండా కాషాయపార్టీ కాలయాపన చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటి ప్రస్తావన చేయకుండా బీజేపీ దాట వేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడు రాజ్‌ఠాగూర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేయబోమనే గ్యారంటీ ఇవ్వగలరా? అంటూ బీజేపీని ప్రశ్నించారు.

నష్టపోయిన ప్రజాధనాన్ని ప్రజలకు చూపించేందుకే : ఆది శ్రీనివాస్

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై బీజేపీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడిందనీ, ఎందుకు విచారణ జరిపించలేదని కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్ బీజేపీని ప్రశ్నించారు. జ్యూడీషియల్ విచారణ జరిపిస్తామంటే, బీజేపీ ఉలిక్కిపడుతున్నదని విమర్శించారు. ప్రజాధనం దుర్వినియోగమైన విషయాన్ని ప్రజలకు చెప్పేందుకే ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను మేడిగడ్డకు తీసుకెళ్లామన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ అలయెన్స్ ఎన్నడూ లేదు : ఏలేటి

కమలం, కారు ఎన్నడూ పొత్తు పెట్టుకోలేదనీ, భవిష్యత్తులోనూ అది జరగలేదని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పొత్తు పెట్టుకున్న చరిత్ర ఉందన్నారు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ క్యాబినెట్‌లో బీఆర్ఎస్ నాయకులు చేరారని తెలిపారు. ఎన్నికల్లోనూ కలిసి పోటీ చేశాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ ప్రచారం చేసి, ఎన్నికల్లో గెలిచారని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అదే నినాదాన్ని ఇచ్చి గెలవాలనే తాపత్రయం ఆ పార్టీలో కనిపిస్తోందన్నారు. అబద్ధాలను ప్రజలు అన్నిసార్లు నమ్మబోరని హెచ్చరించారు. కాంగ్రెస్ సభ్యులు కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు విహార యాత్రకు వెళ్లారని ఎద్దేవా చేశారు. సీఎంకు ఎప్పుడు మూడొస్తే అప్పుడు అక్కడికి తీసుకెళతారని ఎద్దేవా చేశారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు తగినట్టుగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. ఇచ్చిన హామీల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి యూటర్న్ తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఫార్మాసిటీ రద్దు చేస్తానన్న మాట ఏమైందన్నారు. కులగణన చేపడతామన్న సీఎం...ఆ తర్వాత దాని ఊసేఎత్తలేదన్నారు. రుణమాఫీకి తగిన నిధులు కేటాయించకుండా ఉత్త మాటలు చెప్పారన్నారు. వ్యవసాయరంగానికి రూ. 19వేల కోట్లు కేటాయించినా, అవి ఏ మూలకు సరిపోవని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీజేపీపై బురదజల్లుతున్నదని విమర్శించారు.

తెలుగు భాషను భ్రష్టుపట్టించారు కేసీఆర్‌పై రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం

ప్రతిపక్ష నేత కేసీఆర్ తెలుగు భాషను భ్రష్టుపట్టించారని కాంగ్రెస్ సభ్యులు టి రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మగతనం ఉందా? అని మాట్లాడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. మహిళలను కూడా దద్దమ్మలంటూ వారిని అవమానించారని తెలిపారు. పదేండ్లలో అనేక వాగ్దానాలు చేసిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని చెప్పారు. బీజేపీకి అన్ని విషయాల్లో మద్దతిచ్చి ఆయన తన స్వామిభక్తిని చాటుకున్నారని తెలిపారు. సీఎం స్థానంలో కేసీఆర్ ఎవరిని కలవలేదు. ఎవరికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. అంతా దుబారా ఖర్చు. కాళేశ్వరం అవినీతికి నిలయం. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదు' అని విమర్శించారు.

ఏ అధికారంతో ఈడీ, ఐటీ దాడులు చేశారు : యెన్నం

మేడిగడ్డపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ ఇస్తే వెంటనే కేంద్రం విచారణ చేపడుతుందని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సభ్యుడు యెన్నం శ్రీనివాసరెడ్డి ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరి అనుమతితో కాంగ్రెస్ నేతల ఇండ్లపై ఐటీ దాడులు చేయించారని బీజేపీని ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష నేతల ఇండ్లపై ఈడీ, ఐటీ దాడులు ఎలా కొనసాగుతున్నాయని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి 30శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించిందనీ, 60 శాతం నిధులను లు వివిధ కార్పొరేషన్లతో అప్పుల రూపేణా సమీకరించారని గుర్తు చేశారు. వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా? అని ప్రశ్నించారు. దొంగలు, దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



యువతకు రాజీవ్‌గాంధీ స్ఫూర్తి

సీఎం రేవంత్‌రెడ్డి

- రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియా గాంధీ చేతుల మీదుగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో ఈ విగ్రహావిష్కరణ చేపట్టామన్నారు. రాజీవ్‌గాంధీ సేవలు మరువలేమని, దేశ సమగ్రతను కాపాడటంలో ఆయన ప్రాణం అర్పించారని కొనియాడారు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. విగ్రహాలను ఏర్పాటు చేసేది వర్ధంతి, జయంతికి దండలేసి దండం పెట్టడానికి కాదన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే అది చూసే వారికి స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఓ పక్క సచివాలయం, మరోపక్క అమరవీరుల స్థూపం, ట్యాంక్‌బండ్‌పై ఎందరో త్యాగమూర్తుల విగ్రహాలు ఉన్నాయన్నారు. అయితే ఈ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు ఒక లోటు ఉందని గుర్తించానని, అదే రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం అని తెలిపారు. ఈ రోజు ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకున్నామంటే మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ తీసుకున్న నిర్ణయాలే ఇందుకు కారణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ ప్రత్యేక శ్రద్ధ, కృషిని మరువలేమన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సోనియాగాంధీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వి.హనుమంత రావు, షబ్బీర్ అలీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆరోగ్యకార్డులివ్వాలి

మండలిలో నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు ప్రభుత్వం పెంచిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అదే తరహాలో ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిమితినీ రూ.పది లక్షలకు పెంచాలని కోరారు. బుధవారం శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన కింద అంశంపై ఆయన మాట్లాడారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి, ప్రభుత్వంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏ రూపంలో పనిచేసినా వారికి ఆరోగ్య కార్డులను ఆరోగ్యకార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులకు టైంస్కేల్ ఇవ్వాలి

రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధి చేస్తామనీ, అందరికీ న్యాయం చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని నర్సిరెడ్డి చెప్పారు. భవిష్యత్తులో ఆరకంగా పనిచేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ వేతనాలివ్వడం సాధ్యం కాకుంటే మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేయాలని కోరారు.

యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుపై

విజిలెన్స్ విచారణ జరపాలి

- కమీషన్ల వల్లే రాష్ట్రం అప్పులపాలు
- బ్యాంకులకు పూచీకత్తు ఇచ్చి కొత్త రుణాలిప్పిస్తాం
- ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పది జోన్లు ఏర్పాటు చేయాలి
- సీపీఎస్ రద్దు, 317 జీవోపై ఉన్నత స్థాయి కమిటీ వేయాలి
- ప్రతిపక్ష పాత్రకు కేసీఆర్ సరిగ్గా సరిపోతారు
- మండలిలో జీవన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కాళేశ్వరం, మిషన్ భగీరథ తరహాలోనే యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపైనా విజిలెన్స్ విచారణ జరపాలని కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరంలో రూ.1.20 లక్షల కోట్లు, మిషన్ భగీరథలో రూ.40 వేల కోట్లు, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. కమీషన్ల బాగోతం వల్లే రాష్ట్రం అప్పులపాలైందన్నారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఎన్ని ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 2014లో రూ.ఐదు లక్షలు ఇస్తామంటే, 2022 నాటికి రూ.మూడు లక్షలకు కుదించారని అన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతుంటే, నిర్మాణ వ్యయం అధికమవుతుంటే గత ప్రభుత్వం మాత్రం ఇంటి నిర్మాణాలకు ఇచ్చే వ్యయాన్ని తగ్గించిందని వివరించారు. దళితబంధు కోసం రూ.17,700 కోట్లు కేటాయించారనీ, అందులో ఎంత ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. గత ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి లేదన్నారు. బీసీలను ఓటుబ్యాంకుగా మార్చుకున్నారని ఆరోపించారు. తాము కులగణన చేసి పథకాలను అమలు చేస్తామన్నారు. ఐటీ సంస్థల్లో మూడు లక్షల నుంచి తొమ్మిది లక్షలకు ఉద్యోగాలు పెరిగాయని చెప్పారు. అందులో తెలంగాణ స్థానికులు ఎంత మంది ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. వచ్చేనెలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభిస్తామని అన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బ్యాంకులకు పూచీకత్తు ఇచ్చి కొత్త రుణాలను ఇవ్వాలంటూ ప్రభుత్వం ఆదేశిస్తుందని వివరించారు. జోనల్ విధానాన్ని సమీక్షించాలని కోరారు. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పది జోన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీపీఎస్ రద్దు, 317 జీవో సమస్యలపై ఉన్నత స్థాయి కమిటీని వేసి సమీక్షించాలని కోరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరిస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారనీ, దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో కమిటీ వేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. గత ప్రభుత్వం బంగారు తెలంగాణ అని చెప్పిందనీ, కానీ ప్రజలకు మాత్రం సామాజిక తెలంగాణ కావాలన్నారు. ఏపీ సర్కారు పోతిరెడ్డిపాడు నుంచి 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కుల నీటిని తీసుకెళ్తుంటే గత ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. బొగ్గు లభ్యత ఉన్న చోటే విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించాలన్నారు. కానీ యాదాద్రిలో ఎలా పెట్టారని అడిగారు. దీనిపై మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కల్పించుకుని నీరు, భూమి లభ్యత ఆధారంగా ఉమ్మడి నల్లగొండలో యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టును గత ప్రభుత్వం నెలకొల్పిందని చెప్పారు. బొగ్గును దిగుమతి చేసుకోవచ్చం టూ కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అప్పుడు తాను కాంగ్రెస్ ఎంపీగా ఉన్నాననీ, ఆ ప్రాజెక్టును స్వాగతించామని గుర్తు చేశారు.

తాతా మధుపై గుత్తా ఆగ్రహం

కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు పలుమార్లు అడ్డు చెప్పారు. ఈ సమయంలో మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభ్యులు కూర్చోవాలంటూ విజ్ఞప్తి చేశారు. అయినా వినకపోవడంతో తాతా మధుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్మెన్ చెప్పినా వినకపోతే ఎలా?అని అసహనం వ్యక్తం చేశారు. దీంతో మధు సైలెంట్‌గా కూర్చుండిపోయారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కావాలనే చేస్తున్నరు..

ప్రతిపక్షం కూడా దక్కదు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కీలకమైన బడ్జెట్ చర్చల్లో పాల్గొనాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే బయటకు వెళ్లారని, 10 ఏండ్ల తర్వాత కింద కూర్చున్నామని జీర్ణించుకోలేక పోతున్నారని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకుండానే ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తున్నారని తెలిపారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా డ్రామా ఆడుతున్నారని, అసెంబ్లీలో కీలకమైన చర్చ జరుగుతుంటే ధర్నా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు ప్రజలే సమాధానం చెబుతారన్నారు. ముఖ్యమైన బడ్జెట్ సమావేశం జరుగుతుంటే రకరకాల కారణాలతో కేసీఆర్ అసెంబ్లీకే రావడం లేదన్నారు. సభలో పాల్గొనకుండా నల్లగొండలో సభ పెట్టి ఇష్టానుసారంగా మాట్లాడి అనవసరమైన సమస్యలు సృష్టిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అక్రమాలను బట్టబయలు చేస్తామన్నారు. తెలంగాణ సభ్యసమాజం తలదించేసుకునే విధంగా కేసీఆర్ మాట్లాడుతున్నారని, వారికి ప్రతిపక్షం హోదా కూడా దక్కదన్నారు. రాజ్యసభ తీసుకుని కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా ఆశ్చర్యం లేదన్నారు.

హోంగార్డు నవకిషోర్ కుటుంబానికి

రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

మంత్రి కోమటిరెడ్డి డిమాండ్


నవతెలంగాణ–హైదరాబాద్

అసెంబ్లీలో చెప్పాల్సిన విషయాలను సభకు రాకుండా డుమ్మాలు కొడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి బహిరంగ సభలు పెట్టి అమాయకుల ప్రాణాలు తీయడం మానుకోవాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేసిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హితవు పలికారు. సభకు రావాలని ప్రతిరోజూ ఆహ్వానం పంపినా, కేసీఆర్ నుంచి స్పందన లేకపోవడం ఆయన దొరతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారనీ, తగిన సమయంలో వారే గట్టి బుద్ధి చెప్తారని ఆయన వాఖ్యానించారు. దేశంలోనే అత్యంత భారీగా రూ.900 కోట్ల ఫండ్ కలిగిన బీఆర్ఎస్ పార్టీ, నల్లగొండ వద్ద ఎమ్మెల్యే లాస్యా నందిత కారు కింద పడి చనిపోయిన హోంగార్డు నవకిషోర్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అవసరం లేకున్నా వందల కోట్లు ఖర్చుతో వేలాదిమందితో ఓ సభ పెట్టి అబద్ధాలు, అసత్యాలు చెప్పి ప్రజలను ఆగామాగం చేసేందుకు కుట్రలు చేయడం కేసిఆర్‌కు తగదని ఫైర్ అయ్యారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని గుర్తు చేశారు. వందలాది కార్లతో ర్యాలీలు పెట్టి ఓ నిరుపేద హోంగార్డు ప్రాణం తీయడం ఎంతవరకు సబబని నిలదీశారు. చనిపోయిన హెూంగార్డుకు వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి , ప్రభుత్వం తరపున ఆయన భార్యకు ఉద్యోగం, వారి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ.ఓ.నెం. 46 పెట్టి నల్లగొండ యువత పొట్టగొట్టిన కేసిఆర్, సభ పెట్టి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ అండ్ కో తమ స్వార్థ రాజకీయాలకు అమాయకులను బలితీసుకోవడం మానుకొవాలని బుధవారం ఒక ప్రకటనలో హితవు పలికారు.

తగ్గుతున్న వ్యవసాయ ఎగుమతులు

- వరుసగా మూడో ఏడూ అదే పరిస్థితి

న్యూఢిల్లీ : దేశం నుంచి వ్యవసాయ ఎగుమతులు తగ్గిపోతున్నాయి. వరుసగా మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కన్పిస్తోంది. ఈ పరిణామం రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దేశం నుంచి తాజా పండ్ల ఎగుమతి పలు దేశాలకు విస్తరించింది. గతంలో 102 దేశాలకు పండ్లు ఎగుమతి అయ్యేవి. ఇప్పుడు 111 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.



తాజా గణాంకాల ప్రకారం 2020–21లో భారత వ్యవసాయ ఎగుమతుల వృద్ధి రేటు 17% ఉండగా 2022–23లో 6%కి పడిపోయింది. వ్యవసాయోత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (అపెడా) ఎగుమతులు సైతం 24% నుండి 11%కి తగ్గిపోయాయి. అయితే 2022–23లో అపెడా ఉత్పత్తుల ఎగుమతులు 26.7 బిలియన్ డాలర్లకు చేరాయని, అవి 200 దేశాలకు వెళుతున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ తెలిపింది. అపెడా ఉత్పత్తుల్లో ఆహార ధాన్యాలు (50%), జంతు ఉత్పత్తులు (15%), ప్రాసెస్ చేసిన పండ్లు, కూరగాయలు (8%), తాజా పండ్లు, కూరగాయలు (6%) ఉన్నాయి. అయితే అపెడా ఎగమతుల విలువ 2022 ఏప్రిల్–డిసెంబర్ మధ్యకాలంలో 19.68 బిలియన్ డాలర్లు ఉండగా 2023 ఏప్రిల్–డిసెంబర్ మధ్యకాలంలో 17.88 బిలియన్ డాలర్లకు తగ్గింది. అదే సమయంలో మొత్తం వ్యవసాయ ఎగుమతుల విలువ కూడా 38.63 బిలియన్ డాలర్ల నుండి 34.99 బిలియన్ డాలర్లకు తగ్గింది.

భూగర్భ శోకం

(మొదటి పేజీ తరువాయి)

సాగునీరు విడుదల కాకపోవడంతో ఆయకట్టులో 30శాతం బోర్లు బావుల కింద సుమారు1.20 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేశారు. ఈ కాలంలో పంట పొట్ట దశకు వచ్చి అవకాశముంది ఆ సమ యంలో వరి పంటకు నీటి అవసరం ఎక్కువగా ఉం టుంది. సకాలంలో నీరు అందితేనే పంట చేతికి వస్తుంది. లేకపోతే పంట ఎండిపోయే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. పెట్టిన వేలాది రూపాయలు పెట్టుబడులు వృథా అవుతామని రైతులు ఆందోళనగా ఉన్నారు.

ఆందోళనకరం రంగారెడ్డి జిల్లాలో భూగర్భజలాలు

రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు పాతాళానికి చేరాయి. గతేడాది కంటే 12 మీటర్ల లోతులోకి జలాలు పడిపోయాయి. వేసవి కాలం ప్రారంభానికి ముందే జనవరి నెలలో అర్బన్ ప్రాంతమైన శేరిలింగంపల్లిలో 30 మీటర్ల లోతులోకి వాటర్ లెవల్స్ పడిపోయాయి. తలకొండపల్లిలో 16.86 మీటర్లు, ఇబ్రహీంపట్నం 14.55 మీటర్లు, హయత్‌నగర్ 13.77 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. వర్షాలు లేకుంటే మార్చి, ఏప్రిల్, మే నెలలో జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రత ఎక్కువగా ఉండనున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

పెద్దవూరలో 40 మీటర్ల లోతులోకి...

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలో భూగర్భ జలమట్టం భారీగా పడిపోయింది. మండలంలో 40.05 మీటర్లలోతులో నీరు ఉంది. వ్యవసాయ బోర్లు, బావులు వట్టిపోతున్నాయి. తాగునీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చిం ది. చివరికి పశువుల మేతకు సైతం ఇబ్బంది ఏర్పడే పరి స్థితులున్నాయి. మండలంలో 70శాతం బోర్లు మూలన పడ్డాయి. జిల్లావ్యాప్తంగా 2,860 చెరువులు, కుంటలు ఉండగా ఒకటి, రెండింటిలోనే కొద్దిపాటి నీరు ఉంది.

మరికొన్నిచోట్ల ...

ఖమ్మం జిల్లాలో గతేడాది జనవరితో పోల్చితే ఈ ఏడాది ఒక మీటర్ లోతుకు భూగర్భ నీటిమట్టం పడిపోయింది. జనవరి నాటికి సాధారణ వర్షపాతం 956.9 మి.మీ కురవాల్సి ఉండగా కేవలం 854.4 మి.మీ మాత్రమే నమోదైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఐదు జిల్లాల్లో 9 మిల్లీమీటర్ల కనిష్ట స్థాయికి భూగర్భజలాలు పడిపోయాయి. జిల్లాలో సాధారణంగా ప్రతి ఏటా 642.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. ఈ సారి 592.1 మిల్లీమీటర్లకు మించి వర్షపాతం నమోదు కాలేదు. సంగారెడ్డి జిల్లాలో సగటు భూగర్భ నీటిమట్టాలు 7.35 మీటర్లు ఉండగా ఈ ఏడాది జనవరి చివరి నాటికి 9.71 మీటర్లకు తగ్గాయి. జిల్లాలోని కంది, చౌటకూరు మండలలాల్లో 11.50 మీటర్లకు పైగా నీటిమట్టం పడిపోయింది.

16 అడుగుల టీఎంసీల లోపే మిడ్ మానేరు ప్రాజెక్టు

సిరిసిల్ల జిల్లాలో మిడ్ మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 27.5 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 16 అడుగుల టీఎంసీల లోపే నీటిమట్టం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా అన్నపూర్ణ ప్రాజెక్టులోకి నీరు ఎత్తిపోయాల్సి ఉంది. 3.50 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులో నీటిని రంగనాయక సాగర్‌కు మళ్లించడంతో ఒక టీఎంసీ కూడా లేకపోవడంతో ప్రాజెక్టు అడుగంటిపోయింది.



పాలేరులో ఎండుదశకు పంటపొలాలు

పాలేరు జలాశయంలో నీరు లేకపోవడంతో పాత కాలువ పరిధిలో 8వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి. మిషన్ భగీరథ తాగునీటి పథకానికి సైతం సరిపడా నీరందే పరిస్థితి లేదు. ఇటీవల సాగర్ నీరు వదిలినా నెలల తరబడి వర్షాభావం, ఎగువ రైతుల మోటార్లతో నీరు వాడుకోవడం వంటి కారణాలతో ఫిబ్రవరి 2, 3 తేదీల నాటికి కానీ నీరు జలాశయానికి చేరలేదు. పాలేరు నీటిమట్టం 23 అడుగులకు గాను 11 అడుగుల వరకు పడిపోయింది. పాలేరు నీటి ఆధారంగా ఎన్నెస్పీ పరిధిలో లక్ష ఎకరాలకు పైగా రబీ పంటలు సాగు చేశారు. తాగునీటికే కటకట ఏర్పడుతున్న పరిస్థితుల్లో బోర్లున్నా నీరు లేక ఈ పంటలు చేతికి వచ్చేలా లేవు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని, గోదావరి నీటిమట్టం అడుగంటడంతో అక్కడి పంటల పరిస్థితి కూడా ప్రశ్నార్థకంగా మారింది.

ప్రాజెక్టుల కింద తగ్గిన సాగు..

మహబూబ్‌నగర్ జిల్లాలో యాసంగి 8 లక్షల ఎకరాలకు పైగా సాగవుతుంది. జూరాల ప్రాజెక్టు కింద ప్రతియేటా 40వేల ఎకరాల వరి సాగు చేసేవారు. ఈ ఏడాది రబీలో పదివేల ఎకరాలు కూడా సాగు కాలేదు. కెఎల్ఐ ద్వారా కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి నియోజకవర్గాల పరిధిలో సుమారు వరి, మొక్క, మిర్చి, వేరుశనగ వంటి పంటలు లక్ష ఎకరాలకు పైగా సాగయ్యేది. ఈసారి 25 వేల ఎకరాలకు మించి సాగు కాలేదు. దుందుబీ నది ఆయకట్టు కింద ప్రతియేటా 70 వేల ఎకరాల్లో సాగయ్యే పంటలు ఈసారి 15వేల ఎకరాలకు మించలేదు. ఉమ్మడి జిల్లాలోని శ్రీశైలం, జూరాల రిజర్వాయర్లు వెలవెలబోతున్నాయి. జూరాలలో 1045 అడుగులు ఉండాల్సిన నీటిమట్టం 345 అడుగులు మాత్రమే ఉంది. శ్రీశైలంలో గతేడాది ఈ సమయానికి 885 అడుగుల నీరుండగా ఇప్పుడు 301 అడుగులకు పడిపోయింది. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఉండే సాగు భూములు బీళ్లుగా మారాయి. ఎటువంటి సాగు వనరులు లేని ఈ రెండు జిల్లాల్లో రబీ సాగు కనిష్ట స్థాయికి పడిపోయింది.

పంటలు ఎండిపోతున్నాయి

కట్ట సైదిరెడ్డి మంగాపురం, వేములపల్లి మండలం

చెరువుల ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. యాసంగి పంట మొదట్లో బోర్లు ఆశాజనకంగా పోయడంతో ఆరు ఎకరాలు సాగు చేశాం. భూగర్భ జలాలు అడుగంటడంతో రెండు బోర్లు ఎండిపోయాయి. రెండు ఎకరాల మేర వరి పంటఎండిపోయింది

సంపాదకీయం

ఎవరిపై మీ యుద్ధం?

"మిమ్మల్ని మించిన వీరుల పేర్లే మా వైపున్నాయి
మా వాళ్ళు ఆయుధాలు ఉపయోగించడంలో దిట్టలు
మా కవచాలు గట్టివి, మా యుద్ధమే ప్రసిద్ధమైనది
ఎందుకంటే మా గుండెల నిండా పవిత్రత నిండి యున్నదం"టాడు కింగ్ హెన్రీ- ఫోర్‌లో షేక్స్‌పియర్

సింఘు, టిక్రీ, ఘాజీపూర్‌లు కార్గిల్‌లు కావు. గొల్వాన్ హైట్స్ అంతకంటే కావు. వచ్చేది పాకిస్థాన్, చైనా సైన్యం కాదు. వస్తున్నది కాంక్రీట్ జంగిల్ లాంటి దేశ రాజధానిలోకి. గోధుమలైనా, వరిధాన్యమైనా, తృణధాన్యాలైనా, పాలయినా ఢిల్లీలోకి పంజాబ్, హర్యానా, యూపిల నుండి వచ్చే ప్రవేశద్వారాలవే. పాకిస్థాన్ బోర్డర్లో ట్రెంచీలు తవ్వినట్లు, బారికేడ్లు కట్టినట్లు, ముళ్ళబాట పరిచినట్టు మోడీ సర్కార్ సన్నాహాలు చూస్తే ఆశ్చర్యమేస్తుంది. సరిహద్దులు మూసేయడమే కాదు, హర్యానాలో ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్ ఆపేశారు. డజన్లకొద్దీ ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్) అకౌంట్లు బంద్ చేశారు. బల్క్ మెసేజులు నిషేధించారు.

> ఎంత నిర్బంధం ఉన్నా రైతాంగం అంతే తీవ్రంగా కదలడానికి కారణం కనీస మద్దతు ధర సాధించుకోడానికే. విద్యుత్ ప్రయివేటీకరణ ఆగకుంటే రైతాంగమే కాదు, సామాన్యజనం తీవ్ర ఇబ్బందులు పడతారు. అందుకే నేడు రైతాంగం, కార్మికులు చేస్తున్న పోరాటం దేశం కోసం, దేశాభివృద్ధి కోసం. మన వ్యవసాయాన్ని పరిశ్రమలను కబ్జా జేసేందుకు ప్రయత్నిస్తున్న దేశ, విదేశ పెట్టుబడిదార్లకు వ్యతిరేకంగా. మోడీ సర్కార్ నిలబడ్తున్నదే వారి ప్రయోజనాల కోసం.



మనందరికి తిండిపెట్టే అన్నదాతలపై యుద్ధం ప్రకటించింది మోడీ సర్కార్. వాస్తవానికి సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు ఫిబ్రవరి 16న దేశవ్యాపిత గ్రామీణ బంద్. దాంతో అనుసంధానిస్తూ దేశవ్యాపిత కార్మిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దీనికి దేశవ్యాపిత సన్నాహాలు జరుగుతున్నాయి. ఈలోపు కొన్ని సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిచ్చాయి. దానిపై మోడీ సర్కార్ ఉక్కుపాదం మోపుతున్నది. పైగా 'మోడీ 3.0' పాలనకోసం అటు దేశ, విదేశ పెట్టుబడిదారులు అర్రులు జాస్తున్న నేపథ్యంలో ఈ 'రైతు ఉద్యమం 2.0' మళ్ళీ రాజుకుంటుంటే రోడ్లపై మేకులు పరవడం మొదలు డ్రోన్లతో ప్రస్తుతానికి ఏడిపించే గ్యాస్‌తోనే దాడి చేయడం వరకు మోడీ సర్కార్ యుద్ధం సాగిస్తోంది.

మన దేశంలో మౌలిక మార్పు వచ్చేవరకు సాగాల్సిన మహాపోరాటంలో నేటి యుద్ధం ఒక దశ. హర్షణీయమైన అంశమేమంటే సంపద సృష్టికర్తలైన కార్మికులు, కర్షకులు, జాయింట్ ప్లాట్‌ఫార్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్‌తో సంయుక్త కిసాన్ మోర్చా ఒకరికొకరు మద్దతుగా రంగంలోకి దిగడం. అడుగులు నెమ్మదిగానైనా దృఢంగా పడటం! గత నవంబర్ చివర్లో జరిగిన 'మహాధర్నా'కి కొనసాగింపుగా జిల్లాల్లో జరిగిన మోహరింపులు, రేపు 16న దేశవ్యాపిత సమ్మెకు వెన్నుదన్నుగా గ్రామీణ బంద్ నిలువనుంది.

ఐదు వందలకి పైగా రైతు సంఘాలతో కూడింది సంయుక్త కిసాన్ మోర్చా. మోడీ భజనల్లో మైమరిచి నృత్యం చేసే బీఎంఎస్ తప్ప మిగిలిన కార్మిక సంఘాలన్నింటితో కూడింది జాయింట్ ప్లాట్‌ఫార్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్. అనేక రాష్ట్రాల్లో పాలక ప్రాంతీయ, జాతీయ పార్టీలు రంగంలోకి దిగాయి. త్రిపుర, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ప్రాణాలకి తెగించి గ్రామీణ బంద్‌ను, జాతీయ పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేసేందుకు వ్యక్తులు, శక్తులు, సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. దేశాన్ని మతం ఆధారంగా పోలరైజ్ చేసేందుకు కృతనిశ్చయంతో ఉంది మోడీ ప్రభుత్వం. అందుకే, ఎన్నికల్లోపే సి.ఎ.ఎ. ను అమలు చేస్తానం టాడు అమిత్‌షా. మతతత్వ శక్తుల్తో కార్పొరేట్ శక్తులు కలగలిసిన నేపథ్యం నేడు మనముందుంది. అయోధ్య రామమందిర నిర్మాణానికి కన్సల్టెంట్లు 'టాటా'లు కాగా, నిర్మాణ కాంట్రాక్టు ఎల్ అండ్ టిది. పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా రైళ్లలో అయోధ్య తీసికెళ్లడానికి ప్లాన్ చేశారు. అయోధ్య నుండి అక్షింతల్ని దేశంలోని అత్యధిక ఇళ్లకు పంపిణీ చేశారు. ఇవన్నీ కలిసి మెజారిటీ ప్రజల మనసుల్ని జయిస్తాయని తమ ప్రభుత్వాన్ని బయటేస్తాయని మోడీ భావన.

ముఖ్యంగా కార్మికుల్లోను, ఇరత కష్ట జీవుల్లోనూ నిర్దిష్ట రాజకీయ క్యాంపెయిన్ జరగాలి. 2023 ఒక్క ఏడాదిలోనే రూ. 2.14 లక్షల కోట్లు, మోడీ పాలనా కాలంలో రూ. 15.32 లక్షల కోట్లు పారుబాకీలు ఎందుకు రద్దు చేశారో, డిఆర్‌డిఓను దాదాపు పడావు పెట్టే స్థితి ఎందుకొచ్చిందో, ప్రభుత్వ ఆరోగ్య రంగాన్ని ఎందుకు ప్రయివేటు వారి చేతుల్లో పెడ్తున్నారో, అమెరికాలో లాగా ఇన్సూరెన్స్ ఆధారిత వైద్యసేవల మోడల్‌గా ఎందుకు చేస్తున్నారో, విద్యుత్ ప్రయివేటీకరణకు ఎందుకు ముందుకు సాగుతున్నారో వంటి అంశాలన్నింటిని ఈ పోరాట సందర్భంగా చర్చనీయాంశం చేయాలి.

ఎంత నిర్బంధం ఉన్నా రైతాంగం అంతే తీవ్రంగా కదలడానికి కారణం కనీస మద్దతు ధర సాధించుకోడానికే. విద్యుత్ ప్రయివేటీకరణ ఆగకుంటే రైతాంగమే కాదు, సామాన్యజనం తీవ్ర ఇబ్బందులు పడతారు. అందుకే నేడు రైతాంగం, కార్మికులు చేస్తున్న పోరాటం దేశం కోసం, దేశాభివృద్ధి కోసం. మన వ్యవ సాయాన్ని పరిశ్రమలను కబ్జా జేసేందుకు ప్రయత్నిస్తున్న దేశ, విదేశ పెట్టు బడిదార్లకు వ్యతిరేకంగా. మోడీ సర్కార్ నిలబడ్తున్నదే వారి ప్రయోజనాల కోసం.రానున్న ఎన్నికల్లో మోడీ సర్కార్‌ను సాగనంపితేనే దేశం బాగుపడుతుంది.

రెండు దృక్పథాలు-రెండు మార్గాలు



ఎస్. వీరయ్య

రెండు భిన్న దృక్పథాలను ప్రజల ముందుంచుతూ 2024 సంవత్సరం ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం ప్రజలను సమస్యల పరిష్కారం కోసం అయోధ్య వైపు చూడాలంటున్నది. కార్మిక, కర్షక సంఘాలు శ్రామికులను పోరుబాట పట్టాలని పిలుపునిచ్చాయి. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భిన్నమైన పని. మతపరమైన క్రతువును ప్రధాని ప్రభుత్వ కార్యక్రమంగా అమలు చేసారు. మతం వ్యక్తిగతం. కానీ ప్రధాని చర్య మతాన్నీ, ప్రభుత్వాన్నీ కలగాపులగం చేస్తున్నది. ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నది. మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ, కేంద్ర పాలకులు వాడుకుంటున్నారు. మత గురువులు, పీఠాధిపతులు చేయవల్సిన పని రాజకీయ నాయకులు, ప్రభుత్వాధినేతలు చేయడం భారత రాజ్యాంగం పునాదులకే విరుద్ధం. మరోవైపు దేశంలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16న ఐక్య పోరాటానికి పిలుపునిచ్చాయి. సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు వివిధ రంగాల్లో దేశవ్యాపిత సమ్మెకు పిలుపు నిచ్చాయి. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. సమస్యల పరిష్కారంలో విఫలమైన మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని శ్రామికులను కోరాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరుబాట పట్టడం, రాజకీయ నినాదంతో కదం తొక్కడం గమనార్హం. రాజ్యాంగానికి అధిపతిగా ఉన్న రాష్ట్రపతి నోట కూడా కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధ్యాత్మిక క్షేత్రాల గురించీ, భక్తుల సందర్శన గురించీ పలికించింది. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగపాఠమే కదా రాష్ట్రపతి చదివేది! కానీ నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా మాత్రం రాష్ట్రపతిని ఆహ్వానించలేదు. ఇప్పుడు రాష్ట్ర పతి నోట రాజ్యాంగ విరుద్ధమైన మాటలు పలికించింది మోడీ ప్రభుత్వం. కేంద్ర బడ్జెట్‌లో ఈ విషయాలు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా ప్రస్తావించారు. 'స్పిరిచ్యుయల్ టూరిజం' గురించి ప్రత్యేకంగా చెప్పారు. బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా రామాలయం నిర్మాణం ఐదువందల సంవత్సరాల కలగా ప్రస్తావించారు. పార్లమెంటులో ప్రధాని ప్రసంగంలో "రామాలయం ప్రారంభించడం తమ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం"గా ప్రస్తావించారు. ప్రభుత్వ, పార్లమెంట్ వ్యవహారాలతో మతాన్ని పూర్తిగా కలగాపులగం చేస్తున్నారు.

ఆయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవాన్ని రాను న్న ఎన్నికల ప్రచారానికి వాడుకున్నారు. ఇంటింటికీ అక్షింతలు, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అయోధ్యకు ఉచిత రైలు వాగ్దానం, ప్రధాని, కేంద్ర మంత్రులు రాముడి చిత్రంతో ముద్రించిన పోస్టర్లు విస్తృతంగా అంటించడం ఇందులో భాగమే. రామాలయ ప్రారంభోత్సవ నిర్వాహకులు రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు పంపారు. వామపక్ష పార్టీలు ప్రజల మతవిశ్వాసాలను గౌరవిస్తూనే, మతపరమైన క్రతువులకు రాజకీయ పార్టీలకు సంబంధం ఉండకూడదని భావించాయి. ఈ సందర్భాన్ని బీజేపీ, తన రాజకీయ ప్రయోజనం కోసం వాడుకోవడాన్ని తప్పుబట్టాయి. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు, 'ఇండియా' సమూహంలోని అనేక పార్టీలు కూడా హాజరుకా లేదు. ఇది సరైందే. కానీ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా అక్షింతల పంపకంలో పోటీపడ్డారు. మరోవైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, పార్లమెంట్ ఎన్నికలకు ముందే 'ఉమ్మడిస్మృతి' అమలుకు ప్రయత్నిస్తున్నారు.

> రామాలయ ప్రారంభోత్సవ నిర్వాహకులు రాజకీయ పార్టీలకు ఆహ్వానాలు పంపారు. వామపక్ష పార్టీలు ప్రజల మత విశ్వాసాలను గౌరవిస్తూనే, మతపరమైన క్రతువులకు రాజకీయ పార్టీలకు సంబంధం ఉండకూడదని భావించాయి. ఈ సందర్భాన్ని బీజేపీ, తన రాజ కీయ ప్రయోజనం కోసం వాడుకోవడాన్ని తప్పుబట్టాయి. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, 'ఇండియా' సమూహంలోని అనేక పార్టీలు కూడా హాజరు కాలేదు. ఇది సరైందే. కానీ క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా అక్షింతల పంపకంలో పోటీపడ్డారు. మరోవైపు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, పార్లమెంట్ ఎన్నికలకు ముందే 'ఉమ్మడి స్మృతి' అమలుకు ప్రయత్నిస్తున్నారు.

మోడీ ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు చేస్తున్న ఈ ప్రయత్నాలతో ప్రజలు తమ నిజమైన సమస్యలు మరచిపోవాలని వీరి కోరిక. ఇహలోకంలో ఎదురవుతున్న బాధలు, కష్టాలన్నీ గత జన్మలో చేసుకున్న పాపం ఫలితాలుగా సర్దుకుపోవాలని వారి భావన. ఈ జన్మలో పెట్టుబడి దారులకూ, భూస్వాములకూ, ధనిక రైతులకు, కాంట్రాక్టర్లకు, సేవలు చేసి, మరణానంతర స్వర్గ సుఖాల కోసం ఎదురుచూడాలని శ్రామికులకు వీరు ఇస్తున్న సందేశం. కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. కోరలు లేని నాలుగు 'లేబర్ కోడ్స్'గా మార్చింది. ఇది పెట్టుబడిదారుల సేవలో కార్మికులు తరించడం కోసమనీ, శ్రమ దోపిడీకి పెట్టుబడిదారులకు మార్గం సులభతరం చేయడం తమకోసమేనని కార్మికులు భావించాలన్న మాట! కుటుంబావసరాలకు సరిపడు వేతనాలు లేకపోయినా, విద్యుత్తు సవరణ బిల్లుతో విద్యుత్తు చార్జీలు పెంచినా, రైతు వ్యతిరేక చట్టాలు చేసేందుకు ప్రయత్నం చేసినా, వ్యవసాయ కార్మికుల గురించి ఏమి పట్టించుకోకపోయినా.... ఇవన్నీ పూర్వజన్మ ఫలితాలుగా సరిపెట్టుకోవాలట! మోడీ ప్రభుత్వ విధానాల ఫలితంగా ధరలు పెరిగినా, ప్రజా పంపిణీ వ్యవస్థ నీరుగారిపోయినా, అటవీ హక్కుల చట్టాలను బలహీనపర్చి ఆదివాసీల జీవితాలతో చెలగాటమాడినా ప్రజలు సర్దుకుపోవాలి. ఉద్యమాల మీద నిర్బంధం ప్రయోగించినా, సామాజిక న్యాయం అమలు చేయకపోయినా, 'ఈ జన్మకు మనకు ఇంతే రాసిపెట్టి ఉన్నద'ని శ్రామికులు సరిపెట్టుకోవాలని మోడీ ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే, తాను పరిష్కరించవల్సిన సమస్యల మీద దృష్టి సారించకుండా, ప్రజల దృష్టిని రాముడివైపు, రామాలయం వైపు మరలిస్తున్నది. ఇంతమాత్రాన ప్రజలు తమను వేధిస్తున్న సమస్యలన్నీ మరచిపోతారని భావించడం వారి భ్రమ. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే వైద్యులకు చూపిస్తారే గానీ, దేవుడి ముందు పెట్టి వేడుకోరుకదా! సమస్యలు పరిష్కరించేవారినీ, పరిష్కారం కోసం ప్రజలకు సహాయం చేసేవారినీ, సమీకరించేవారినీ వదిలిపెట్టి దేవుడి మీదనే భారం వేయడం నిజ జీవితంలో ఎక్కడా జరగదు కదా! జనం దేవుడికి మొక్కులు, తాయత్తులకోసం వెతుకులాడేది, మానవ ప్రయత్నాలన్నీ విఫలమైనప్పుడే! ఇక్కడ సమ స్యలు పరిష్కారం కానప్పుడే దేవుడివైపు చూస్తారు. అందుకే వామపక్షాల కార్యకర్తలు గానీ, శ్రామికుల సంఘాల నాయకులుగానీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి. ప్రజలకు దగ్గరై, ప్రజలకు సాయపడుతున్నప్పుడు, ప్రజలు సహాయం పొందడానికే ఇష్టపడతారు. సహాయం చేసే వారి కోసం, తమను సంఘటితం చేసేవారి కోసం ఎదురుచూస్తారు. పాలకవర్గాలు దేశాన్ని ఆదానీ, అంబానీలకు దోచిపెట్టడానికి బద్ధులై ఉన్నారు.



అందుకే శ్రామికుల శ్రమదోపిడీకి అనువైన మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలు, భూస్వాములు సులభంగా శ్రమను దోచుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నారు. బడాబాబులు సుఖసంతోషాలతో స్వర్గసుఖాలు అనుభవిస్తున్నారు. శ్రామికులు మాత్రం తమ కుటుంబం సుఖసంతోషాల కోసం ఈ జన్మలో ఓపిక పట్టాలని మతం పేరుతో, దేవుడి పేరుతో జోకొడుతున్నారు. మరోజన్మ ఉన్నదో లేదో బడాబాబులకు నమ్మకం లేదు. అందుకే, ఈ జన్మలోనే సకల సుఖాలూ అనుభవిస్తున్నారు. శ్రామికులు మాత్రం మరో జన్మకోసం ఎదురు చూడాలట! పెట్టుబడిదారులు, భూస్వాములు, కాంట్రాక్టర్లు, బడా వ్యాపారులూ బతికుండగానే సుఖప్రదమైన జీవితం గడపడానికీ, శ్రీమంతులుగా వెలిగిపోవడానికీ కష్టజీవుల జీవితాలు కొవ్వొత్తుల్లాగా కరిగిపోవాలట! అది వారి తలరాతగా భావించాలట! శ్రామికులు కూడా, తాము బతికుండగానే, తమ కుటుంబాలు సుఖప్రదమైన జీవితం గడిపేందుకు కదలాలి. మరణానంతర 'స్వర్గసుఖాలు' బతికుండగానే సాధించుకోవాలి. బడాబాబుల సేవలో తరించిపోతున్న కేంద్ర పాలకులు సహజంగానే శ్రామికుల సమస్యలు విస్మరించారు. అందుకే శ్రామికులకు సంఘటితంగా పోరాటం తప్ప మరో మార్గం లేదు.

పోరాటాలనుంచి ప్రజల దృష్టి మరల్చి, రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందాలని మోడీ ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అందుకే ప్రజల దృష్టిని ఒకవైపు అధ్యాత్మిక చింతన, దైవ భక్తి, అయోధ్యవైపు మరలిస్తున్నారు. మరోవైపు ప్రజల మధ్య మత పరమైన విభజన సృష్టిస్తున్నారు. మైనారిటీలలో అభద్రతను పెంచుతున్నారు. ఎన్నికలకు ముందే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 'ఉమ్మడి స్మృతి' అమలుకు ప్రయత్నించేది ఇందుకే. పౌరసత్వ సవరణ చట్టాన్ని కూడా ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్ర మంత్రులు బరితెగించి ప్రకటించడం కూడా ఇందుకోసమే. ప్రజల దైవభక్తినీ, మత విశ్వాసాన్నీ శక్తివంతంగా తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు వాడుకుంటున్నారు.

> పోరాటాలనుంచి ప్రజల దృష్టి మరల్చి, రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందాలని మోడీ ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అందుకే ప్రజల దృష్టిని ఒకవైపు అధ్యాత్మిక చింతన, దైవభక్తి, అయోధ్యవైపు మరలిస్తున్నారు. మరోవైపు ప్రజల మధ్య మత పరమైన విభజన సృష్టిస్తున్నారు. మైనారిటీలలో అభద్రతను పెంచుతున్నారు. ఎన్నికలకు ముందే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 'ఉమ్మడి స్మృతి' అమలుకు ప్రయత్నించేది ఇందుకే. పౌరసత్వ సవరణ చట్టాన్ని కూడా ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్ర మంత్రులు బరి తెగించి ప్రకటించడం కూడా ఇందుకోసమే. ప్రజల దైవభక్తినీ, మత విశ్వాసాన్నీ శక్తివంతంగా తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు వాడుకుంటున్నారు.

వామపక్షాలు, కార్మిక, కర్షక సంఘాలు, అభ్యుదయవాదులు, సంస్థల ముందు ఇది పెద్ద సవాలు. సమస్యకు పరిష్కారం దొరకనప్పుడు సహాయం చేసేవారు లేనప్పుడు మాత్రమే ప్రజలు దేవున్ని, మతాన్ని ఆశ్రయించి ఊరటపొందుతారు. ప్రజా ఉద్యమం బలహీనంగా ఉన్నప్పుడు మాత్రమే మతోన్మాద శక్తుల కుయుక్తులు ఫలిస్తాయి. పోరాటశక్తి బలహీనపడినప్పుడే మతోన్మాదం బలపడుతుందికదా! ఐక్య పోరాటాలే మోడీ పాలకుల కుయుక్తులకు విరుగుడు. ఇప్పటికే ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల రైతాంగం మళ్లీ కదిలింది. ఇది శుభసూచికం. అది గమనించిన కేంద్ర పాలకులు ఉద్యమంమీద ఉక్కుపాదం మోపుతున్నారు. అక్కడి రైతాంగం ఒంటరిగా లేదని గుర్తు చేయాలి. దేశవ్యాపితంగా స్పందించాలి. ఇదే నేటి తక్షణ కర్తవ్యం.

పాక్ ఎన్నికల ప్రహసనం!



ఎం కోటేశ్వరరావు
8331013288

ఫిబ్రవరి ఎనిమిదిన పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ (పార్లమెంట్), నాలుగు రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలు జరిగాయి. రాష్ట్రాలలో ఒక్క సింధులో మాత్రమే పీపుల్స్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. జాతీయ అసెంబ్లీ, మిగిలిన మూడు రాష్ట్రాలలో ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. జాతీయ అసెంబ్లీలో ఇమ్రాన్‌ఖాన్ నాయకత్వంలోని నిషేధిత పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతుదార్లు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి ఇతర పార్టీలకంటే ఎక్కువ సీట్లు తెచ్చుకున్నారు. జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలకు గాను 266 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 సీట్లలో 60 మంది మహిళలను రాష్ట్రాల వారీగా పార్టీలు తెచ్చుకున్న ఓట్లను బట్టి దామాషా పద్దతిలో నియమిస్తారు. దేశమంతటి నుంచి మరో పదిమంది ముస్లిమేతర సామాజిక తరగతులకు చెందిన వారిని నామినేట్ చేస్తారు. ఎన్నికలు జరిగిన స్థానాలలో రెండు ఖాళీగా ఉన్నాయి. పార్టీల వారీ పిటిఐ బలపరిచిన స్వతంత్రులు 101 మంది గెలిచినట్లు వార్తలు వచ్చాయి. ఇది రాసిన సమయానికి 91 మంది పిటిఐ స్వతంత్రులు, ముస్లింలీగ్ (ఎన్) 80, పీపుల్స్ పార్టీ 54, ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ (ఎంక్యుఎం) 17 సీట్లు తెచ్చుకోగా ఐదుగురు ఇతర స్వతంత్రులు, మరో పది చిన్న పార్టీలకు 17 స్థానాలు వచ్చాయి. అంతి మంగా పార్లమెంటు సమావేశాల నాటికి పార్టీల బలాబలాల్లో మార్పులు ఉండవచ్చు. ఓటర్లలో 47 శాతం మంది పాల్గొన్నారు.

నాలుగు రాష్ట్రాల ఎన్నికల వివరాలిలా ఉన్నాయి.



ఖైబర్ ఫక్తూన్‌లోని 145 మొత్తం స్థానాలకుగాను ఎన్నికలు జరిగిన 115లో 84 స్థానాలను పిటిఐ స్వతంత్రులు గెలుచుకున్నారు. అతి పెద్ద పంజాబ్‌లో 371కి గాను ఎన్నికలు జరిగిన 297లో ముస్లిం లీగుకు 137, పీటిఐ స్వతంత్రులు 116, పీపుల్స్ పార్టీ పది స్థానాలు గెలుచుకుంది. మరో రాష్ట్రమైన సింధులో 168కి గాను ఎన్నికలు జరిగిన 130లో పీపుల్స్ పార్టీ 84, ఎంక్యుఎం 28, పిటిఐ స్వతంత్రులు 11 మంది గెలిచారు. ఇక్కడ పీపుల్స్ పార్టీ ఎవరి మద్దతు అవసరం లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బలూచిస్తాన్‌లో 65కు గాను ఎన్నికలు జరిగిన 51 చోట్ల పీపుల్స్ పార్టీ, జమాతే ఉలేమాకు పదకొండు చొప్పున ముస్లింలీగ్‌కు పది, మిగిలినవి స్వతంత్రులు, చిన్న పార్టీలకు వచ్చాయి. పంజాబ్‌లో ముస్లిం లీగ్‌కు మద్దతు ఇస్తామని, దానికి బదులు ప్రధాని పదవిని తమకు ఇవ్వాలని పీపుల్స్ పార్టీ తన డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. పాకిస్తాన్‌లో 12.85 ఇకోట్ల మంది నమోదైన ఓటర్లు ఉన్నారు. వీరిలో 5.6 కోట్ల మంది 35ఏండ్లలోపు వారే.36-45 సంవత్సరాల వారు 2.9 కోట్ల మంది.మొత్తం ఓటర్లలో మహిళలు 46శాతమే. కాశ్మీరు నుంచి ఆక్రమించుకున్న ప్రాంతంతో పాటు గిల్గిట్-బాల్టిస్థాన్‌కు జాతీయ అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేదు. వాటిని స్వతంత్ర విముక్త ప్రాంతాలుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్కడ విడిగా ఎన్నికలు నిర్వహిస్తారు. జాతీయ అసెంబ్లీకి 5,121 మంది, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 12,695 మంది పోటీ చేశారు. వీరిలో 882 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అభ్యర్థులలో 11,785 మంది స్వతంత్రులు, వారిలో 607 మంది మహిళలు.

పాకిస్తాన్ గద్దె మీద ఇమ్రాన్‌ఖాన్ ఉండటం అమెరికాకు సుతరామూ ఇష్టం లేదు. అతగాడు చేసిన "పాపం" ఏమిటంటే అమెరికాతో పాటు చైనా, రష్యాలతో కూడా సామరస్యంగా ఉండాలన్న వైఖరి తీసుకోవటమే. తటస్థంగా ఉండటం కూడా తమను వ్యతిరేకించటమే అన్నది అమెరికా భావన, అందుకే అనేక దేశాధినేతలను కుట్రచేసి కూల్చివేసిన చరిత్ర తెలిసిందే. ఇస్లామాబాద్‌లో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ తమకు మాత్రమే విధేయత చూపాలని అది కోరుకుంటున్నది. ఉక్రె యిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య 2022 ఫిబ్రవరి 24 నుంచి జరుగుతున్న సంగతి తెలిసిం దే. సరిగ్గా అదే రోజున మాస్కోలో వ్లదిమిర్ పుతిన్-ఇమ్రాన్‌ఖాన్ భేటీ జరిగింది. వివాదాన్ని సా మరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని ఖాన్ చెప్పాడు. రష్యాపై విధించిన ఆంక్షలను కూడా వ్యతిరేకిం చాడు. అది అమెరికాకు నచ్చలేదు. మార్చి ఆరవ తేదీన ఇమ్రాన్‌ఖాన్ ఒక పెద్ద బహిరంగ సభ నిర్వహించాడు. దానిలో ఒక కాగితాన్ని చూపుతూ 'రష్యాను ఖండించాలని, వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ ఐరోపా యూనియన్ రాయబారులు ఒక లేఖ రాశారు. మీరు మా గురించి ఏమనుకుంటున్నారు. మీరేం చెబితే దాన్ని చేయటానికి మేము మీ బానిసలమా? మేము రష్యాకు, అమెరికాకు, చైనాకు, ఐరోపాకూ స్నేహితులమే. మేము ఎవరి శిబిరంలోనూ లేము. పాకిస్తాన్ తటస్థంగా ఉంటుంది, ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించాలని కోరుకునే వారితో కలసి పనిచేస్తుంది' అని ప్రకటించాడు. ఆ మరుసటి రోజే కుట్రకు తెరలేచింది. వాషింగ్టన్‌లో పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్‌తో జరిపిన సమావేశానికి దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి డోనాల్డ్, మరో అధికారి వచ్చారు. ఆ సమావేశంలో డోనాల్డ్ మాటల సారం ఇలా ఉంది. ఉక్రెయిన్ అంశంలో పాక్ వైఖరి అమెరికా, ఐరోపాకు ఆందోళనకరంగా ఉంది. ఐరోపా దీన్ని ఎలా చూస్తుందో చెప్పలేము, నేనను కోవటం వారి స్పందన కూడా ఇలాగే ఉంటుంది. ఖాన్ గనుక అధికారంలో కొనసాగితే ఐరోపా, అమెరికా అతన్ని ఒంటరిపాటు చేస్తాయి.

అమెరికా సిఐఏ కుట్ర ప్రకారం సాకులు చూపి పాక్ చరిత్రలో తొలిసారి ఒక ప్రధాని మీద అవిశ్వాస తీర్మానం పెట్టి 2022 ఏప్రిల్‌లో ఖాన్‌ను పదవి నుంచి తొలగించారు. పిటిఐ పార్టీలో అంతర్గత ఎన్నికలు తమకు సంతృప్తి కలిగే విధంగా నిర్వహించలేదని సాధారణ ఎన్నికల్లో పోటీకి ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేసింది, ఎన్నికల చిహ్నం క్రికెట్ బాట్‌ను స్తంభింప చేసింది. దాంతో ఆ పార్టీ అభ్యర్థులందరూ స్వతంత్రులుగా వేర్వేరు గుర్తులతో పోటీ చేయాల్సి వచ్చింది. వారంతా పార్లమెంటులో మరొక కొత్త పార్టీ పేరుతో ఒక బృందంగా ఏర్పడతారా, ఏం జరుగుతుందో తెలియని స్థితి. వారిని చేర్చుకొనేందుకు ప్రధాన పార్టీలు ప్రలోభాలు, బెదరింపులకు పాల్పడుతున్నట్లు వార్తలు. పాక్ నిబంధనల ప్రకారం వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం పార్టీలకు నామినేటెడ్ సీట్లను కేటాయిస్తారు. పిటిఐ ప్రస్తుతం ఒక పార్టీగా గుర్తింపు లేనందున దానికి వచ్చే అదనపు సీట్లేమీ ఉండవు. గత ఎన్నికల్లో 31.82 శాతం ఓట్లతో పెద్ద పార్టీగా అవతరించి 336కు గాను 149 సీట్లను కైవసం చేసుకుంది.ఈ సారి ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీకి అవసరమైన 169 సీట్లను తెచ్చుకొనే పరిస్థితి లేదు. ముస్లింలీగ్, పీపుల్స్ పార్టీ సంకీర్ణ కూటమి సర్కార్ ఏర్పాటుకు పూనుకున్నట్లు వార్తలు. డెబ్బయి ఒక్క సంవత్సరాల ఇమ్రాన్ ఖాన్‌కు మూడు కేసుల్లో 31 సంవత్సరాల జైలుశిక్షతో పాటు పదేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదనే అనర్హతను కూడా కోర్టు ప్రకటించింది.

ఈ పూర్వరంగంలో జరిగిన ఎన్నికలు ఎంత ప్రహసనంగా సాగిందీ అర్థం చేసుకోవచ్చు. ఓట్ల రిగ్గింగు, లెక్కింపును సాగదీశారని, 24చోట్ల గెలిచినట్లు ప్రకటించిన వారికి వచ్చిన మెజా రిటీ కంటే చెల్లవని ప్రకటించిన ఓట్లే ఎక్కువని తేలింది. వాటిలో 13 సీట్లు ముస్లిం లీగ్‌కు, ఐదు పీపుల్స్ పార్టీ, నాలుగు చోట్ల పిటిఐ -స్వతంత్రులు, మరో రెండు చోట్ల ఇతర స్వతంత్రులు గెలిచారు. ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ 91మంది పిటిఐ మద్దతుదార్లు గెలిచారంటే పాక్ ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారని, మిలిటరీ, న్యాయవ్యవస్థ కుట్రలను వ్యతిరేకిస్తున్నారని, అన్నింటికీ మించి ముఖ్యంగా యువత అమెరికా పట్ల వ్యతిరేకతను వెల్లడిస్తున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అనేక విదేశీ మీడియా సం స్థలు వెల్లడించిన అభిప్రాయం కూడా ఇదే. ఈ అక్ర మాల గురించి పిటిఐ మద్దతుదార్లు, సాధారణ ప్రజానీకం ఎలా స్పందించేదీ చూడాల్సి ఉంది. దేశ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల ఫలితాల నోటిఫికేషన్ వెలువడిన తరువాత 21 రోజుల్లోపు (ఫిబ్రవరి 29) కొత్త పార్లమెంటు సమావేశం కావాల్సి ఉంది. అంతకు ముందే కూడా ఏర్పాటు కావచ్చు. తొలుత స్పీకర్ ఎన్నిక, తరువాత సభా నేత (ప్రధాని) ఎన్నిక నిర్వహిస్తారు. ఈ పదవికి ఎందరైనా పోటీ పడ వచ్చు. సాధారణ మెజారిటీ 169 ఓట్లు తెచ్చుకున్న వారిని విజేతగా ప్రకటిస్తారు. ఆ మేరకు రాకపోతే ఎక్కువ ఓట్లు తెచ్చుకున్న తొలి ఇద్దరి మధ్య మరోసారి ఎన్నిక నిర్వహిస్తారు. తొలిరోజు సభ్యుల ప్రమాతణ స్వీకారం, మార్చి 1న స్పీకర్, రెండున ప్రధాని ఎన్నిక జరుగుతుంది. తరువాత సెనెట్ ఎన్నికలు జరుగుతాయి.

1985లో పార్టీ రహిత ప్రాతిపదికన ఎన్నికలు జరిగాయి. గెలిచిన వారందరినీ స్వతంత్రులుగా పరిగణించారు. తరువాత అత్యధికులు తాము పాకిస్తాన్ ముస్లిం లీగ్ అనే పార్టీగా ఏర్పడినట్లు ప్రకటించుకున్నారు. తరువాత ఆ పార్టీలో చీలికలు వచ్చాయి. ఇప్పుడు కూడా పిటిఐ మద్దతుతో గెలిచిన స్వతంత్రులు ఏదో ఒక పార్టీ పేరుతో ఏర్పడతారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఒకవేళ అలా ఏర్పడితే ప్రభుత్వం వేధింపులకు పాల్పడే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక మందిని అకర్షించేందుకు ప్రధాన పార్టీలు బేరసారాలు, బెదిరింపులకు దిగినట్లు వార్తలు వచ్చాయి. అందువలన పార్లమెంటు సమావేశం నాటికి పార్టీల బలాబలాల్లో మార్పులు జరిగే అవకాశం లేకపోలేదు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత 3 రోజుల్లో స్వతంత్ర అభ్యర్థులు పార్టీలను ఎంచుకోవచ్చు. తరువాత పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషాలో నామినేటెడ్ సీట్లను కేటాయిస్తారు. తరువాత జాతీయ అసెంబ్లీ సమావేశం జరుగుతుంది.

> మార్చి ఆరవ తేదీన ఇమ్రాన్ ఖాన్ ఒక పెద్ద బహిరంగ సభ నిర్వహించాడు. దానిలో ఒక కాగితాన్ని చూపుతూ 'రష్యాను ఖండించాలని, వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ ఐరోపా యూనియన్ రాయబారులు ఒక లేఖ రాశారు. మీరు మా గురించి ఏమనుకుంటున్నారు. మీరేం చెబితే దాన్ని చేయటానికి మేము మీ బానిసలమా? మేము రష్యాకు, అమెరికాకు, చైనాకు, ఐరోపాకూ స్నేహితులమే. మేము ఎవరి శిబిరంలోనూ లేము. పాకిస్తాన్ తటస్థంగా ఉంటుంది, ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించాలని కోరుకునేవారితో కలసి పనిచేస్తుంది' అని ప్రకటించాడు. ఆ మరుసటి రోజే కుట్రకు తెరలేచింది.

> ఓట్ల రిగ్గింగు, లెక్కింపును సాగదీశారని, 24చోట్ల గెలిచినట్లు ప్రకటించిన వారికి వచ్చిన మెజారిటీ కంటే చెల్లవని ప్రకటించిన ఓట్లే ఎక్కువని తేలింది. వాటిలో 13 సీట్లు ముస్లింలీగ్‌కు, ఐదు పీపుల్స్ పార్టీ, నాలుగు చోట్ల పిటిఐ-స్వతంత్రులు, మరో రెండు చోట్ల ఇతర స్వతంత్రులు గెలిచారు. ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ 91 మంది పిటిఐ మద్దతుదార్లు గెలిచారంటే పాక్ ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్నారని, మిలిటరీ, న్యాయవ్యవస్థ కుట్రలను వ్యతిరేకిస్తున్నారని, అన్నింటికీ మించి ముఖ్యంగా యువత అమెరికా పట్ల వ్యతిరేకతను వెల్లడిస్తున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అనేక విదేశీ మీడియా సంస్థలు వెల్లడించిన అభిప్రాయం కూడా ఇదే.

గవర్నర్ల 'పరివార్' మార్క్!

ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్ర పెద్దగా గవర్నర్లు తమ పాత్ర పోషించాల్సింది ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పరిపాలనను అనిశ్చితిలో పడేయడం, అడ్డుకోవడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ హయాంలో వికృత పోకడలు పోవడం దారుణం. ఏటా మొదటి సెషన్‌లో శాసనసభనుద్దేశించి చేసే ప్రసంగం నుంచి, బిల్లులు తొక్కిపెట్టడం, వీధి పోరాటాల వరకూ అన్నింటా ఒకే తీరులో కాషాయ పార్టీ ఏజెంట్లలా వ్యవహరిస్తున్నారు. తాజాగా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు జుగుప్సాకరంగా ఉంది. తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన ప్రసంగ పాఠాన్ని పూర్తిగా చదివేందుకు తిరస్కరించడంతోపాటు నాలుగు నిమిషాల్లోనే ముక్తసరిగా ముగించేశారు. రాజ్యాంగ నియమాలను, సభా మర్యాదలను మరోసారి ఆయన తుంగలో తొక్కారు. తమిళ భాషను ప్రశంసించే గీతాన్ని సభ ప్రారంభానికి ముందు, సమావేశాల ముగింపులో జాతీయగీతం ఆలపించడం తమిళనాడులో సంప్రదాయంగా వస్తోంది. జాతీయ గీతం ఆలపించేవరకూ ఉండకుండా వెళ్లి పోయిన గవర్నర్ జాతీయ గీతానికి తగిన గౌరవం ఇవ్వడం లేదని ప్రత్యారోపణ చేయడం సిగ్గుచేటు. తమిళనాడు తీవ్రమైన వరదల్లో చిక్కుకున్నా కేంద్రం పట్టించుకోలేదు. రాష్ట్రాలు రుణాలు చేయకుండా, గ్రాంట్లు ఇవ్వకుండా, జీఎస్‌టీలో వాటా సక్రమంగా ఇవ్వకుండా కేంద్రం అనుసరిస్తున్న దుర్మార్గ వైఖరిపై కేరళ, కర్నాటక ప్రభుత్వాలు ఢిల్లీ నడిబొడ్డున నిరసన తెలిపాయి.

ఫెడరలిజాన్ని కాపాడడం కోసం కేరళ సీఎం విజయన్ నేతృత్వంలో నిర్వహించిన నిరసనలో ఢిల్లీ, పంజాబ్ సీఎంలు పాల్గొనగా, తమిళనాడు సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గొంతు కలిపారు. ప్రతి వంద రూపాయల పన్నుల వాటాలో బీజేపీ పాలనలోని ఉత్తర ప్రదేశ్‌కు రూ.46 ఇస్తే, కేరళకు రూ.21 అందుతుందంటేనే ఈ వివక్ష అర్థమవుతుంది. 2022 జూన్‌లో నష్టపరిహార నిబంధనలను సైతం కేంద్రం రద్దు చేయడంతో తమిళనాడు ఏటా రూ.20వేల కోట్ల రెవిన్యూ లోటును ఎదుర్కొంటోంది. చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టులో సగం ఖర్చు భరిస్తామని ఇచ్చిన హామీ నుండి కేంద్రం వెనక్కివెళ్లి, రెండేళ్లకుపైగా జాప్యం చేస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు ముప్పువాటిల్లే సిఏఏను అమలు చేసే ప్రసక్తే లేదని తమిళనాడు సర్కారు ప్రతినబూనింది. జాతీయ జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని కోరింది. ఈ అంశాలను చదివేందుకు గవర్నర్‌కు మనస్కరించలేదు. 48 పేజీల ఈ ప్రసంగంలోని కొన్ని పేరాలతో తాను ఏకీభవించలేనని, వాస్తవిక, నైతిక ప్రాతిపదికన వాటితో విభేదిస్తున్నానని సెలవిచ్చిన ఆయన ఆ అంశాలేమిటో మాత్రం చెప్పలేదు. గతేడాది బడ్జెట్ సమావేశాల ప్రారంభంలోనూ కొన్ని పేరాలను వదిలేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులు, ద్రవిడ తరహా పాలన, పెరియార్ తదితర ద్రవిడ నేతల గురించి, అంబేద్కర్ గురించి ఉన్న భాగాలను విడిచిపెట్టారు.

ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లోనే ఇలా ఎందుకు జరుగుతోందని ప్రశ్నించుకుంటేనే గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగం అవుతున్న తీరు అర్థమవుతుంది. బీజేపీయేతర రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో దాడులు చేస్తూ, అక్కడి ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేయగా, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సమన్లు పంపుతోంది. శాసనసభ ఆమోదించిన బిల్లులు, చట్టాలపై సంతకాలు చేయకపోవడానికి కారణాలుంటే వాటిని నోట్‌చేసి వెనక్కి పంపాలని, మళ్లీ అసెంబ్లీలో ఆమోదించి పంపితే ఆమోదించి తీరాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా, తమిళనాడు, పంజాబ్, కేరళ గవర్నర్లకు పట్టింపులేదు. ఆయా రాష్ట్రాల్లో అభివృద్ధిని, సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారు. పాలనా పరమైన సంక్షోభాన్ని సృష్టించేలా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగం ప్రవచించిన ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతున్న 'పరివార్' మార్క్ గవర్నర్ల చర్యలను దేశమంతా ఛీత్కరిస్తున్నా మోడీ సర్కారు వారిని అక్కున చేర్చుకోవడం సిగ్గుచేటు. కనుక ఆ సర్కారును గద్దె దింపితేనే ఇలాంటి నిరంకుశ పోకడలకు ఫుల్‌స్టాప్.

-ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

16న జరిగే బంద్, సమ్మెలో పాల్గొనండి

- ప్రజలకు ప్రజాసంఘాల విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్, సమ్మె ఆందోళనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పలు ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు ప్రజాసంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేశ్ అధ్యక్షతన ఆన్‌లైన్ బహిరంగ సభ జరిగింది. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేయాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు మోడి పాలనలో లబ్ధిపొందాయనీ, ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ధరల పెరుగుదలకు మోడీనే కారణమన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ 10వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200కు పెంచి, రోజుకు రూ.800లు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ మాట్లాడుతూ చేతివృత్తిదారులు తమ వృత్తులతో వేషధారణతో ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ ప్రజలు వృత్తుల నుంచి దూరమయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అయోధ్య పేరుతో ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా బాధ్యులు మూడ్ శోభన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం పట్టని సీఎం

- కడియం శ్రీహరి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించడం, దూషించడమే పనిగా పెట్టుకున్న రేవంత్ హుందాతనం మరిచి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఆయన భాష మారుతుందని ఆశించినా..ఇంకా అసభ్య పదజాలాన్నే ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను విమర్శించడానికే అసెంబ్లీ నడుపుతున్నారని ఆరోపించారు. దీనిపై తాము అసెంబ్లీలో, మీడియా పాయింట్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించినా పోలీసులు, కంచెలను అడ్డుపెట్టి అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజాభవన్ వద్ద కంచెలు తొలగించామని చెబుతున్న సీఎం అసెంబ్లీలో కంచెలెందుకు పెట్టారని ఆయన ప్రశ్నించారు.

కేసీఆరే నీళ్లు ఇచ్చారని జగన్ చెబుతున్నారు

- కేసీఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాల్సిందే..
- ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, యన్నం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మాజీ సీఎం కేసీఆరే నీళ్లు ఇచ్చారని స్వయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెపుతున్నారని దానికి కేసీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, యన్నం శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికాతో కలిసి వారు మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ప్రాణహిత- చేవేళ్ల ప్రాజెక్టులు కాంగ్రెస్ చేపడితే, బీఆర్ఎస్ మధ్యంతరంగా నిలిపేసిందన్నారు. దళిత బంధు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మేడారం రిజర్వాయర్, మిడ్‌మానేర్ నుంచి సిద్దిపేటకు, మలన్నసాగర్‌కు నీళ్లు తీసుకెళ్లారని.. దూరప్రాంతాలకు నీళ్లు తరలించిన కేసీఆర్ కరీంనగర్ వాసులకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టుల వద్దకు విలేకరులు, ప్రతిపక్ష నాయకులను వెళ్లనీయకుండా పోలీసులను మోహరించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని హరీశ్‌రావు ఏక వచనంతో మాట్లాడుతున్నారన్నారు. రెండుమూడు రోజుల్లోనే అన్ని నీటి ప్రాజెక్టులపై చర్చ జరుగుతుందని, అప్పుడు అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని అన్నారు.

NOVA AGRITECH LIMITED

Registered Office: Sy.No.251/A/1., Singannaguda Village Mulugu Mandal, Medak, Siddipet - 502279, Telangana, India (+91) 84 5425 3446 • cs@novaagri.in • www.novaagri.in • CIN: U01119TG2007PLC053901

31.12.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ రెండింటి) సారాంశం (లక్షల రూ.ల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	5,072.70	12,251.48	11,716.62	7,848.59	18,172.93	21,093.36
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	622.93	1,402.10	1,215.86	1,230.06	2,633.18	2,816.36
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	622.93	1,402.10	1,215.86	1,230.06	2,633.18	2,816.36
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	485.37	1,072.11	842.46	964.34	2,002.54	2,048.96
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	482.62	1,063.85	855.61	962.78	1,997.87	2,063.85
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	1,254.05	1,254.05	1,254.05	1,254.05	1,254.05	1,254.05
ఇతర ఈక్విటీ			2,693.06			5,133.92
వాటా ఒక్కింటికి రాబడి (వార్షికం కానిది)		-	-		-	
(ముఖ విలువ ఈక్విటీ వాటాకు రూ. 2/- చొప్పున)						
(ఎ) బేసిక్ (రూ.లలో)	0.77	1.71	1.34	1.54	3.19	3.27
(బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.77	1.71	1.34	1.54	3.19	3.27

గమనికలు:
1) పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసుచేయబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడి& ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.novaagri.in లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ www.bseindia.com మరియు www.nseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For Nova Agritech Limited
సం/-
కిరణ్ కుమార్ అటుకూరి
మేనేజింగ్ డైరెక్టరు
DIN: 08143781

ప్రదేశం: సింగన్నగూడ
తేది: 14-02-2024

SSPDL LIMITED

SSPDL Limited — Building the big picture

(CIN: L70100TG1994PLC018540)
Regd. Office : 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No. 10, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2023 (₹ .in Lakhs)

Particulars	Standalone				Consolidated			
	For the Quarter Ended 31-12-2023 Unaudited	For the Quarter Ended 30-09-2023 Unaudited	For the Quarter Ended 31-12-2022 Unaudited	For the Year Ended 31-03-2023 Audited	For the Quarter Ended 31-12-2023 Unaudited	For the Quarter Ended 30-09-2023 Unaudited	For the Quarter Ended 31-12-2022 Unaudited	For the Year Ended 31-03-2023 Audited
Total income from operations (net)	848.89	688.42	2,395.69	5,072.04	848.80	688.42	2,395.69	5,129.17
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	272.00	(185.11)	(69.26)	(863.10)	271.39	(186.32)	(94.56)	(863.09)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	272.00	(185.11)	(69.26)	(863.10)	271.39	(186.32)	(94.56)	(863.09)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	272.00	(185.11)	(69.26)	(863.10)	271.39	(186.32)	(94.56)	(863.09)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	272.00	(185.11)	(69.26)	(863.10)	271.39	(186.32)	(94.56)	(863.09)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	(1,062.29)	-	-	-	(145.17)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹. 10/- each)								
Basic	2.10	(1.43)	(0.54)	(6.68)	2.10	(1.44)	(0.73)	(6.68)
Diluted	2.10	(1.43)	(0.54)	(6.68)	2.10	(1.44)	(0.73)	(6.68)

Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website **www.bseindia.com** and company's website **www.sspdl.com**

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meetings held on 14th of February, 2024 and The Financial Results for the quarter and nine months ended December 30, 2023 have been reviewed by the Statutory Auditors of the Company.
2. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For **SSPDL LIMITED**
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 14.02.2024

BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN: L15440TG1983PLC004363
No.4E, Surya Towers, S.P. Road, Secunderabad - 500 003, Telephone No. 040-44363332,
Email id cs@bambinoagro.com, Website: www.bambinoagro.com

EXTRACT OF STATEMENT OF STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER 2023 (Rs. in lakhs)

Sl. No	Particulars	Quarter Ended 31-12-2023 Unaudited	Quarter Ended 31-12-2022 Unaudited	Year Ended 31-03-2023 Audited
1	Total Income	7544.48	7403.66	30510.23
2	Net Profit / (Loss) for the period (before Tax Exceptional and /or Extraordinary items)	171.90	227.48	1300.07
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and /or Extraordinary items)	171.90	227.48	1300.07
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and /or Extraordinary items)	**120.51**	**176.94**	**921.38**
5	Total Comprehensive Income for the period (Comprising Profit/Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)	120.51	176.94	921.38
6	Equity Share Capital	800.88	800.88	800.88
7	Earnings Per Share (of Rs.10/- each) (not annualised):			
	1. Basic	1.50	2.21	11.50
	2. Diluted	1.50	2.21	11.50

Notes:
1. The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
2. The full format of the Un Audited financial Results is available on the websites i.e. www.bseindia.com & www.bambinoagro.com.

For and on behalf of the Board of Directors of BAMBINO AGRO INDUSTRIES LIMITED
Sd/-
SHIRISHA RAGHUVEER MYADAM
CHAIRMAN AND MANAGING DIRECTOR
DIN: 07906214

Place : Secunderabad
Date : 14-02-2024

STEADFAST CORPORATION LIMITED

Regd. Office: 8-2-293/82/J/B-60, Journalist Colony, Jubilee Hills, Hyderabad - 500033 Telangana
CIN: L74999TG1995PLC037139, Website: www.steadfastcorp.in, Email ID: steadfastcorp@gmail.com.

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 31st Dec, 2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలకు 31st Dec, 2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలకు 31st Dec, 2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2022 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	6.88	28.26	8.24	8.15	29.53	8.24
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-21.91	-24.45	-4.07	-21.91	-24.45	-4.08
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & / లేదా అసాధారణ ఐటంల తరువాత)	-21.91	-24.45	-4.07	-21.91	-24.45	-4.08
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	-21.99	-24.70	-4.07	-22.00	-24.7	-4.08
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-21.99	-24.70	-4.07	-22.00	-24.7	-4.08
6	ఈక్విటీ వాటా మూలధనం	713.10	713.10	713.10	713.10	713.10	713.10
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	340.26			344.10		
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	(ఎ) బేసిక్	-0.31	-0.35	-0.06	-0.31	-0.35	-0.06
	(బి) డైల్యూటెడ్	-0.31	-0.35	-0.06	-0.31	-0.35	-0.06

గమనికలు:
1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినది.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.steadfastcorp.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For **Steadfast Corporation Limited**
సం/-
కీసర వివేక్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 07907507

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

ఫారం నెం. యుఆర్‌సి-2

చట్టంలోని ఛాప్టర్ XXI లో పార్ట్ 1 క్రింద నమోదు గురించి నోటీసు చేస్తూ ప్రకటన (కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 374 (బి)కి మరియు కంపెనీలు (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) నిబంధనలు 2014 యొక్క రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప సెక్షన్ (2) నకు అనుగుణంగా ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా 15 రోజులు ముగిసిన పిమ్మట మరియు 30 రోజులు కన్నా ముందు కంపెనీల చట్టం 2013 యొక్క ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద నమోదు కాబడనున్న మెస్సర్స్ క్యాలిబిల్ ఎల్ఎల్‌పి (ఎల్ఎల్‌పిఐఎన్): ఎఎఎక్స్-2575) ప్రకారం పరిమిత లయబిలిటీ భాగస్వామ్యం (ఎల్ఎల్‌పి) కొరకు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానెసర్, జిల్లా గుర్గాం (హర్యానా), పిన్ కోడ్-122050, వద్ద రిజిస్ట్రార్‌నకు దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించుచున్నది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు ఈ దిగువ విధంగా ఉన్నవి:
   1. సాఫ్ట్‌వేర్ డిజైనింగ్, అభివృద్ధిపర్చుట, కస్టమైజేషన్, అమలుపర్చుట, నిర్వహించుట, పరీక్షించుట మరియు బెంచ్‌మార్కింగ్, డిజైనింగ్ మరియు అభివృద్ధిపర్చుట మరియు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మరియు సొల్యూషన్స్‌లో వ్యవహరించుట మరియు స్వంతంగా మరియు థర్డ్‌పార్టీ సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు, ప్రోగ్రాములు, సొల్యూషన్స్, దిగుమతి, ఎగుమతి, అమ్మకం, కొనుగోలు, పంపిణీ, హోస్ట్ లేదా మరేవిధంగా వ్యవహరించుటకు మరియు ఇంటర్‌నెట్/ వెబ్ పేజ్ అప్లికేషన్స్, సర్వీసులు, సొల్యూషన్స్ ఏర్పాటు చేయుట, సబ్‌కాంట్రాక్టింగ్ ప్రాతిపదిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, అసైన్‌మెంట్లు ఏర్పాటు చేయుటకు లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎక్విప్‌మెంట్ స్వంతంగా / అద్దె ప్రాతిపదికన లేదా థర్డ్‌పార్టీ ఉపయోగించుట ద్వారా డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా లేదా ఆన్-సైట్ లేదా ఆఫ్ సైట్ సర్వీసులు అందించుట మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంబంధిత సేవలను చేపట్టుట యొక్క వ్యాపారాన్ని చేపట్టుటకు.
   2. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్లు నెలకొల్పుట మరియు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌తో సహా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ యొక్క అన్ని రకాలను అభివృద్ధిపర్చుట, ఉత్పత్తి చేయుట, సృష్టించుట, తయారీ చేయుట, మార్కెటింగ్, శిక్షణ, ట్రేడింగ్, ఏర్పాటు చేయుట, మార్పిడి చేయుట, ఎగుమతి, దిగుమతి, కొనుగోలు మరియు అమ్మకం యొక్క వ్యాపారాన్ని చేపట్టుటకు.
   3. రిక్రూట్‌మెంట్ మరియు డిజైన్ యొక్క బాక్ ఆఫీసు, సిస్టం యొక్క అన్ని రకాల శిక్షణ, డేటా ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌తో సహా ఔట్‌సోర్స్ / నియర్ సోర్స్, ఆఫ్ సైట్ బిజినెస్ ప్రాసెస్, టెలికమ్యూనికేషన్స్ మరియు శాటిలైట్ కమ్యూనికేషన్స్‌తో సహా సిస్టం అప్లికేషన్ ఉత్పత్తులు, ఎంటర్‌ప్రైజెస్ రిసోర్స్ ప్లానింగ్, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్, కంప్యూటర్ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్, యానిమేషన్, లోకల్ ఏరియా నెట్‌వర్కింగ్, వైడర్ ఏరియా నెట్‌వర్క్ మరియు ఇంటర్‌నెట్ సర్వీసులు, వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్, టెలిఫోన్ సర్వీసులు మరియు ఇతర సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ వ్యాపారాన్ని భారతదేశంలో మరియు విదేశాలలో ప్రత్యక్ష లేదా పరోక్ష విధానాల యొక్క వ్యాపారాన్ని చేపట్టుటకు.
   4. సిస్టమ్స్ అభివృద్ధిపర్చుట, ఏర్పాటు చేయుట అండర్‌టేక్, డిజైన్, దిగుమతి, పంపిణీ మరియు వ్యవహరించుటకు మరియు మైక్రోప్రాసెసర్ ఆధారిత ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ కొరకు అప్లికేషన్స్ సాఫ్ట్‌వేర్, ఆఫ్ షోర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్ మరియు ఇంటర్‌నెట్ మరియు వెబ్‌సైట్ అప్లికేషన్ సొల్యూషన్స్ వంటి ఎంఎల్‌ఐ మిషన్ సెగ్మెంట్స్ వంటి వాటితో సహా అప్లికేషన్ యొక్క అన్ని ఏరియాలలో, సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజ్, రిసోర్స్ ప్లానింగ్, ఇ-కామర్స్, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ మరియు స్వంత వినియోగం కొరకు లేదా భారతదేశంలో అమ్ముటకు లేదా భారతదేశంలో వెలుపల దిగుమతి కొరకు ఇతర బిజినెస్ అప్లికేషన్స్ కొరకు మరియు తయారీ స్వంతదారులు మరియు భారతదేశంలో లేదా విదేశాలలో ఎక్కడైనా కంప్యూటర్, టెలికాం, డిజిటల్, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగదారుల తరపున మరియు కొరకు.
   5. కంప్యూటర్స్ మరియు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్స్ రంగంలో కన్సల్టెన్సీ మరియు ఇతర సేవలు అందించుటకు, ప్రోగ్రామర్లు మరియు సిస్టమ్స్ అభివృద్ధిపర్చుటకు, టర్న్ కీ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు మరియు ఆపరేషన్ రీసెర్చ్ చేపట్టుటకు, కంప్యూటర్ కంప్లీట్ హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మరియు టెక్నికల్ సర్వీసులు ఆఫర్ చేయుటకు మరియు దాని కొరకు డీలర్లుగా మరియు అధీకృత ప్రతినిధులుగా వ్యవహరించుటకు మరియు స్వంతానికి లేదా భారతదేశంలో లేదా విదేశాలలో అమ్మకం కొరకు డిజైనింగ్ డెవలప్‌మెంట్ మరియు సిస్టమ్స్ యొక్క ప్రోగ్రామింగ్ మరియు అప్లికేషన్స్ సాఫ్ట్‌వేర్ చేపట్టుటకు మరియు కంప్యూటర్ సిస్టమ్స్ యొక్క తయారీదారులు, స్వంతదారులు మరియు వినియోగదారుల తరపున మరియు కొరకు సిస్టమ్స్ మరియు అప్లికేషన్స్ సాఫ్ట్‌వేర్ వంటి డిజైన్ డెవలప్‌మెంట్ మరియు భారతదేశంలో లేదా విదేశాలలో ఎక్కడైనా ఎనలాగ్ /డిజిటల్ / ఎలక్ట్రానిక్/ ఆప్టికల్ / లేజర్ / ఫోటోగ్రాఫిక్ ఎక్విప్‌మెంట్ కొరకు.
   6. ఎలక్ట్రానిక్ డేటా ప్రాసెసింగ్ సెంటర్లు నెలకొల్పుటకు మరియు నడుపుటకు మరియు డేటా ప్రాసెసింగ్, వర్డ్ ప్రాసెసింగ్, ప్రోగ్రామింగ్ మరియు కన్సల్టెన్సీ, సిస్టం స్టడీస్, మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ యొక్క ప్రాజెక్టు, డిజైన్, అభివృద్ధి యొక్క టెక్నో-ఎకనామిక్ సాధ్యాసాధ్య అధ్యయనాలు, డేటా యొక్క సాంకేతిక విశ్లేషణ, స్టోరేజ్ మరియు పునరుద్ధరణ సేవలు మరియు కామర్స్, ఫైనాన్స్, అక్కౌంట్స్, మెడిసిన్, ఇంజనీరింగ్, కమ్యూనికేషన్స్, ఇన్సూరెన్స్ మరియు ఏదేని ఇతర రంగాలకు సంబంధించి అన్ని రకాల వివరణాత్మక సేవలు.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ముసాయిదా ప్రతి "2వ అంతస్తు, బి బ్లాక్, మెయిన్ బిల్డింగ్, ఐల్యాబ్స్ సెంటర్, పి.నెం. 18, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, కార్వ్డ్ ఔట్ ఆఫ్ సర్వే నెం. 64(పి), మాదాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా" వద్ద కార్యాలయంలో పరిశీలించుకొనవచ్చును.
4. ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక రోజుల లోపల సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానెసర్, జిల్లా గుర్గాం (హర్యానా) పిన్‌కోడ్-122050 రిజిస్ట్రార్‌నకు మరియు రిజిస్టర్ కార్యాలయం వద్ద కంపెనీకి ఒక ప్రతితో తెలియజేయవలెను.

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
క్యాలిబిల్ ఇండియా ఎల్ఎల్‌పి

సం/-	సం/-
మధు మూర్తి రోణంకి	నీరజ రోణంకి
డిజిగ్నేటెడ్ పార్టనర్	డిజిగ్నేటెడ్ పార్టనర్
DPIN:02080721	DPIN:08057603

తేది: 15వ రోజు ఫిబ్రవరి, 2024

TECHNVISION VENTURES LIMITED

1486 (12-13-522), Lane No.13, Street No. 14, Tarnaka, Secunderabad - 500 017
CIN: L51900TG1980PLC054066, Fax: 040-27173240, E-mail: info@technvision.com

31.12.2023తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో, ఈక్విటీ షేర్ డాటా మినహా)

Standalone (స్టాండ్‌అలోన్):

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	గత సం॥లో ముగిసిన సంబంధిత 3 నెలలకు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	సంవత్సరం నుండి తేది 31.12.2023	గత సంవత్సరం నుండి తేది 31.12.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	373.83	365.32	392.65	1123.20	1066.85	1405.57
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	11.43	(2.84)	26.90	48.76	5.29	34.21
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	11.43	(2.84)	26.90	48.76	5.29	34.21
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	7.30	(2.15)	19.89	35.00	4.92	20.87
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	7.30	(2.15)	19.89	35.00	4.92	20.87
6.	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7.	రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	945.25	894.28	937.96	945.25	894.28	910.23
8.	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (ముఖ విలువ రూ.10/- చొప్పున)						
	బేసిక్ :	0.12	(0.03)	0.32	0.56	0.08	0.33
	డైల్యూటెడ్:	0.12	(0.03)	0.32	0.56	0.08	0.33

Consolidated (కన్సాలిడేటెడ్):

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	గత సం॥లో ముగిసిన సంబంధిత 3 నెలలకు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	సంవత్సరం నుండి తేది 31.12.2023	గత సంవత్సరం నుండి తేది 31.12.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5978.32	3735.78	5007.83	14109.49	10946.69	15124.65
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	925.08	(388.81)	274.47	519.94	(245.82)	72.39
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	925.08	(388.81)	274.47	519.94	(245.82)	72.39
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	894.22	(396.37)	256.16	466.53	(278.60)	21.78
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	894.22	(396.37\)	256.16	466.53	(278.60)	21.78
6.	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7.	రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	(828.84)	(1638.67)	(1758.33)	(828.84)	(1638.67)	(1316.53)
8.	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (ముఖ విలువ రూ.10/- చొప్పున)						
	బేసిక్ :	14.25	(6.32)	4.08	7.43	(4.44)	0.35
	డైల్యూటెడ్:	14.25	(6.32)	4.08	7.43	(4.44)	0.35

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.technvision.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.02.2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై చేర్చబడినవి.
3. సంవత్సర కాలంలో ఇన్వెస్టర్ల నుండి ఏలాంటి ఫిర్యాదులు స్వీకరించబడలేదు.
4. సబ్సిడరీలు అనగా ఎలిమెంట్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిటీ కార్పొరేషన్ ఐఎన్‌సి-యుఎస్ఎ, అస్సెల్ ఫోర్స్ పిటిఇ లిమిటెడ్-సింగాపూర్ మరియు దీని సబ్సిడరీ కంపెనీలు అనగా సోలిక్స్ టెక్నాలజీస్ ఐఎన్‌సి-యుఎస్ఎ మరియు దీని సబ్సిడరీ సోలిక్స్ సాఫ్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎమర్గా కార్పొరేట్ యుఎస్ఎ యొక్క అంకెలతోసహా కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
5. సబ్సిడరీ కంపెనీ యొక్క అంకెల కొరకు పరిగణించిన ఎక్స్ఛేంజ్ కన్వర్షన్ రేటు అనగా యుఎస్ డాలర్ $ 1= ఐఎన్ఆర్ రూ.83.12 (చివరి త్రైమాసికం 31.12.2022 నాటికి-1 యుఎస్‌డి = ఐఎన్ఆర్ రూ.82.79)
6. ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణ నిర్ధారించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. పై ఫలితాలలో మైనారిటీ వడ్డీ తగిన విధంగా రిఫ్లెక్ట్ చేయబడినది మరియు మైనారిటీ ఇంట్రెస్ట్ తగ్గించిన తరువాత నికర లాభంపై ఇపిఎస్ లెక్కించబడినది.

బోర్డు తరపున మరియు కొరకు
for TechNVision Ventures Limited
సం/-
గీతాంజలి తూప్రాన్
పూర్తికాలిక డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01498741

తేది: 14-02-2024
ప్రదేశం: సికింద్రాబాద్



గూడెం బీఆర్ఎస్‌కు భారీ షాక్

- పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, నాయకులు కాంగ్రెస్ గూటికి..
- భట్టి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పలువురు మున్సిపల్ కౌన్సిలర్స్, మహిళా కౌన్సిలర్స్ భర్తలు, నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, నాయకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాం దాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు గత అసెంబ్లీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. ఆ పార్టీ గెలుపునకు పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రావడం, స్థానికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఓటమి పాలుకావడంతో వారు తిరిగి గతంలో పనిచేసిన కాంగ్రెస్ గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మృతి

నవతెలంగాణ-హయత్‌నగర్


(ఫైల్)

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రాణం కోల్పోయారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన మహమ్మద్ సాదిక్ అలీ(40) చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి అతను పని ముగించుకుని నారాయణగూడ ఎక్సైజ్ ఎస్ఐ ఖాజావలీ మొయినుద్దీన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్బీనగర్ నుంచి మలక్‌పేట్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా కారు రాంగ్ రూట్‌లో వచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో సాదిక్ అలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఖాజావలీ మొయినుద్దీన్ ఎల్బీనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారు నడిపిన అరవింద్ అనే వ్యక్తికి సైతం తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- బాధ్యులైన పోలీసు అధికారులను మండలికి పిలవాలి
- బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండలో బహిరంగ సభ సందర్భంగా తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణిస్తున్న బస్సుపై ఎన్ఎస్‌యూఐకి చెందిన వారు కోడి గుడ్లు, రాళ్లతో దాడి చేయడాన్ని బీఆర్ఎస్ సభ్యులు తాతా మధు ఖండించారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బుధవారం శాసనమండలిలో ఆయన ఈ అంశంపై పిటిషన్ ఇచ్చారు. ఈ ఘటనలో తమ పార్టీ ప్రజాప్రతినిధులు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. నల్లగొండలో పది, పదిహేను నిమిషాల వరకు ఏం జరుగుతుందో అర్థం కాలేదన్నారు. శాంతిభద్రతలను కాపాడ్డంలో అక్కడున్న పోలీసు అధికారులు విఫలమయ్యారని అన్నారు. అల్లరి మూకలను అరికట్టలేదని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగిందన్నారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసు అధికారులను శాసనమండలికి పిలిచి మందలించాలని కోరారు. ఇది బీఆర్ఎస్ సభ్యులపై దాడి కాదనీ, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు.

ప్రివిలేజ్ కమిటీకి అప్పగించాం : గుత్తా

నల్లగొండలో సభకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దాడి జరిగిన ఘటనపై తనకు ఫిర్యాదు అందిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. ఆ అంశాన్ని ప్రివిలేజ్ కమిటీకి అప్పగించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు దీన్ని పరిశీలించాలని కోరారు.

సోడియన్ ఎనర్జీ నుంచి సోడియం అయాన్ బ్యాటరీలు



హైదరాబాద్ : దేశంలో తొలిసారి శక్తివంతమైన సోడియం అయాన్ బ్యాటరీలను అందుబాటులోకి తెచ్చామని సోడియన్ ఎనర్జీ కో ఫౌండర్ బాల పాచాయప్ప తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో యూపీఎస్, స్టార్టర్ బ్యాటరీ, బ్యాటరీ ప్యాక్ వంటి సోడియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లీథియం అయాన్ బ్యాటరీలతో పోల్చితే.. తక్కువ ధరకే లభించడంతో పాటు మరింత కాలం మన్నికను కలిగి ఉన్నాయని తెలిపారు. భద్రత, నాణ్యత, వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. తమ స్వయం సాంకేతికతతో సోడియం అయాన్ బ్యాటరీలను అభివృద్ధి చేశామన్నారు. 2026 నాటికి విద్యుత్ నిల్వల అవసరం ఐదు రెట్లు పెరుగనుందని బాల అంచనా వేశారు. పర్యావరణానికి మేలు చేసేలా ఈ బ్యాటరీలు రీసైక్లింగ్‌కు అనుకూలంగా ఉంటాయన్నారు.

16 నుంచి అగ్రిటెక్ సౌత్ సదస్సు

హైదరాబాద్ : వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఈ నెల 16 నుంచి అగ్రి టెక్ సౌత్ 2024 సదస్సు నాలుగో ఎడిషన్‌ను నిర్వహిస్తోన్నట్టు ప్రకటించింది. మూడు రోజుల పాటు జరిగే ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ రంగంలో సుస్థిరాభివృద్ధిని సాధించాలని నిర్దేశించుకుంది. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అగ్రి టెక్ సౌత్ 2024 కోర్ కమిటీ సభ్యులు సి శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రావు, అశోక్ రెడ్డి, అనీల్ కుమార్, షేక్ సమీద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తున్న ఈ కార్యక్రమం ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో జరగనుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, తాజా సాంకేతిక పురోగతిని ఏకీకృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.





నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈనెల జరగనున్న 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. 16న ఇందిరాపార్క్ వద్ద జరగనున్న మహాధర్నాలో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్న వాగ్దానం ఏమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేసిన పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, నిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహులు, జాయింట్ సెక్రటరీ వెంకటేష్, నిమ్స్ సీఐటీయూ, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కంపచెట్లలో పసికందు లభ్యం

సూర్యాపేట ఏరియాస్పత్రిలో చికిత్స

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని సుల్తాన్‌పూర్‌తండాలో గుర్తు తెలియని వ్యక్తులు పసికందును కండ్లు తెరవకముందే కంపచెట్ల మధ్య వదిలేశారు. పసికందు ఏడుపు విని స్థానికులు గుర్తించి అంగన్వాడి టీచర్ ఉమా, ఆశావర్కర్ శాంతికి తెలియజేశారు. వారు ఐసీడీఎస్ అధికారులకు విషయం చెప్పగా.. జిల్లా వెల్ఫేర్ అధికారి సాయి, హెల్ప్‌లైన్ అధికారి వంశీ వచ్చి పసికందును సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి చికిత్స అందించారు. ఈ ఘటనపై సీడీపీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కంప చెట్లలో వదిలేయడం వల్ల పసికందుకు ముండ్లు కుచ్చుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారన్నారు.

గ్రామీణ బంద్‌కు సన్నద్ధమవుతున్న కార్మిక వర్గం



- ర్యాలీలు, సన్నాహక సమావేశాలు
- 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్

నవతెలంగాణ- విలేకరులు

ఈనెల 16న జరగనున్న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌కు కార్మికులు, కర్షకులు, ప్రజలు సన్నద్ధమ వుతున్నారు. బుధవారం జిల్లా, మండ ల కేంద్రాల్లో సమ్మె సన్నాహకంగా ర్యాలీలు, సమావేశాలు జరిగాయి. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ.. గత తెలంగాణ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం చేసిం దని ఆరోపించారు. అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి కార్మికుల కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలాగే, కేంద్రంలోని ప్రజా, కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా 16న జరగనున్న సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, ఐఎఫ్‌టీయూ సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సమ్మె వివరా లు వెల్లడించారు. ఉప్పల్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఢిల్లీలో రైతులపై జరిగిన దాడిని ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యం లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. టేకులపల్లిలో ఎస్‌కే ఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాల యం ఎదుట నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు.

సబ్ స్టేషన్‌లో ఆపరేటర్ దారుణ హత్య భూతగాదాలపై అనుమానం

- ఘటనాస్థలాన్ని సందర్శించిన మెదక్ డీఎస్పీ ఫణిందర్, సీఐ కేశవులు



నవతెలంగాణ- కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఆపరేటర్ మంగళవారం రాత్రి హత్యకు గురయ్యాడు. వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన తట్కురి నరేష్(35) సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తలపై, మెడపై పదునైన ఆయుధాలతో దాడి చేయడంతో నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ ఉపకేంద్రం గ్రామాలకు దూరంగా ఉండటంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉప్పు లింగాపూర్ గ్రామంలో నరేష్‌కు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నట్టు తెలిసింది. ఆ తగాదాల కారణంగానే నరేష్‌ను ఎవరైనా చంపి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ రమేష్ అటువైపుగా వెళ్తూ సబ్ స్టేషన్‌లో ఎవరు కనిపించకపోవడంతో లోపలికెళ్లాడు. నరేష్ రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు. వెంటనే ఈ విషయాన్ని కొల్చారం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసు జాగిలాలను తెప్పించి ఘటనస్థలాన్ని పరిశీలించగా.. జాగిలం కొంగోడు వైపు కొద్ది దూరం వెళ్లి ఆగిపోయింది. సంఘటన స్థలాన్ని మెదక్ డీఎస్పీ ఫణిందర్, మెదక్ రూరల్ సీఐ కేశవులు, కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ పరిశీలించారు. సీఐ కేశవులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీపీఎల్ మహిళలకే ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- మండలిలో ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) కింద ఉన్న మహిళలకే ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి చెప్పారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పన్ను కట్టే స్థోమత ఉన్న వారికి ఉచిత ప్రయాణాన్ని ఎందుకు వర్తింపచేస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇస్తున్నట్టుగా బీపీఎల్ కింద ఉన్న మహిళలకు బస్సుపాస్ ఇవ్వాలని సూచించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని సోలార్ పవర్ అందిస్తే శాశ్వత పరిష్కారమవుతుందని కోరారు. మండలానికో అంతర్జాతీయ పాఠశాల కాకుండా రెండు, మూడు ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. మండలాల్లోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. 317 జీవో అశాస్త్రీయమనీ, స్థానికత ఆధారంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తేవాలని సూచించారు.

స్పౌజ్, నాన్ స్పౌజ్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఖాళీలు లేకుంటే సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించాలని కోరారు. సాగు భూములకే రైతుబంధు వర్తింపచేస్తామన్నారనీ, వాటిని ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కౌలు రైతులకు భూయజమాని ఒప్పంద పత్రం ఇస్తారా?అని అడిగారు. అలాంటప్పుడు వారిని ఎలా గుర్తిస్తారని అన్నారు. విద్యాభివృద్ధికి ఈ బడ్జెట్ కేటాయింపులు సరిపోవని చెప్పారు. ఏడేండ్లుగా డీఎస్సీ లేదనీ, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.40 వేల కోట్లు పెండింగ్ బిల్లులున్నాయనీ, ఆరు పథకాల అమలుకు రూ.53 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. ఆ నిధులను ఎలా సర్దుబాటు చేస్తారని ప్రశ్నించారు.

విద్యావ్యవస్థను నాశనం చేసిన బీఆర్ఎస్ : బల్మూరి వెంకట్

విద్యావ్యవస్థను పదేండ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ సభ్యుడు బల్మూరి వెంకట్ విమర్శించారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌ను గాలికొదిలేశారని చెప్పారు. తద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. విద్యారంగానికి రూ.21,389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.500 కోట్లు, వర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు కేటాయించిందని చెప్పారు.

బీజేపీ ఎల్పీ నేతగా మహేశ్వర్‌రెడ్డి

- డిప్యూటీలుగా శంకర్, వెంకటరమణారెడ్డి
- మండలి పక్షనేతగా బీవీఎన్.రెడ్డి
- అధికారికంగా ప్రకటించిన కిషన్‌రెడ్డి, స్పీకర్, చైర్మెన్‌కు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తర్జనభర్జనల మధ్య ఎట్టకేలకు శాసనసభలో బీజేపీ పక్ష నేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ఆ పార్టీ నియమిం చింది. శాసన మండలి పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డిని ప్రకటించింది. ఈ మేర కు బుధవారం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఉత్తర్వు లు జారీ చేశారు. నియామకాలకు సంబంధించి స్పీకర్‌కు, మండలి చైర్మెన్‌కు లేఖలు పంపారు. శాసనసభలో బీజేపీ ఎల్పీ నేతలుగా పాయల్ శంకర్, కె. వెంకట రమణారెడ్డిని ఎంపిక చేశారు. బీజేపీ ఎల్పీ కార్యదర్శిగా రామారావు పటేల్‌ను, చీఫ్ విప్‌గా పాల్వాయి హరీశ్‌బాబును, విప్‌గా ధన్‌పాల్ సత్య నారాయణ గుప్తా, కోశాధికారిగా పి. రాకేశ్‌రెడ్డిని ప్రకటించింది.

నిర్మల్ నుంచి గెలుపొందిన మహేశ్వర్‌రెడ్డి గతంలో పీఆర్పీ నుంచి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. ఆయా పదవులు పొందిన వారంతా తొలిసారి సభకు ఎన్నికయ్యారు. అసెంబ్లీలో బీజేపీకి ఎనిమిది మంది సభ్యులుండగా సీనియర్ శాసన సభ్యు లు రాజాసింగ్ తప్ప మిగతా వారంద రికీ ఏదో ఒక పదవిని కట్టబెట్టడం గమనార్హం. రాజాసింగ్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ప్రకటించకపోవడంపై ఆయన అసంతృప్తితో ఉన్నట్టు తెలిసింది. మండలిలో బీజేపీ పక్ష నేతగా ఏవీఎన్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఈయన హైదరాబాద్- రంగారెడ్డి- మహబూ బ్‌నగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గెలిచిన విషయం విదితమే.

రేణుకకు కలిసొచ్చిన సీనియార్టీ..సిన్సియార్టీ

రాజ్యసభకు ఎంపిక

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్రంలో రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి పేరు ఖరారైంది. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్‌ను తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా ఏఐసీసీ బుధవారం ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి వద్దిరాజు రవిచంద్రకు మరోసారి అవకాశం దక్కింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 స్థానాలకు గాను 16 సీట్లను దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రచిస్తోంది. దీనిలో ఖమ్మం కీలకమైన సీటు కావడంతో ఇక్కడున్న సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభకు రేణుకాచౌదరిని అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ వద్దిరాజును ఎంపిక చేసి ఉండొచ్చని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీలో రేణుకాచౌదరితో పాటు రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం పలువురు సీనియర్లు పోటీ పడ్డారు. ఒక దశలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ సైతం తెలంగాణ నుంచి రాజ్యసభ లేదా లోక్‌సభకు పోటీ చేయాలనే డిమాండ్ ముందుకొచ్చింది. సీనియర్ నేతలు రేణుకాచౌదరి, మాజీ మంత్రులు జానారెడ్డి, చిన్నారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు పేర్లు ప్రముఖంగా వినిపించాయి. కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీతో పాటు పార్టీకి విధేయురాలిగా ఉంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పదికి తొమ్మిది స్థానాలు దక్కేందుకు తోడ్పడిన రేణుకాపై విశ్వాసం ఉంచినట్టు తెలుస్తోంది. రేణుకాచౌదరి గతంలోనే ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగానూ పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. రేణుకా 2012 నుంచి 2018 వరకు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 1999, 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి గెలిచారు. ఆ తర్వాత 2009, 2018 ఎన్నికల్లో ఓడిపోయారు. రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదురైనా రేణుకాచౌదరి మాత్రం 'ఫైర్‌బ్రాండ్'గా తన ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు.

వక్ఫ్ భూములు కాపాడండి : అక్బరుద్దీన్ ఒవైసీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన వక్ఫ్‌భూముల్ని స్వాధీనం చేసుకోవాలని ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. 20 ఏండ్లుగా తాను ఇదే అంశంపై మొత్తుకుంటున్నా, ఒక్క అడుగు కూడా ముందుకు పడట్లేదని చెప్పారు. బుధవారం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం దీనిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిందనీ, అది ఎటుపోయిందో అర్థంకావట్లేదన్నారు. రంజాన్ మాసం దగ్గరకు వస్తున్నా, మశీదులు, మదర్సాలు, ఛిల్లాలు, దర్గాల్లో సౌకర్యాల కల్పన ఇంకా ప్రారంభంకాలేదన్నారు. ప్రభుత్వం తక్షణం నిధులు విడుదల చేసి, ఏర్పాట్లు చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం చెల్లించకపోవడంతో, విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు వారు అంగీకరించట్లేదనీ, దీనివల్ల చదువు పూర్తయినా ఉద్యోగాలు, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వివరించారు. సర్టిఫికెట్లు నిలిపివేయవద్దని ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కళాశాలల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనీ, కులగణన త్వరగా చేపట్టి, జనాభా ప్రాతిపదికగా ఆయా వర్గాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరపాలని విజ్ఞప్తి చేశారు. గతంలోకంటే భిన్నంగా దాదాపు 45 నిముషాలసేపు ఆయన పలు సమస్యలపై శాసనసభలో మాట్లాడటం గమనార్హం. ఇదే అంశంపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రతిపక్షనాయకుడిగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వకుండా ప్రజల్ని మరోసారి మోసం చేసే చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు అర్థంతరంగా సభ నుంచి ఎందుకు వెళ్లిపోయారని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ప్యానెల్ స్పీకర్ రేవూరి ప్రకాష్‌రెడ్డి...వాళ్లను రమ్మని విజ్ఞప్తి చేయగలమే కానీ, తీసుకురాలేం కదా! అని అన్నారు.

సీనియర్ నేత కడియంపై విమర్శలా?

- పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

దళిత నాయకులు, సీనియర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా విమర్శించడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ పార్టీకి చెందిన ఒక సభ్యుడు మాట్లాడుతుంటే 20 సార్లు మైక్ కట్ చేశారనీ, కొత్త సభ్యులు మాట్లాడుతుంటే రెచ్చగొడుతున్నారని వాపోయారు. కేసీఆర్‌ను దూషించి తెలంగాణ భాష అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అండ్ కో రేవంత్ రెడ్డి, తెలంగాణ ముద్ర, తెలంగాణ తల్లి ఇలా అన్నింటినీ మారుస్తున్నారని వాపోయారు.

ఎన్నికల 'ప్రపంచం'

2024లో 50కి పైగా దేశాల్లో ఎలక్షన్స్

- మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఇక్కడే
- భారత్‌లోనూ ఈ ఏడాదే ఓట్ల పండగ
- ఇప్పటికే పాక్ వంటి కొన్ని దేశాల్లో ముగిసిన ప్రక్రియ
- ఎన్నికల నిర్వహణలో భారత్‌తో సహా పలుదేశాల ప్రదర్శన దారుణం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 50కి పైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రపంచం మొత్తం జనాభాలో 45 శాతం ఓట్లు ఈ దేశాల నుంచే ఉండటం గమనార్హం. భారత్‌లోనూ ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్నాయి. పాక్ వంటి కొన్ని దేశాల్లో ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ ముగిసింది. అధికారం ఎవరిదనే విషయంలో తుది ఫలితాల కోసం ఎదురు చూస్తున్నది. అయితే, ఆయా దేశాల్లో ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు సంబంధించి పలు అంతర్జాతీయ సంస్థలు తమ అధ్యయనాల్లో ఆందోళన వెలిబుచ్చాయి. ఇందులో భారత్‌తో సహా పలు దేశాల ప్రదర్శన అంత సానుకూలంగా లేవని వెల్లడైంది. ఈ సంస్థల వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ దేశాల్లో ఎన్నికలు ఎంత స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయో అంచనా వేస్తే, వాటిలో చాలా దేశాల్లో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉందని తెలుస్తున్నది. కొన్ని దేశాల్లో మాత్రమే సానుకూలత ఉండటం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరగటం, అనేక దేశాల్లో ఈ సంవత్సరం ఎన్నికలు జరగటంతో.. 2024 చరిత్రలో అత్యధికంగా పోల్ అయిన ఓట్లను చూడవచ్చని అంచనాలు సూచిస్తున్నాయి.

ఈ ఎన్నికలలో ఎక్కువ భాగం ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో కేంద్రీకృతమై ఉన్నాయి. ఆఫ్రికా, దక్షిణ అమెరికా నుంచి కొన్ని దేశాలు కూడా ఈ సంవత్సరం ఇప్పటికే తమ దేశ నాయకులను ఎన్నుకున్నాయి. ఐరోపాలోని యూరోపియన్ పార్లమెంట్‌కు మాత్రమే ఓటు వేస్తున్న, తమ దేశ ప్రభుత్వాన్ని ఎన్నుకోని దేశాలు ఎన్నికల మూడ్‌లో ఉన్నాయి.

ఆఫ్రికాలోని ద్వీపసమూహ దేశమైన కొమొరోస్ 2022 సూచికలో అత్యంత దారుణంగా ఉన్నది. వార్తా నివేదికల ప్రకారం.. ప్రెసిడెంట్ అజాలి అసోమాని జనవరిలో నాలుగోసారి తిరిగి ఎన్నికయ్యారు. ఈ పోల్‌ను ప్రతిపక్షాలు 'మోసపూరితం'గా అభివర్ణించాయి. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించటంతో ఓటింగ్ శాతం చాలా తక్కువగా 16 శాతంగా నమోదైంది.

భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌తో సహా ఉపఖండంలోని దేశాలు ఇండెక్స్‌లో మధ్యస్థంగా లేదా దిగువ భాగంలో ఉన్నాయి. సాధారణ ఎన్నికల అనంతరం పాకిస్థాన్‌లోని రెండు ప్రధాన పార్టీలు ప్రధానమంత్రి ఎవరనే దానిపై పోరాడుతున్నాయి. పోలింగ్ రోజున మొబైల్ ఇంటర్నెట్ షట్ డౌన్ కావటంతో ఫలితాలు ఆలస్యమయ్యాయి.

ఇటీవల, భారత్‌లోని చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థిని విజేతగా ప్రకటించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్రంగా విమర్శించింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్‌లను తారుమారు చేస్తున్నట్టు వీడియోలలో కనిపించింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీనిని "ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం" చేయటంగా అభివర్ణించారు.

రష్యా, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, కంబోడియా, మంగోలియా వంటి తోటి ఆసియా దేశాలు కూడా సూచికలో సాపేక్షంగా తక్కువ స్థానంలో ఉన్నాయి. భారత్ 0.53 స్కోరుతో ఇండెక్స్ మధ్యలో ఉంది. 2012 నుంచి 2022 మధ్య న్యాయమైన ఎన్నికల సూచికలో మార్పు ఇండెక్స్‌లో భారత్ ప్రదర్శన ఆశించినంతగా లేదు. భారత్‌తో పాటు కొమొరోస్, హంగేరి, బంగ్లాదేశ్, పోలాండ్, ఎల్ సాల్వడార్ గత దశాబ్దంలో ఇండెక్స్ అత్యంత క్షీణించిన దేశాలలో ఉన్నాయి. ఉజ్బెకిస్తాన్, రొమేనియా, టోగో దేశాలు గత దశాబ్దంలో ఇండెక్స్‌లో అభివృద్ధిని కనబర్చాయి.

పేటియం తలుపు తట్టిన ఈడీ.!

- మనీలాండరింగ్‌పై విచారణ • ఇన్వెస్టర్ల సొమ్ము ఆవిరి

న్యూఢిల్లీ : పేటియం పేమెంట్ బ్యాంక్‌పై నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో ఆ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలతో ఇప్పటికే తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న పేటియం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తాజాగా ఈడీ విచారణ రిపోర్టులతో బెంబేలెత్తుతోంది. మరోవైపు పేటియం షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురైతున్నాయి. ఆర్‌బీఐ సమాచారం మేరకు ఈడీ రంగంలోకి దిగిందని తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు తోడు విదేశీ నిధుల ఉల్లంఘనలపై ఈడీ దర్యాప్తు చేస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి. నిధుల దారి మళ్లింపు జరిగినట్టు ఆరోపణలు వస్తే ఈడీ దర్యాప్తు చేస్తుందని ఇటీవల కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా పేర్కొన్న విషయం తెలిసిందే.

బుధవారం సెషన్‌లోనూ బీఎస్ఈలో వన్97 కమ్యూనికేషన్స్ షేర్ 10 శాతం పతనమై రూ.342.15 వద్ద ముగిసింది. ఇది జీవిత కాల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. 2023 అక్టోబర్‌లో ఆల్ టైం గరిష్ట స్థాయి రూ.998 వద్ద నమోదయిన విలువతో పోల్చితే బుధవారం నాటికి 65 శాతం పతనమైంది. జనవరి 31 నుంచి ఇప్పటి వరకు 53 శాతం క్షీణించింది. గత నెల 31 నుంచి ఇప్పటి వరకు పది సెషన్లలో పేటియం మార్కెట్ కాపిటలైజేషన్ రూ.26 వేల కోట్లు ఆవిరయ్యింది. అంటే ఆ మొత్తం మదుపర్లు నష్టపోయారు. ఇప్పటికే తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్న పేటియం షేర్ రూ.275కి పడిపోయే అవకాశాలు ఉన్నాయని గ్లోబల్ బ్రోకింగ్ ఏజెన్సీ మాక్వైర్ అంచనా వేయడంతో ఆ సూచీపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. పేటియం పేమెంట్ బ్యాంక్‌పై చర్యలు కొనసాగుతాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల స్పష్టం చేశారు. పేటియంపై ఆర్‌బిఐ నియంత్రణ చర్యల్ని సమీక్షించేది లేదని శనివారం పేర్కొన్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 29 నుంచి పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) డిపాజిట్లు సేకరించకూడదని, రుణాలు జారీ చేయరాదని ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వినియోగదారుల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్టాట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయకూడాదని స్పష్టం చేసింది. ఈ దెబ్బతో పేటియం షేర్లు పాతాలానికి పడిపోతున్నాయి. మరోవైపు పేటియం ఖాతాదారులు సగానికి పైగా జారి పోయారు. ఇతర చెల్లింపు వేదికలను ఆశ్రయిస్తున్నారు.

టాప్ కార్పొరేట్లతో ఎస్‌బీఐ ఎండీ భేటీ



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టర్ (కార్పొరేట్ బ్యాకింగ్, సబ్సీడరీస్) అశ్వినీ కుమార్ తివారీ బుధవారం ఆ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు టాప్ కార్పొరేట్ క్లయింట్లతో భేటీ అయ్యారు. పారిశ్రామిక వర్గాలకు బ్యాంక్ అందిస్తున్న సేవలపై వివరించారు. అనంతరం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా నగరంలోని శంకర గురుకుల్ వేద పాఠశాల (ఎస్ఎస్‌జీవీపీ) చారిటేబుల్ ట్రస్ట్‌కు 41 కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్‌ను ఏర్పాటు చేసుకోవడానికి రూ.18 లక్షల విలువ చేసే చెక్కును ఆ ట్రస్ట్ నిర్వాహకులకు అందజేశారు. శామీర్‌పేట్‌లోని ఆ పాఠశాలలో వేదాలు నేర్చుకునే 150 మంది విద్యార్థులు ఉన్నారని ఆ వర్గాలు తెలిపాయి.

వైద్యారోగ్యశాఖ మంత్రితో టీటీజీడీఏ చర్చలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీటీజీడీఏ) నాయకులు సమస్యలపై రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రితో పాటు కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తూతో చర్చించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో టీటీజీడీఏ అధ్యక్షులు డాక్టర్ అన్వర్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ తిరుపతి రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, కోశాధికారి డాక్టర్ కిరణ్ ప్రకాశ్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, టీటీజీడీఏ క్యాలెండర్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. సమయాన్ని కేటాయించి చర్చించినందుకు నాయకులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు క్రిస్టీనాతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సాధారణ బదిలీలుంటాయనీ, పే ఫిక్సేషన్, కన్వర్షన్ అంశాలను పరిశీలిస్తానని ఆమె హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. మెడికల్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు, కనీస వసతులు, మానవ వనరుల సమస్యలపై అన్ని మెడికల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో కార్యదర్శి గురువారం చర్చించనున్నారని చెప్పారు. ఆర్థిక అంశాలపై మంత్రితో చర్చిస్తానంటూ ఆమె హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్‌డీఎస్‌ఏతో విచారణ

- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ)తో విచారణ జరిపిస్తామని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ 'మీడియాతో చిట్‌చాట్' చేస్తూ కేసీఆర్ అన్ని విషయాల్లో అనుభవజ్ఞుడనీ, ఆయన లాగా తాము కాదన్నారు. అందుకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సలహా అడుగుతున్నామని తెలిపారు. మేడిగడ్డ సంఘటనపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల అంచనాలను అడ్డగోలుగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీతో స్వల్పకాలిక అప్పులు తెచ్చారని గుర్తుచేశారు. గతంలో పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌పై కూడా విచారణ చేయిస్తామని వివరించారు. మేడిగడ్డకు కేసీఆర్ వస్తా అంటే స్వాగతిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ సభలు

- బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంభందించి సీఎం రేవంతరెడ్డి వద్ద ప్రత్యేక కార్యాచరణ ఏమీ లేదని బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గతంలో అప్పటి సీఎం కేసీఆర్ హయాంలో పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించిన పోస్టులకు ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు ఇస్తూ, అదేదో తానే ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. నియామకపత్రాల అందజేత పేరుతో వేదికలపై నుంచి రాజకీయ ప్రసంగాలు చేయడం ఆయన మానుకోవాలని హితవు పలికారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

గవర్నర్ నిర్ణయంపై న్యాయ సమీక్ష చేయవచ్చు

- ఎమ్మెల్సీల కేసులో హైకోర్టులో వాదనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నియమించేందుకు రాజకీయ కారణాలతో తన పేర్లను గవర్నరు తిరస్కరించడం అన్యాయమని దాసోజు శ్రవణ్‌కుమార్, తరఫున హైకోర్టులో వాదనలు జరిగాయి. రాజకీయాలతో సంబంధముందని తిరస్కరించడం సరైనదైతే.. రాజకీయపార్టీనే పెట్టిన ప్రొఫెసర్ కోదండరాంను ఎలా నియమించాలనే నిర్ణయం తీసుకుంటారని దాసోజు న్యాయవాది ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోని మంత్రివర్గం లోతుగా పరిశీలించాకే ఎమ్మెల్సీలుగా నియమించాలని గవర్నర్‌కు సిఫార్సు చేసిందంటూ దాఖలైన పిటిషన్లను బుధవారం చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ జె. అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ కొనసాగించింది. కేసుకు సంబంధించిన వారంతా తమ వాదనలను రాత పూర్వకంగా అందజేయాలని ఆదేశించిన బెంచ్ విచారణను గురువారానికి వాయిదా వేసింది.

సార్వత్రిక సమ్మెకు యూఎస్‌పీసీ మద్దతు

నేడు, రేపు సంఘీభావ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు

- నల్లబ్యాడ్జీలతో విధులకు ఉపాధ్యాయుల హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలనీ, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలనీ, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను, అమ్మకాన్ని నిలిపేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు మధ్యతరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారని బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాల్లేవనీ, ఉద్యోగ భద్రత లేదని తెలిపింది. ఏండ్ల తరబడి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారని పేర్కొంది. గత పదేండ్లలో ఆదాయపన్ను శ్లాబులను సవరించలేదని తెలిపింది. రాయితీ మొత్తాన్ని పెంచలేదని వివరించింది. అన్ని వస్తువులపై జీఎస్టీని వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పొరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలను కల్పించిందని విమర్శించింది. రైతులు, కార్మికుల సమస్యలతోపాటు ఆదాయపన్ను శ్లాబులు సవరించాలనీ, రాయితీ పరిమితిని పెంచాలనీ, సీపీఎస్, పీఎఫ్ఆర్డీఏలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది.

ఎన్ఈపీ-2020ని ఉపసంహరించుకోవాలని కోరింది. సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా గురువారం సాయంత్రం ఉపాధ్యాయులు జిల్లా కేంద్రాల్లో సంఘీభావ ర్యాలీలు నిర్వహించాలనీ, శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. వీలైన చోట్ల రైతులు, కార్మికులు నిర్వహించే ర్యాలీల్లో పాల్గొనాలనీ, సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలపాలని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ కోరింది.

ఉద్యోగాల భర్తీలో మహిళలకు తీరని అన్యాయం

రోస్టర్ పాయింట్లు లేకుండా సమాంతర రిజర్వేషన్ల అమలు

- తక్కువ పోస్టులుంటే 33 శాతం పోస్టులు వచ్చేది కష్టమే
- ప్రభుత్వ నిర్ణయంతో మహిళల్లో ఆందోళన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో మహిళలకు తీరని అన్యాయం జరిగే అవకాశమున్నది. వారికి సమాంతర రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో మహిళలకు ప్రత్యేకంగా రోస్టర్ పాయింట్లను మార్కు చేయకుండా ఓపెన్, రిజర్వుడు కేటగిరీల్లో 33 1/3 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం ఈనెల ఒకటో తేదీన ఉత్తర్వులను జారీ చేసింది. టీఎస్‌పీఎస్సీ సహా రాష్ట్రంలోని వివిధ నియామక బోర్డులు ఈ విధానాన్ని ఉద్యోగాల భర్తీకి వర్తింపజేయాల్సి ఉంటుంది. దీంతో మహిళా నిరుద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రభుత్వ సర్వీసు నిబంధనల ప్రకారం మహిళలకు ఉద్యోగాల్లో 33 1/3 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి. అందుకనుగుణంగానే సమాంతర రిజర్వేషన్లను వర్తింపచేయాలి. కానీ అందుకు భిన్నంగా రోస్టర్ పాయింట్లను మార్కు చేయకుండానే మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న నిర్ణయంతో వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదమున్నది. ఓపెన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీల్లో రాజ్యాంగ నిబంధనల ప్రకారం మహిళలకు 33 1/3 శాతం సమాంతర రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉన్నది. కానీ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులతో భవిష్యత్తులో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో మహిళా నిరుద్యోగులు కనీసం పది శాతం కూడా రిజర్వేషన్లు పొందే అవకాశం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఎందుకంటే ఓపెన్‌తోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌కు సంబంధించి ఒక్కో కేటగిరీలో వంద పోస్టులుంటేనే 33 1/3 రిజర్వేషన్లను మహిళలకు అమలు చేయడానికి అవకాశముంటుంది. పది పోస్టులుంటే అందులో ఒక పోస్టు మహిళలకు కేటాయిస్తారు. అంతకంటే తక్కువ పోస్టులుంటే మెరిట్‌లో ఎవరుంటే వారికే ఉద్యోగాలు దక్కుతాయి. అంటే తక్కువ పోస్టులుంటే మహిళలకు ప్రత్యేకంగా కేటాయించే అవకాశం లేదు. అయితే గ్రూప్-1తోపాటు ఇతర నోటిఫికేషన్లను కొత్త రోస్టర్ పద్ధతి ప్రకారం టీఎస్‌పీఎస్సీ, ఇతర బోర్డులు విడుదల చేశాయి. దాని ప్రకారం రోస్టర్ పాయింట్ ఒకటి నుంచి తీసుకోవడం వల్ల మహిళలకు ఎక్కువ పోస్టులు రిజర్వు అయ్యాయి. దీనిపై ఆందోళన వ్యక్తమైంది. అందుకే ఆ నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రాజస్థాన్ పబ్లిక్ సర్వీసెస్‌కు సంబంధించి రాజేష్‌కుమార్ దరియా కేసులో సుప్రీంకోర్టు ప్రకారం మహిళలకు సమాంతర రిజర్వేషన్లను అమలు చేయాలని ఆదేశించింది. అయితే వారికి ఎలాంటి రోస్టర్ పాయింట్‌ను పేర్కొనకూడదని ఆదేశించింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీఎస్‌పీఎస్సీతోపాటు ఇతర బోర్డులు మహిళలకు సమాంతర రిజర్వేషన్లను అమలు చేయనున్నాయి. దీనివల్ల నష్టం కలుగుతుందని పలువురు మహిళా నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాళేశ్వరంపై లేనిపోని ఆరోపణలు

కాంగ్రెస్ నాయకులవి బురద రాజకీయాలు : మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు బురద రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం... వీటన్నింటి సమాహారమని ఆయన తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ వెళ్తుంటే ఎమ్మెల్యేలకు పచ్చని పొలాలను చూపించాల్సిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నాయకులు ఎంత తక్కువ చేసి మాట్లాడినా అది ముమ్మాటికి తెలంగాణకు వరదాయిని అని తెలిపారు. తెలంగాణ ప్రజలకు జీవ ధార. లోయర్ మానేరు నుంచి సూర్యపేట దాకా, నిండిన చెరువులు, పండిన పంటలు, భూమిలో పెరిగిన ఊటలు, మోటారు లేకుండనే ఉబికి వస్తున్న బోర్ల పంపులు ఇవన్నీ కాళేశ్వరం ఫలాలేనని స్పష్టం చేశారు. కూడెల్లి వాగు పొంగిందన్నా, హల్దీ వాగు దుంకిందన్నా, అన్నపూర్ణ రిజర్వాయర్ నిండిందన్నా, రంగనాయక్ సాగర్ నిండిందన్నా, మల్లన్న సాగరం నిండిందన్నా, కొండ పోచమ్మ సాగర్ నిండిందన్నా అది కాళేశ్వరం ప్రసాదించిన ఫలితమే అని హరీశ్ రావు వివరించారు.

కాళేశ్వరం దుష్ప్రచారం చేయడం వల్ల ఎలాంటి లాభం లేదని హరీశ్ రావు స్పష్టం చేశారు. కాళేశ్వరం ఫలాల గురించి చెప్పకుండా దుష్ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. గతంలో ఇటువంటి సంగతి ఈ దేశంలో ఎన్నడూ జరగని తీరుగా చేస్తున్నారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దయచేసి మేడిగడ్డ పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు. విచారణకు తాము సిద్ధంగా ఉన్నామనీ, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సాంకేతిక సమస్య తెలుసుకొని యుద్ధ ప్రాతిపాదికన పనులు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించండి

- హామీలకు, బడ్జెట్‌కు పొంతన లేదు
- బీఆర్ఎస్ సీనియర్ సభ్యులు కడియం
- సీఎం రేవంత్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీ విషయంలో చేసిన రాజకీయం ఇక చాలనీ, తక్షణమే ఆ బ్యారేజీకి మరమ్మతులు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ సీనియర్ సభ్యులు కడియం శ్రీహరి సూచించారు. బుధవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో పొందుపర్చిన సూక్తులు, పదజాలం గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే ఎక్కువ పేజీలు కేటాయించినట్టు ఉందనీ, వచ్చే బడ్జెట్ పుస్తకం సమయంలోనైనా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, బడ్జెట్‌లో కేటాయింపులకు అసలు పొంతనే లేదని విమర్శించారు. అధికారం చేపట్టగానే డిసెంబర్ తొమ్మిదో తేదీన చేస్తామన్న రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. ఈ ఏడాదే నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేస్తామని బడ్జెట్‌లో చెప్పారనీ, 119 నియోజకవర్గాల్లో ఆ ఇండ్లు కట్టాలంటే రూ.24 వేల కోట్ల రూపాయలు అవసరమని చెప్పారు. కానీ, బడ్జెట్‌లో దాని కోసం రూ.7 వేల కోట్లనే ప్రతిపాదించడాన్ని బట్టే ఇండ్లు పూర్తిచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనిపిస్తుందోన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. నిధుల సేకరణపైనా స్పష్టత లేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకతీయ తోరణం, చార్మినార్ రాచరిక చిహ్నాలు అని చెబుతూ రాష్ట్ర చిహ్నాన్ని మార్చటం సరిగాదన్నారు. జాతీయ జెండాలోని అశోక చక్రం ఎక్కడ నుంచి తీసుకున్నారు? మూడుసింహాల చిహ్నం ఎక్కడ నుంచి తీసుకున్నారు? అని ప్రశ్నించారు. ప్రతి మహిళకూ రూ.2,500 ఇస్తామన్నారు కదా దానికి నిధులేవి అని నిలదీశారు.

రాజగోపాల్‌రెడ్డి వర్సెస్ కడియం

కడియం గతంలో రాజయ్య నుంచి ఉపముఖ్యమంత్రి పదవి లాక్కున్నారనీ, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవిని కూడా గుంజుకున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కడియం శ్రీహరి తనపై వ్యక్తిగతంగా మాట్లాడటం వల్లే తాను మాట్లాడానని తెలిపారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది తమ పార్టీ, సీఎం నిర్ణయిస్తారనీ, బీఆర్ఎస్ సభ్యులకు ఎందుకు అని ప్రశ్నించారు. మంత్రి పదవి రాలేదని రెచ్చగొడుతున్నారనీ, కాంగ్రెస్ సభ్యులను ఒక్కొక్కరిని రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని కూల్చేయాలనే కుట్రకు బీఆర్ఎస్ సభ్యులు దిగారని ఆరోపించారు. బీసీ మంత్రిని పట్టుకుని ఏయ్ కూర్చో..ఏయ్ కూర్చో అంటావా? ఇదేం భాష కేటీఆర్ అని ప్రశ్నించారు. ఈ సమయంలో కేటీఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వాడిన పదజాలాన్ని వెంటనే రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళిత నేతపై ఇలా మాట్లాడటం సరిగాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాజీ సీఎం నల్లగొండలోమాట్లాడిన మాటలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏం పీకనీకి పోయారు' అని చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి పట్టిన చీడ పురుగు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీని నాశనం చేసిందే ఆయన అని ఆరోపించారు. రేవంత్ రేవంత్‌రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్‌గా మాట్లాడటం వేరు, సీఎం హెూదాలో మాట్లాడటం వేరన్నారు. రాజగోపాల్ రెడ్డిలా సీఎం మాట్లాడటం సరికాదన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి భాష అభ్యంతరకరంగా ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు శాసనసభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు.

ఉభయ సభలు నేటికి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ శాసన మండలి, శాసన సభలు నేటికి వాయిదా పడ్డాయి. బుధవారం ఐదో రోజు శాసన సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై జరిగిన చర్చలో బీఆర్ఎస్ సీనియర్ సభ్యులు కడియ శ్రీహరి పాల్గొంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వాస్తవ అంచనాలకు విరుద్ధంగా బడ్జెట్ రూపొందించారని ఆరోపించారు. ఈ సందర్భంగా కడియం సర్కార్‌పై చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ జోక్యం చేసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శాసన సభ్యులు వాకౌట్ చేసి మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు చేసిన ప్రయత్నాన్ని మార్షల్స్ అడ్డుకున్నారు. బడ్జెట్‌పై సాయంత్రం ఆరు గంటల వరకు చర్చ కొనసాగిన అనంతరం స్పీకర్ సభను వాయిదా వేసారు. మండలిలో సైతం బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి.

ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శలు చేసుకున్నారు. బడ్జెట్‌పై సాయంత్రం నాలుగు గంటల వరకు చర్చ కొనసాగిన అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు మండలి చైర్మెన్ ప్రకటించారు. కాగా గురువారం ఉభయ సభల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పనున్నారు. అలాగే కుల గణనపై అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశ పెట్టనుంది.

జేఎన్జే హౌసింగ్ సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్

- మార్చి 3న పోలింగ్, కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు మ్యాక్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారి చోళా ఓంప్రకాష్ బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాల్సిందిగా సొసైటీ అడ్‌హాక్ బోర్డు చైర్మెన్ ముంజేటి రామారావు, డైరెక్టర్లు ఎస్.ఎన్.సి.ఎన్. ఆచార్యులు, పామర్తి హేమ సుందర్, వూకంటి శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ అబ్దుల్ సర్వర్ ఈ నెల 10న కోరారు. ఈ వినతిని ఎన్నికల అధికారి అంగీకరించి ఆ మేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. సొసైటీ ఎన్నికలను మార్చి 3న (ఆదివారం) నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించారు. నామినేషన్లను ఈ నెల 24వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిజాంపేట, హైదరాబాద్ సొసైటీ కార్యాలయంలో స్వీకరిస్తారు. 25న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ఉంటుంది.. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. మొత్తం ఐదు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న పోలింగ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. అదే రోజు సాయంత్రం 4.30 తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. అనంతరం కార్యవర్గ ఎన్నిక జరుగుతుంది. 981 మంది సభ్యులతో కూడిన ఓటర్ల జాబితా తనకు ఈ నెల 14న అడ్‌హాక్ బోర్డు అందించిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చోళా ఓంప్రకాష్ తెలిపారు. సభ్యులకు ఏవైనా సందేహాలుంటే 93470 32693 ఫోన్ నంబర్‌లో సంప్రదించి తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.

సమ్మిళిత అభివృద్ధి జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మేడిగడ్డను సందర్శించాననీ, ఆ బ్యారేజి వ్యవహారం గుర్తు చేసుకుంటే చాలా బాధేసిందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో పెరిగిందనీ, కొండలు, గుట్టలు, సముద్రాలలోనూ డ్యాములు తదితర నిర్మాణాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి ఇంత నాసిరకంగా ఎలా నిర్మాణం చేశారో అర్థం కావటం లేదన్నారు. మేడిగడ్డలో తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. కారకులు ఎవరైనా చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. బడ్జెట్ పత్రంలో వివిధ అంశాలను ప్రస్తావించారని వాటిని స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యారంగంలో వృధాను అరికట్టి, సరైన పద్ధతిలో ఖర్చు చేసి, పనిచేస్తే ఫలితాలు బాగా వస్తాయన్నారు. సమాజంలోని ఆర్థిక, సామాజిక అంతరాలను తొలగించే శక్తి విద్యకు మాత్రమే ఉందని బీఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన నిర్వాహణ పట్ల ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలన్నారు. గుడ్ల రేటు, ఇతర సరుకుల ధరలు కూడా పెరిగాయని గుర్తు చేశారు. నిర్వాహకులకు చెల్లించాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. ఆ పథకాన్ని రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో స్వచ్ఛంద సంస్థలకు అప్పగించారనీ, దీంతో సగం మంది పిల్లలు భోజనం చేయటం లేదని తెలిపారు. గెస్ట్ లెక్చరర్ల నియామకాలు, మిగిలిన జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రతి కోర్సును ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించాలన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అభినందనీయమన్నారు. కులగణన చేపట్టాలనీ, దుబారా వ్యయాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావించటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సేద్యం చేసే వారికే రైతుబంధు ఇవ్వటంతోపాటు కౌలు రైతులకు కూడా ఇవ్వాలని చెప్పటాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

ఇచ్చిన హామీలు అమలు చేస్తాం.. : మంత్రి సీతక్క

ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు. దీనిపై ఎలాంటి అనుమానాలు అక్కరలేదన్నారు. విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలా వృధా ఖర్చులు చేయబోమన్నారు.

ప్రజలాశీర్వదీస్తే పదేండ్లు నేనే ముఖ్యమంత్రిని

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబాన్ని శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ సమాజం తిరస్కరించింది. దీంతో ఏంచేయాలో అర్థంకాక కేసీఆర్ నీళ్ల దారి పట్టిండు " అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలను బుధవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమం సాగిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. కేసీఆర్ నీళ్లను తన చీకటి మిత్రుడు జగన్‌కు దారాదత్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి పేరుతో లక్షల కోట్ల అప్పులు చేసి సొంత ఖజానా నింపుకున్నారు. ఇక నియామకాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. యువత ఆత్మబలిదానాలతో ఏర్పడ్డ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి నిరుద్యోగులకు తీరని శోకాన్ని మిగిల్చారు. ఆయన అవినీతి, అక్రమాలు, నియంతృత్వానికి విసిగి పోయిన ప్రజలు శాసన సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఇంటికి పంపించి కాంగ్రెస్‌ను గెలిపించారు. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే 6,956 మంది స్టాఫ్ నర్సులు, 441 మంది సింగరేణి కార్మికులు, నేడు 13,445 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించాం. గురువారం ఇదే స్టేడియంలో ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్లుకు సంబంధించి మరో 2,090కి నియామక పత్రాలను అందజేస్తాం" అని సీఎం వివరించారు. పోలీస్ కానిస్టేబుళ్ల ఎంపికకు 2022 ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ చేయగా, 2023 అక్టోబర్‌లో తుది జాబితా సిద్ధమైందనీ, కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిందన్నారు. గత ప్రభుత్వం న్యాయ వివాదాలు పరిష్కరించడానికి ప్రయత్నించేందుకు గత ప్రభుత్వం చొరవ చూపెట్టక పోవడంతో ఈ నియామక ప్రక్రియ దాదాపు 22 నెలల కొనసాగిందని చెప్పారు. కల్వకుంట్ల కుటుంబంలో కవిత, వినోద్‌రావులు ఓడిపోతే నెల రోజుల్లో ఒకరికి ఎమ్మెల్సీ, మరొకరికి ప్లానింగ్ కమిషన్ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన కేసీఆర్, నిరుద్యోగులకు మాత్రం మొండి చేయి చూపించారని అగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల విషయంలో నిరుద్యోగులకు అన్యాయం చేసిందని వ్యాఖ్యానించారు. ప్రశ్నా పత్రాలను జిరాక్స్ సెంటర్లలో అమ్ముకున్న నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త వారిని నియమించామని అన్నారు. మాపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా ఏడాదిలోగా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. యువత అధైర్యపడకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కేఆర్ఎంబీపై కేసీఆర్, హరీష్ రావులు పెట్టిన సంతకాలే తెలంగాణ ప్రజలకు మరణ శాపనాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేసిదంతా చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరంతో లక్ష ఎకరాలకు కూడా నీరివ్వని పరిస్థితి నెలకొందని అన్నారు. కాళేశ్వరం అవినీతి ఎక్కడ బయట పడుతుందోననే భయంతో మాజీ సీఎం కేఆర్ఎంబీ వివాదాన్ని భుజానెత్తుకున్నారని విమర్శలు గుప్పించారు. మరోసారి సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి లబ్ది పొందేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చాననీ చెప్పకుటున్న కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలెందుకు కామారెడ్డిలో ఓడించారని ప్రశ్నించారు. నల్లగొండ ప్రజలు కడిగుడ్లు, టమాటలతో స్వాగతం పలికినా తీరు మారలేదని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభా పక్ష నేతగా అసెంబ్లీకి రాకుండా బయట ఎందుకు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా మార్చాలనే లక్ష్యంతో తమ సర్కార్ పనిచేస్తున్నదనీ, ఈ యజ్ఞంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు నిబద్ధతతో పని చేయాలని పిలుపు నిచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని తెలిపారు. గత సర్కార్ చేసిన నిర్వాకాలను సరిదిద్దుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం అప్పులు పాలు చేయడం వల్ల బ్యాంకులతో పాటు ఫైనాన్స్ సంస్థలు సైతం రుణాలు ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బానిస భవన్‌గా మారిన ప్రగతి భవన్‌ను తాము ప్రజాభవన్‌గా మార్చామని చెప్పారు.

కోరం లేదు.. మేం వెళ్లిపోతాం : హరీశ్‌రావు

(మొదటిపేజీ తరువాయి)

సభనైనా టైం ప్రకారం నడపండి' అని హరీశ్‌రావు అంటుండగానే అసెంబ్లీలో లాంగ్‌బెల్ మోగింది. 'స్పీకర్‌గారూ..ఇదేంటండీ కోరం లేకుండా సభను ఎలా నిర్వహిస్తారు? మేం సభ నుంచి వెళ్లిపోతాం. కోరం ఉండేలా చూడటంలో మంత్రి విఫలమయ్యారు' అంటూ హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి రెండు నిమిషాల పాటు బయటకు వెళ్లిపోయారు. వాస్తవానికి సభలో ఆ సమయంలో కాంగ్రెస్ సభ్యులు 17 మంది, బీఆర్ఎస్ సభ్యులు ఏడుగురు మొత్తంగా సభలో 24 మంది ఉన్నారు. ఏమైందో ఏమోగానీ రెండు నిమిషాల తర్వాత బీఆర్ఎస్ సభ్యులు లోనికి వచ్చారు. బడ్జెట్‌పై చర్చకు అనుమతిస్తూ మైక్‌ను బీఆర్ఎస్ సీనియర్ సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ..'స్పీకర్‌గారు బెల్‌ను 10:05కి మోగించారు. సభను 10:10కి స్టార్ట్ చేస్తున్నారు. అసెంబ్లీ నిర్వహణ సమయంలోనైనా సభ్యులు సమయపాలన పాటించేలా చూడండి. సభలో కోరం ఉండేలా చూసుకోవాలి. బడ్జెట్‌పై చర్చ జరిగేటప్పుడు ఆర్థిక శాఖ మంత్రి సభలో లేకపోతే రిప్లై ఎవరు ఇస్తారు? సమయపాలన లేదు..కోరం లేదు..మంత్రి లేరు..దీనిని బట్టే ప్రభుత్వానికి సమావేశాల నిర్వహణపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతున్నది ' అంటూ చురకలు అంటించారు.

మాట్లాడుకోదలుచుకోలేకనే వెళ్లిపోయారు : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

'సీనియర్ సభ్యులైన హరీశ్‌రావు అలా మాట్లాడటం సరిగాదు. కోరం కావాల్సినంత ఉంది. నూటికి నూరు శాతం కోరం ఉంది. 1/10 సభ్యులు సభలో ఉండాలి. మేం 18 మందిమి ఉన్నాం. వారూ ఉన్నారు. బడ్జెట్‌పై వారు మాట్లాడ దల్చుకోలేకనే సభ నుంచి వెళ్లిపోయారు. కావాలని బయటకు పోయారు. ఇది సరిగాదు. రేపు పొద్దుటి నుంచే సభలో మా సభ్యుల్లో కనీసం 40 మందినైనా ఉండేలా చూస్తాం' అని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ..'మంత్రి 12 మంది అన్నారు. పది శాతం అంటున్నరు. 14 మందే ఉన్నారు. వారికే క్లారిటీ లేదు. పనికిమాలిన రాజకీయాలు చేయాలనీ, బయటకు పోవాలని మాకేమాత్రం లేదు' అంటూ చురకలు అంటించారు. వెంటనే శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ...'హరీశ్‌రావుకు అన్నీ తెలుసు. సభను బుల్డోజ్ చేయాలని చూస్తున్నారు. ఇది సరిగాదు. కోరం ఉంది. దయచేసి ప్రజల్ని, సభను తప్పుదోవ పట్టించొద్దు' అని కోరారు.

వాస్తవాలను వక్రీకరించారు

- అధికారంలోకి వచ్చేందుకే అమలు హామీలిచ్చిన కాంగ్రెస్
- మహాలక్ష్మి, గృహజ్యోతికే రూ.47,400 కోట్లు అవసరం
- మిగతా గ్యారంటీల అమలు సంగతేంటి? : మధుసూదనాచారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వాస్తవాలను వక్రీకరించి బడ్జెట్‌ను, గవర్నర్ ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని బీఆర్ఎస్ సభ్యుడు మధుసూదనాచారి విమర్శించారు. పదేండ్లలో అభివృద్ధి జరగనట్టు, అంతా అవినీతి జరిగినట్టు బీఆర్ఎస్‌పై నిందారోపణలు చేశారని అన్నారు. బుధవారం శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని తక్కువ చేయడం, జాతీయ నాయకులే దయతో రాష్ట్రాన్ని ఇచ్చినట్టు చెప్పడం సరైంది కాదన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అమలు కాని హామీలను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో పింఛనుదారులను తీసేస్తే 1.39 కోట్ల మంది మహిళలున్నారని చెప్పారు. వారికి నెలకు రూ.2,500 ఇవ్వాలంటే ఏడాదికి రూ.41,700 కోట్లు కావాలన్నారు. 70 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లున్నాయని వివరించారు. వారి కోసం ఏటా రూ.2,100 కోట్లు అవసరమని సూచించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుకు నెలకు రూ.మూడు వేల కోట్లు, ఏడాదికి రూ.3,600 కోట్లు కావాలని అన్నారు. రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు. నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లోనూ ఇది సాధ్యం కాలేదన్నారు. అధికారంలో ఉన్నాం కాబట్టి ఏదైనా మాట్లాడతామంటే ఎలా కుదురుతుందన్నారు. ఈ సమయంలో మంత్రి సీతక్క కల్పించుకుని 2019 ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చిందనీ, ఐదేండ్లలో దాన్ని అమలు చేయలేదని చెప్పారు. ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని గుర్తు చేశారు. అప్పుడే ఆటో కార్మికుల గురించి ప్రస్తావించడం ఎంత వరకు సమంజసమని అన్నారు. నిరుద్యోగులను ఏమైనా చేస్తారా?అని అనడం సరైంది కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పట్ల తాము అభ్యంతరం చెప్పలేదని ఈ సందర్భంగా మధుసూదనాచారి చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్పించుకుని రాష్ట్రంలో పాపాలు, కష్టాలు, బాధలకు గత ప్రభుత్వమే కారణమని అన్నారు. ప్రజలకు ఇన్ని కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చాయా?అని ప్రశ్నించారు.

అధికారంలోకి వచ్చి 65 రోజులు గడిచాయని మధుసూదనాచారి చెప్పారు. ఆరు గ్యారంటీల అమలుకు ఇంకా 35 రోజులే ఉన్నాయని వివరించారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో 4.15 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామన్నారని గుర్తు చేశారు. దానికోసం రూ.7,740 కోట్లు కేటాయించారని చెప్పారు. ఆ నిధులతో సగం ఇండ్లు మంజూరవుతాయని అన్నారు. అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ,ఎస్టీలకు రూ.12 లక్షలు ఇస్తామన్నారని వివరించారు. వారి సంఖ్య ఎంత, నిధుల కేటాయింపు ఎంత చెప్పాలన్నారు. మండలానికో అంతర్జాతీయ పాఠశాల అన్నారనీ, పైలెట్ ప్రాజెక్టు కింద రూ.500 కోట్లు కేటాయించారని చెప్పారు. తనకు తెలిసిన ఓ మిత్రుడు అంతర్జాతీయ పాఠశాల నిర్మిస్తే భూమి కాకుండా నిర్మాణం, వసతులకు రూ.30 కోట్లు ఖర్చయ్యాయని వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందంటూ విమర్శిస్తున్నారనీ, అయితే అప్పులు చేయని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయా?అని ప్రశ్నించారు. అప్పు చేయబోమంటూ కాంగ్రెస్ హామీ ఇవ్వగలదా?అని అడిగారు. పరిపాలన అంటే ఎదుటివారిపై బురదజల్లడం కాదన్నారు. తప్పులుంటే సరిదిద్దాలని సూచించారు.

ప్రభుత్వం.. మా గొంతు నొక్కుతోంది

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అసెంబ్లీమీడియా పాయింటు వద్దకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్ల వద్ద ఎమ్మెల్యేల బైటాయింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం కావాలనే తమ గొంతు నొక్కుతోందని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కూడా మాట్లాడొద్దా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ సభ్యులు బుధవారం వాకౌట్ చేసి మీడియా పాయింట్ వద్దకు వెళ్తుండగా పోలీసులు, మార్షల్స్ అడ్డుకున్నారు. పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టారు. సభ జరుగుతున్న సమయంలో మీడియా పాయింట్ వద్దకు వెళ్లేందుకు అనుమతి లేదనడంతో వాగ్వాదం జరిగింది. దాంతో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశం నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు మాట్లాడ వద్దనే నిబంధన ఏదీ లేదని, ప్రభుత్వం కావాలనే తమ గొంతు నొక్కుతోందని అన్నారు. ఉత్తర్వులు చూపాలంటూ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తూ అక్కడే బైటాయించారు. ఎన్ని రోజులైనా మాట్లాడండి అవకాశం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.. కానీ తమకు సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ వద్ద కూడా మాట్లాడేందుకు అవకాశం లేదా అని ప్రశ్నించారు. ప్రజాపాలనలో నిర్బంధాలుండవని, కంచెలు తొలగిస్తామని మాటలు చెబుతూనే శాసన సభ్యులకు మీడియా పాయింట్ వద్ద మాట్లాడే అవకాశం లేకుండా కంచెలు ఏర్పాటు చేసి, వందలాది మంది పోలీస్‌లు, మార్షల్స్‌తో అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. తాను కూడా శాసన సభ వ్యవహారాల మంత్రిగా పని చేశానని, తనకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సీఎం చెప్పేదొకటి చేసేదొకటని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

అసెంబ్లీలో సీఎం చెప్పలేని భాషలో మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి అనుచిత భాషను ఖండిస్తున్నామన్నారు. రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. రెండు నెలలోనే కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపించిందని, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడిన అనుచిత భాషను వెంటనే రికార్డుల నుంచి తొలగించాలి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. కడియం ఎక్కడా బడ్జెట్‌కు సంబంధం లేని విషయాలు మాట్లాడలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చిన భాష మాట్లాడుతూ దాన్ని తెలంగాణ భాషగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణకు రాజీవ్ గాంధీకి ఏం సంబంధమని, సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.అక్కడ ఇంతకుముందు కేసీఆర్ ప్రతిపాదించిన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్నారు.

వీల్‌చైర్ నాటకాలు మానండి

(మొదటిపేజీ తరువాయి)

సభలో చర్చిద్దామా అధ్యక్షా?.. 'ఏం పీకపోయారు' అంటారా అధ్యక్షా?. మాజీ సీఎంగా పదేండ్లు, కేంద్రంమంత్రిగా, రాష్ట్రమంత్రిగా పనిచేశాననీ, ఉద్యమనేతనని గొప్పలు చెప్పుకుని జబ్బలు చరచుకునే కేసీఆర్.. ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉండి ఏం పీకపోయారు అని అంటారా? ఇప్పటికే ప్రజలు ఆయన పాయింట్ పీకేశారు. అట్లనే మాట్లాడితే ఉన్న అంగి, లాగును కూడా పీకుతం. తెలంగాణ ప్రజలు మొన్న జరిగిన ఎన్నికల్లో పాయింట్ ఊడపీకారు. అది తట్టుకోలేక బొక్కబోర్లపడితే బొక్కలు ఇరిగినయి. ముఖ్యమంత్రిని పట్టుకుని ఏంపీకపోయారు అని అడుగుతారా? నాలుగు కోట్ల మంది ఓట్లేసి గెలిపించిన సీఎం అలా అనటమే సాంప్రదాయమా? మేడిగడ్డ మేడిపండులా కుంగిపోతే మేడిగడ్డలో నీళ్ల నింపడానికి అవకాశం ఉంటదా? గతంలో హరీశ్‌రావు, కేసీఆర్ సాగునీటి పారుదల శాఖ మంత్రులుగా పనిచేశారు కదా? ఇప్పుడు వారికే పెత్తనం ఇస్తాం. వాళ్లనే చేయమనండి. అక్కడ నీళ్లు ఎలా నింపుతారో? మేడిగడ్డ నుంచి అన్నారంలో ఏవిధంగా ఎత్తిపోస్తరో? అన్నారం నుంచి సుందిళ్లలో ఏవిధంగా ఎత్తిపోస్తారో? బాధ్యతను వాళ్లను తీసుకోమనండి. కుంగిపోయి కుప్పకూలిపోయే పరిస్థితి ఉంటే నీళ్లు నింపడానికి ఏమాత్రం అవకాశం లేదు. 94 వేల కోట్ల రూపాయలు వృథాఅయిపోయి, ప్రాజెక్టుకు అక్కరకు రాకుండా పోయింది' అని సీఎం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చకు రావాలని టీఆర్ఎస్ఎల్పీ నేతను అడిగితే పారిపోయి ఫామ్‌హౌజ్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కాళేశర్వంలో జరిగిన అవినీతి బయటపడుతుందనే కారణంతోనే భయపడి సభకు రావడం లేదని విమర్శించారు. కేసీఆర్‌ను తాము చంపుతామంటూ ప్రచారం చేస్తున్నారనీ, చచ్చిన పామును ఎవరైనా చంపుతారా? అని ప్రశ్నించారు. మొన్నటి ఎన్నికలలో ఆ పామును ప్రజలు చేతితో కాకుండా కట్టెతో కొట్టి చంపారని అన్నారు. దాన్ని తట్టుకోలేక సానుభూతి కోసం వీల్‌చైర్, వీధి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. నిజాయితీ ఉంటే మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై చర్చకు రావాలని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం పెట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాళేశ్వరం మీదనే ప్రత్యేక చర్చ అంటారా? సమయం ఇవ్వండి' అని స్పీకర్‌ను కోరారు.

ఆ గ్యారంటీల అమలు సాధ్యమే

ప్రతి పేదవానికి బడ్జెట్ ఫలితాలు అందాలి

- సంపదపై పన్ను విధించాలి
- అసెంబ్లీలో సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనసుంటే మార్గముంటుందనీ, కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీల అమలు సాధ్యమేనని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. బుధవారం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రగతి సాధించిందంటూ ఆ పార్టీ సభ్యులు చేసిన వ్యాఖ్యలను కొట్టిపారేశారు. ఇందు కోసం కడియం కొన్నికొలమానాలను ప్రస్తావించారనీ, అయితే నీటిఅయోగ్ ఇచ్చిన పలు అంశాల్లో రాష్ట్రం వెనుకబడి ఉందన్న విషయాన్ని కూనంనేని గుర్తుచేశారు. అది ధనిక రాష్ట్రమంటే తలసరి ఆదాయం సగటు గణింపు, మిగులు ఆదాయం కాదనీ, బడ్జెట్ ఫలితాలు అందరికి అందితేనే ధనిక రాష్ట్రమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు అప్పు చేస్తుందన్న అంచనాల నేపథ్యంలో మెరుగైన ఆర్థిక నిర్వహణ చేయగలిగితే హామీలన్నింటినీ అమలు చేయవచ్చని సూచించారు. హైదరాబాద్ లో వేలాది ఎకరాల దేవాదాయ, భూదాన, వక్ఫ్ భూములతో పాటు చెరువుల కింద భూములు కూడా ఆక్రమణలో ఉన్నాయని తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రైతుబంధు సాయాన్ని 10 ఎకరాలకు అటు, ఇటుగా పరిమితం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇందు కోసం ప్రజా ప్రతినిధుల అభిప్రాయం తీసుకోవాలని కూనంనేని సూచించారు.

వారికి నేరుగా జీతాలివ్వండి

ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా జీతాలు చెల్లిస్తున్నట్టుగానే రాష్ట్రంలోనూ చెల్లించాలని కూనంనేని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు.ఆయా క్యాడర్ల వారీగా ప్రభుత్వం ఇస్తున్న దాంట్లో ఏజెన్సీలు కోత విధించి ఉద్యోగులకు తక్కువగా ఇచ్చి దోపిడీ చేస్తున్నాయని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత బెనిఫిట్స్ అందుతున్నట్టుగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, అసంఘటిత కార్మికులకు వర్తించేలా బీమా కంపెనీల సాయంతో చర్యలు చేపట్టాలని కోరారు. కొన్ని దేశాల్లో విధిస్తున్నట్టుగా మన రాష్ట్రంలో సంపన్నులకు పన్ను విధించాలని కోరారు.తెలంగాణ ఉద్యమం, బీఆర్ఎస్ పాలనలో బనాయించిన కేసులను ఎత్తివేయాలన్నారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. శెట్టిబలిజ తదితర 26 కులాలను బీసీల్లో చేరుస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా చూడాలనీ, ధరణి బందాల నుంచి తొందరగా బాధితులను విముక్తులను చేయాలన్నారు. కాళేశ్వరం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వరంగల్‌ను దత్తత తీసుకోవాలి: నాయిని రాజేందర్ రెడ్డి

కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాను బీఆర్ఎస్ చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. దాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కేజీబీవీలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం హామీల్లో భాగంగా కేంద్రం ఇచ్చిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ధన్యవాదాలు తెలిపారు.

కునారిల్లిన వైద్యారోగ్య వ్యవస్థ : డాక్టర్ వంశీకృష్ణ

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో వైద్యారోగ్య వ్యవస్థ కునారిల్లిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ వైద్యమంటూ కనీస వైద్యాన్ని కూడా అందివ్వలేదని విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలు మెడికల్ కాలేజీల వరకు అన్నింటిని పూర్తి స్థాయి సిబ్బంది లేకుండానే కొనసాగించారని తెలిపారు. ఆస్పత్రుల్లో స్టాఫ్ నర్సులు, అదే విధంగా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కోరారు. శాసనసభలో ఆయన పార్టీల నుంచి 15 మంది సభ్యులు డాక్టర్లే ఉన్నారనీ, వీరిలో ఏడుగురు ఉస్మానియా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులని తెలిపారు. వైద్యారోగ్య రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో వారి సూచనలు, సలహాలను స్వీకరించాలని కోరారు. బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పి.హరీశ్ బాబు మాట్లాడుతూ ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణంలో హెరిటేజ్ సమస్యకోర్టు సమస్యలుంటే మిగిలిన ఖాళీ స్థలాన్ని పరిశీలించాలని సూచించారు.

ఎనుమాములకు భారీగా మిర్చి

- వరంగల్ మార్కెట్‌లో దేశీరకం మిర్చి క్వింటా రూ.39వేలు



నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో బుధవారం మిర్చి(ఎర్ర బంగారం) పోటెత్తింది. యార్డుకు సుమారు 50వేలకు పైగా మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చాయి. ఈ సీజన్ ప్రారంభం నుంచి ఇంత పెద్దఎత్తున మిర్చి రావడం ఇదే తొలిసారి కావడంతో వ్యాపారులు, కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. దేశీ రకం మిర్చికి గరిష్టంగా క్వింటా ధర రూ.39వేలు పలుకగా, తేజ రకం రూ.21వేలు, వండర్ హాట్ రూ.22వేలు, యూఎస్341 రూ.20,500, దీపిక రకం మిర్చి క్వింటాకు రూ.22,500 ధర పలికింది. శుక్రవారం దేశవ్యాప్త సమ్మె ఉండటం.. శని, ఆదివారాలు మార్కెట్ యార్డు బంద్ ఉండటం, మేడారం జాతర దగ్గర పడటంతో రైతులు పెద్దఎత్తున తమ పంట ఉత్పత్తులను అమ్మడానికి మార్కెట్‌కు తీసుకొస్తున్నారు.

రాజ్యసభకు సోనియా

(మొదటిపేజీ తరువాయి)

(పీసీసీ) సోనియా గాంధీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ లు హాజరయ్యారు.

తెలంగాణ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కు చోటు

తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్నాటక నుంచి మొత్తం ఆరుగురు పేర్లను అధిష్టానం ప్రకటించింది. తెలంగాణ నుంచి పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి, యువ నేత అనిల్ కుమార్ యాదవ్ లకు పార్టీ అవకాశం కల్పించింది. అయితే తెలంగాణ నుంచి మొత్తం మూడు రాజ్యసభ సభ్యుల పదవి కాలం ముగిసింది. అసెంబ్లీలో కాంగ్రెస్ సంఖ్యా బలం బట్టి కేవలం రెండు సీట్లు మాత్రమే ఆ పార్టీ గెలుచుకునే అవకాశం ఉంది. దీంతో అధిష్టానం ఇద్దరి పేర్లను మాత్రమే ప్రకటించింది. ఇక కర్నాటక నుంచి అజయ్ మాకెన్, నసీర్ హుస్సేన్, జి. సి చంద్రశేఖర్ పేర్లను కాంగ్రెస్ వెల్లడించింది. మధ్య ప్రదేశ్ నుంచి అశోక్ సింగ్ పేరును ఖరారు చేసింది.

గుజరాత్ నుంచి పెద్దల సభకు బీజేపీ అధ్యక్షుడు నడ్డా

గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ఏడుగురు అభ్యర్థుల పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇందులో గుజరాత్ నుంచి నలుగురు, మహారాష్ట్ర నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్టు బుధవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో గుజరాత్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, సీనియర్ నేతలు గోవింద్ భాయ్, మయాన్ భాయ్ నాయక్, జశ్వంత్ సిన్హ్ సలామ్ సిన్హ్ పార్మర్ లు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే మహారాష్ట్ర నుంచి మాజీ సీఎం అశోక్ చౌహాన్, మేధా కులకర్ణి, డాక్టర్ అజిత్ గోప్చాడేలు పెద్దల సభకు పోటీ చేయనున్నారు.

ఆ నిర్ణయాలు సరైనవి కావు..

(మొదటిపేజీ తరువాయి)

స్థానాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం బీహార్ జనాభా తమిళనాడు కంటే 1.5 రెట్లు అధికంగా ఉంది. 2026 పునర్విభజన జరిగితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం అనేక ఉత్తరాది రాష్ట్రాల కంటే తక్కువగా ఉంటుంది' అని వివరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన తమిళనాడు వంటి రాష్ట్రాలను బలహీనపరుస్తుందని అన్నారు. 'గత 50 ఏళ్లుగా ప్రజా ప్రయోజనాల కోసం వివిధ సామాజిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేసిన తమిళనాడు వంటి రాష్ట్రాలకు శిక్ష విధించకుండా చూడాలని ఈ సభ కోరుతోంది' అని తీర్మానం పేర్కొంది. ఈ తీర్మానాన్ని పార్టీలకు అతీతంగా హాజరైన సభ్యులంతా ఆమోదించారు.

'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రెండో తీర్మానాన్ని ఆమోదించారు. ఇలాంటి ప్రతిపాదన అమలు చేయడం 'అసాధ్యం' అని తీర్మానంలో పేర్కొన్నారు. స్వేచ్ఛ, నిష్పాక్షికమైన, స్వతంత్ర ఎన్నికలను పేర్కొన్న రాజ్యాంగం ప్రాథమిక సిద్ధాంతాలకు ఈ ప్రతిపాదన విరుద్ధమని విమర్శించారు. జమిలి ఎన్నికలు ఒకవేళ అమలు చేస్తే కేంద్రంలో ప్రభుత్వం పడిపోతే రాష్ట్ర ప్రభుత్వాలన్నింటినీ రద్దు చేస్తారా' అని స్టాలిన్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. అదేవిధంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పతనం చెందితే కేంద్రంలో అధికారంలో ఉన్నవారు తమకు తాముగా దిగిపోతారా? అని ప్రశ్నించారు.

రాజధానిపై వైసీపీ పిల్లి మొగ్గలు

- సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ ఖండన



అమరావతి : రాష్ట్ర రాజధాని విషయంలో వైసీపీ పిల్లిమొగ్గల్ని సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ రాజధానిగా మరికొంతకాలం వుండాలని వైసీపీ అధికార ప్రతినిధి వైవి సుబ్బారెడ్డి ప్రతిపాదించడం, దానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంతపాడటం చూస్తుంటే ఉద్దేశపూర్వకంగానే ప్రజలను గందరగోళానికి గురిచేసేలా ఉందని విమర్శించారు. అంతేకాకుండా తెలంగాణకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టి తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నట్టు అర్థమవుతోందని విమర్శించారు. ఇటువంటి చర్చల్ని ఆపేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్నికలకు ముందు నాగార్జునసాగర్ వద్ద పోలీసులను మోహరించి నాటకమాడినట్టు ఇప్పుడు మరో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. అలాగే అమరావతి రాజధానిగా దారి తప్పించే ప్రయత్నం చేస్తున్నట్టుగా వుందని తెలిపారు. ఈ చర్చ రాష్ట్ర ప్రజలకు ఏమాత్రమూ సమ్మతం కాదన్నారు. హైదరాబాద్‌ను వదిలేసి పదేండ్లయిందని, ఇప్పుడు హైదరాబాద్ రాజధాని అంటూ కొత్త చర్చను లేవదీసి మొత్తం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం సరైందికాదని అన్నారు. అమరావతిని రాజధానిగా అంగీకరించి అభివృద్ధి చేయకపోతే వైసీపీని ప్రజలు క్షమించరని తెలిపారు.

16న సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గాదగోని రవి (ఎంసీపీఐయూ), సిహెచ్ మురహరి (ఎస్‌యూసీఐసీ), జానకి రాములు (ఆరెస్పీ), బి సురేందర్‌రెడ్డి (ఫార్వర్డ్‌బ్లాక్), ఎం రమేష్‌రాజా (సీపీఐఎంఎల్ లిబరేషన్), ప్రసాదన్న (సీపీఐఎంఎల్) సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నగరానికి ఇప్పటికే రైతులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతుల ప్రదర్శన మీద తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నదని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేసిందని తెలిపారు. రైతాంగం కోరుతున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 200 రోజులు పని కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తోందని తెలిపారు. కార్మిక చట్టాలను బలహీనం చేసే నాలుగు రకాల లేబర్ కోడ్‌లను సిద్ధం చేసి కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతను రాజకీయంగా ఎదుర్కోలేక రామాలయం ప్రారంభోత్సవాన్ని ముందుకు తెచ్చి హిందూత్వ రాజకీయాలతో ఓటు బ్యాంకు పెంచుకుని తిరిగి గద్దె నెక్కడానికి సిద్ధమవుతున్నదని విమర్శించారు. ఈ నేపథ్యంలో నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తలపెట్టిన సమ్మెను, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. వామపక్ష శ్రేణులు ఈ ఆందోళనలో క్రియాశీలంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

'పట్టుదలతోనే మంచి ఫలితాలు సాధించాం'



నవతెలంగాణ - చైతన్యపురి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్, ఎస్సై ఫలితాలలో కృషి, పట్టుదలతోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా ఏస్(ఐఏసిఈ) కోచింగ్ సెంటర్ ఉందని ఆ సంస్థ చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. చైతన్యపురిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో 1500 మందికి పైగా, 117 మంది ఎస్సై ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. గ్రూప్ -4 ఫలితాల్లో కూడా ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 16 చైతన్యపురిలోని సాయి గార్డెన్స్‌లో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ డాక్టర్ డి.శ్రీనివాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లోని ఉప్పల్ రామంతపూర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్‌లో బుధవారం నిర్వహించిన వసంత పంచమి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ - తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. సరస్వతీ పూజ సమితి రామంతపూర్ ఆధ్వర్యంలో సరస్వతి మాత జయంతి సందర్భంగా సరస్వతి మాత దగ్గర పెట్టి, పూజ చేసిన పుస్తకాలను 11 మంది స్టూడెంట్స్‌కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రీనివాస్, మంజునాథ గుప్త తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



నిరుపేదలకు జగిని ఫర్నిచర్ చేయూత

నవతెలంగాణ - చైతన్యపురి

నిరుపేదలను చేరదీసి వారికి చేయూతనందిస్తూ జగిని ఫర్నిచర్ నిర్వాహకులు ఆదర్శంగా నిలుస్తున్నారని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవి కుమార్, ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి అన్నారు. ఫిన్ బధిరుల పాఠశాల ఆవరణలో దివ్యాంగులైన మహాలక్ష్మి, శివకుమార్ జంటకు జగిని ఫర్నిచర్ నిర్వాహకులు జగిని శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం ఆదర్శ వివాహం జరిపించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నిరుపేదలకు తనవంతు సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వేద బ్రాహ్మణులతో పూస్తే, మెట్టెలు, పట్టు వస్త్రాలను ఉచితంగా అందించి, దివ్యాంగుల జంటకు అంగరంగా వైభవంగా వివాహం జరిపించామన్నారు. ఇప్పటి వరకూ జగిని ఫర్నీచర్ నేతృత్వంలో 40 జంటలకు వివాహాలను జరిపించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి బాల రాజు గుప్తా, పెద్ది శ్రీనివాస్, జగిని విజయ్, వూర రమేష్, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, పద్మ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్, మేయర్‌ను కలసిన కార్పొరేటర్





నవతెలంగాణ -నాగోల్

జీహెచ్ఎంసీ కమిషనర్ డి.రోనాల్డ్ రోస్, మేయర్ గద్వాల విజయలక్ష్మిలను బుధవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత నాగోల్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోలు డివిజన్‌లో ఆయా కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ రోనాల్డ్ రోస్, మేయర్ విజయలక్ష్మిలు స్పందిస్తూ..సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీజీవో సెంట్రల్ కమిటీ సూచనల మేరకు జలమండలిలో టీజీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీజీవో హైదరాబాద్ జిల్లా సెక్రటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖాదర్ బుధవారం ప్రారంభించారు. ఇందులో జలమండలిలో ఉన్న గెజిటెడ్ ఆఫీసర్లు అందరూ సభ్యత్వం పొందారు. వారందరికీ ఆయన రశీదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు సరస్వతి, చంద్రజ్యోతి, కేదారేశ్వరి, సుగంధిని, టీజీవో జలమండలి శాఖ ఈసీ మెంబర్లు రమేశ్ బాబు, ఉత్తమ్ సింగ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే జ్యూవెలరీ షాపులో చోరీ



నవతెలంగాణ -మలక్‌పేట్

పట్టపగలే అక్బర్‌భాగ్ ఏరియాలోని కిశ్వ జ్యూవెలరీ జ్యూవెల్లరి షాపులో బుధవారం చోరీ జరిగింది. షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం..మధ్యాహ్నం సమయంలో బంగారం కొనుగోలు చేయడానికి ఓ వ్యక్తి వచ్చాడు. కొద్ది సేపటికే మరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నగల రేట్లు అడుగుతుండగా...మూడో వ్యక్తి ఏకంగా కత్తితో లోపలికి వచ్చాడు. వెంటనే యజమాని కొడుకు సజావుర్ రెహ్మాన్ పై దాడి చేశాడు. మిగిలిన ఇద్దరు షాపులో ఉన్న సుమారు రూ.12 లక్షలు ఖరీదు చేసే నగలను మూటకట్టుకున్నారు. కండ్లు మూసి తెరిచే సరికి నగలు పోవడం, యజమాని కొడుకుకి గాయాలు కావడం జరిగింది. ఇదంతా సినిమా తరహాలో జరిగిపోయింది. అందరూ చూస్తూ ఉండగానే దొంగతనం చేసి, ద్విచక్ర వాహనాలపై పారిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని, పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ గ్రామంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో సివైఆర్.కాలనీ అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మన్ దగ్గుల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవాలయం, శివాలయం, దుర్గామాత ఆలయాలపై గోపుర నిర్మాణాలకు వేద పండితులు బుధవారం ప్రత్యేక పూజలు చేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపురాల దాత దేవపూజర లక్ష్మిదంతేష్, దేవాలయ కమిటీ సభ్యులు దేవపూజర లక్ష్మి కల్యాణి, నరేందర్‌రెడ్డి, కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్ రావు, యశశ్వి, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సాయం చేస్తా : ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ -1లో భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం చేసిన భూమి పూజలో పాల్గొన్నారు. ఆయన వెంట దుబ్బాక శేఖర్, పొన్నాల తిరుమల్, కోస్గి శంకర్, కనకరాజ్, నర్సిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వాస్తు మార్బుల్స్ కంపెనీ హమాలీ గేట్ మీటింగ్ బైరాములగూడలో బుధవారం సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ..కార్మిక వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యల పరిష్కారంతో పాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ ఇంటింటికీ ప్రచారం, సంతకాల సేకరణ జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తైనా రైతన్న, కార్మిక, వ్యవసాయ కూలీల, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని మండిపడ్డారు. నిరుద్యోగం 50 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయని వివరించారు. పెట్రోలు ఉత్పత్తులపై పన్నుల వాటాను 243 శాతానికి పెంచారని గుర్తుచేశారు. స్విస్ బ్యాంకుల నుండి నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొచ్చి, పేదవారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటలు నీటి మూటలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చారని మండి పడ్డారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, యాదయ్య, సుధాకర్ రెడ్డి, కృష్ణ, నరసింహ, నాంపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తుర్కయంజల్ చౌరస్తాలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏఐటీయూసీ కార్మిక నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక దోపిడీ తీవ్రమైందని అన్నారు. అందులో భాగంగానే మోడీ కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ఆనంద్ చెక్క యాదగిరి, నరసింహ, కోట్యా నాయక్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హయత్ నగర్



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పారిశ్రామిక కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటోనగర్ పారిశ్రామిక వాడ నుండి ఎల్బీనగర్ సర్కిల్ వరకు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీకి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎన్ పద్మ, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు వీరయ్య, గిరిజన సంఘం నాయకులు గోపీనాయక్, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రమావత్, సక్రు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు క్రిష్ణ, ఐఎఫ్‌టీయూ ఆటో సంఘం నాయకులు లింగం, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల అధ్యక్షులు సోమన్న, ఆటో ట్రాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బీచుపల్లి. శ్రీధర్ రెడ్డి, శంకర్, ఇసుక లోడింగ్ అన్లోడింగ్ నాయకులు నాగరాజు, సురేందర్, అంకన్న, ముత్తయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న కేసీఆర్

కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆనాడు కృష్ణా జలాల వాటా కోసం ట్రెబ్యునల్ మీటింగ్స్ వెళ్లని నాటి కేసీఆర్ సర్కార్..ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారని మండి పడ్డారు. పదేండ్లు ఏం చేశారని, ఫామ్ హౌస్‌లో పడుకున్నారా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టి లక్షన్నర కోట్లు వృథా చేసి...కృష్ణా, గోదావరి జలాల వాటాను ఆంధ్రకు కట్టబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌పై మాయమాటలు చెబితే జనం నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం కేసీఆర్ జిమ్మిక్కులు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులకు మంగళం పాడి రంగారెడ్డి జిల్లాను ఏడారి చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ గల్లీలో, ఢిల్లీలో లేదన్నారు. ఎంపీ ఎన్నికలతో కారు షెడ్డుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసిన మధుసూదన్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

వనస్థలిపురం ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పి.కాశీరెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎల్బీనగర్ సీఐగా బాధ్యతలు నిర్వహించిన కాశీ రెడ్డి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. ఆయన వివాద రహితుడు, మృదుస్వభావి అని కొనియాడారు. ఆయన సేవలు ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్

ఎంపీడీఓగా శ్రీవాణి బాధ్యతలు



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీఓగా శ్రీవాణి బుధవారం బాధ్యతలు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీ నగర్ మండలం ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన మమతబాయి మల్కాజిగిరి జిల్లా, షామీర్ పేటకు బదిలీపై వెళ్కారు. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల అధికారులను విడతల వారీగా బదిలీ చేస్తూ వస్తుంది. ఈ బదిలీల్లో భాగంగా ఎంపీడీఓ లను కూడా బదిలీ చేసింది.

శ్రీరామ్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురంలోని శ్రీరామ్ డిగ్రీ కళాశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ కళాశాల చైర్మన్ దాచేపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఏ పండుగ వేడుకైనా విద్యార్థులకు తెలియజేసే విధంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, సిబ్బంది నాగలత, నాగమణి, రామసుధ, రామశేషు, రవీంద్రన్, నాగేశ్వరరావు, వెంకన్న, శ్వేతా గుప్తా, నవనీత, మానస తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో ఉన్న శ్రీ గణేష్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం స్థానిక కార్పొరేటర్ బండారి మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అంతేకాదు త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయ అంతర్ జిల్లాల

జూనియర్ అథ్లెటిక్స్‌కు బడంగ్‌పేట్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ - బడంగ్‌పేట్

గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలకు బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొరన్ అర్జున్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల16 నుండి 18వ తేదీ వరకు గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ సిటీలోని నవరంగ్‌పురాలోని గుజరాత్ యూనివర్సిటీలో జరగబోయే 19వ జాతీయ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2024 కోసం గత నెల 4న సరూర్ నగర్ అథ్లెటిక్స్ ప్రధాన మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ ద్వారా ఇద్దరు అథ్లెట్లను నేరుగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాఠశాల జిల్లా ఉపాధ్యాయులు స్పోర్ట్స్ కిట్, స్పోర్ట్స్ బ్యాగ్‌ను అందజేసినట్టు తెలిపారు. లస్కర్ నవీన్ కుమార్ (10వ తరగతి)అండర్ -16 బాలుర విభాగం హైజంప్, కేతావత్ ధనలక్ష్మి అండర్ -16 బాలికల విభాగం లాంగ్ జంప్ వీళు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో ముకుంద జ్యువెలరీ షాప్ ప్రారంభం



నవతెలంగాణ - చైతన్యపురి

కొత్తపేటలో ముకుంద జ్యువెలరీ షో రూమ్‌ను బుధవారం కార్పొరేటర్ పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ నరసింహారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటి జ్యువెలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్‌ను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత బంగారం కొంటే..అంత వెండి ఉచితంగా, మేకింగ్ చార్జీ లేకుండా కస్టమర్లకు అందజేయడం జరుగుతుందన్నారు. కేపీహెచ్‌బీ, ఖమ్మం నందు తమ బ్రాంచీలను ప్రారంభించినట్టు తెలిపారు. ఊహించిన దాని కంటే ఎక్కువ సక్సెస్ కావడంతో కొత్తపేటలో కూడా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు.



యువతి అదృశ్యం..పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రేమలో పడి ఓ యువతి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..యాప్రాల్‌కు చెందిన స్వప్న తన భర్త సురేష్ కుమార్, ముగ్గురు కూతుర్లతో యాప్రాల్‌లో ఉంటుంది. గత 6 నెలల నుంచి రెండో కుమార్తె ఎస్తేర్‌రాణి (18) ఇంటర్ మొదటి సంవత్సరం ఒమేగా కళాశాలలో చదువుతున్నది. స్వప్న బుధవారం సాయంత్రం చర్చికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఎస్తేర్ రాణి కనిపించడం లేదు. ఎస్తేర్ రాణి కోసం బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాప్రాల్‌కు చెందిన వినోద్‌తో ప్రేమలో ఉన్నట్టు అనుమానం ఉన్నదని, వినోద్ కూడా వారి ఇంట్లో లేరని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్ కమిషనర్‌కు వీడ్కోలు పలికిన కౌడే మహేష్





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌గా వెళ్తున్న టీఎస్‌వీఎస్ త్రిలేశ్వర్‌రావును బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ కౌడే మహేష్ శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం భువనగిరి మున్సిపల్ నుంచి బదిలీపై మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం

- శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- మహిళా సంరక్షణ, సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని నూతన కమిషనర్‌గా నియమితులైన తరుణ్ జోషి ఐపీఎస్ అన్నారు. బుధవారం ఆయన నేరేడ్‌మెట్‌లోని రాచకొండ సీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ ఇతర అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరితగతిన నేర నిరూపణకు కృషి చేస్తామని చెప్పారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ తదితర అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద తనకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని చెప్పారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ ఎల్బీ నగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ ఎస్బీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎస్‌వోటీ మురళీధర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 జరిగే సమ్మెను సక్సెస్ చేయాలి



నవతెలంగాణ-ఉప్పల్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త చేపట్టే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఉప్పల్ పారిశ్రామిక వాడలో సీఐటీయూ, బీఆర్టీయూ, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు వెంకన్న, ఆంజనేయులు, తిప్పని సంపత్, మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను, రైతు చట్టాలను తెచ్చి కార్మికుల, రైతుల నడ్డి విరిసిందన్నారు. మోడీ ప్రభుత్వానికి ఘోరి కట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, వెంకటేష్, ఆంజనేయులు, వెంకట్రావు, ఏఐటీయూసీ నాయకులు పరమేష్, బీఆర్టీయూ నాయకులు బూరుగు మారుతీరావు, తిప్పని సంపత్ కుమార్, సయ్యద్ అలీ, ఐద్వా మహిళా సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం. వినోద, సీపీఐ(ఎం) ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ఏ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ ఉప్పల్ నాయకులు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్‌లో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,జంగయ్య యాదవ్, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మచ్చ శ్రీకాంత్‌గౌడ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండీ.అలీ, బీసీసెల్ ఆర్గనైజర్ ప్రదీప్, ఎస్సీసెల్ నాయకులు సోమనాథ్, జాయింట్ సెక్రటరీ మధుకుమార్, బీఆర్ఎస్ కార్యకర్తలు గజేందర్‌రావు, నరేందర్, నర్సింహ, శ్రీకాంత్ చారి, మహేష్, అనిత, శిరీష, సౌజన్య వసంత, రూప, అంజమ్మ, మధు, సుగుణ, శభీర్, శంకర్, మూర్తి, యాసిన్, రషీధ్, కిరణ్, రాజు, భగత్, పద్మ, భిక్షపతి, హరీష్, చంద్రయా, రెహమాన్, ముర్తుజా, మరో 150 మంది ఉన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా


కాప్రా డివిజన్ పరిధిలోని బాబా నగర్, హనుమాన్ నగర్ బార్డర్‌లో భూగర్భ డ్రయినేజీ సమస్య పరిష్కారానికి నాచారం కార్పొరేటర్ శాంతి బకెట్ క్లీనింగ్‌ను ఏర్పాటు చేశారు. కొన్నేండ్ల క్రితం వేసిన డ్రయినేజీ పైప్ లైన్లు పూర్తిగా పూడిక నిండడంతో మురుగునీరు రోడ్డు నిలిచింది. అక్కడ తొందర్లోనే మ్యాన్ హెూల్ ఏర్పాటు చేసి పూడిక తొలగించి సమస్య పరిష్కరిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, బాలమణి సుజాత నాయక్, కామేశ్వరి, సుజాత, సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలు విడుదల



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 9,10వ తరగతుల విద్యార్థులకు డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జనవరి 28న నిర్వహించిన సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షా ఫలితాలను సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ కన్వీనర్ డా. జీఎస్‌వీఆర్‌కే చౌదరి, అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వరరావు, కార్యదర్శి కె.రామరాజు ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి బధవారం విడుదల చేశారు. ఈ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 155 విద్యార్థులు అర్హత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకర్ల వివరాలను ఆయన వెల్లడించారు. 9వ తరగతిలో ప్రథమ ర్యాంక్ ఖమ్మం జిల్లాకు చెందిన రెబ్బా ఆదిత్య రమేష్, ద్వితీయ ర్యాంక్ ఖమ్మం జిల్లాకు చెందిన మూడుముంతల విజయ్, తృతీయ ర్యాంక్ రాజమండ్రికి చెందిన ఐ. కశ్యప్ వంశీలు సాధించారు. 10వ తరగతిలో ప్రథమ ర్యాంక్ సూర్యాపేటకు చెందిన షేక్ నెహా, ద్వితీయ ర్యాంక్ రాజమండ్రికి చెందిన ఏ. లోహిత్ కుమార్, తృతీయ ర్యాంక్ ఖమ్మంకు చెందిన కుదురుమల్ల ధాత్రిజ నిలిచారు. ఇవి కాకుండా 9వ తరగతిలో 35 ర్యాంకర్లను, 10వ తరగతి లో 31 ర్యాంకర్లను ప్రకటించారు. ఈ విద్యార్థులకు మార్చి10వ తేదీన నగదు పురస్కారం అందజేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వరరావు తెలిపారు. ప్రథమ బహుమతికి రూ.25వేలు, ద్వితీయ బహుమతికి రూ.15 వేలు, తృతీయ బహుమతికి రూ.10వేలు అందజేయనున్నామని సంస్థ కార్యదర్శి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు లక్ష్మణరాజు, సంయుక్త కార్యదర్శులు సి.చంద్రశేఖరం, కోశాధికారి డా. ఎంపీఎస్ మహేంద్ర, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజక వర్గంలో పలు వివాహ వేడుకలకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ,కాప్రా

బీజేపీ విధానలకు నిరసనగా రేపు దేశవ్యాప్త సమ్మె

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికీ వెళ్ళి క్యాంపెయిన్ చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు జాయింట్ ప్లాట్ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్టియులు, బీఆర్టిఈయూ, టీఎన్టీయూసీ, ఏఐటీయూసీ ఉద్యోగ సంఘాల ఆలిండియా ఫెడరేషన్లు, స్కీమ్ వర్కర్ల ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం) పిలుపు మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా రేపు కార్మిక సమ్మె - గ్రామీణ భారత్ బంద్ చేపట్టనున్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

హేమలత, రేవతి కల్యాణి,
తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ





ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం కాలేదు. పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దు చేయాలి. కనీస వేతనం, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి. ఆశాల పనిభారం తగ్గించాలి. పారితోషికాలు చెల్లించే టప్పుడు షరతులు పెట్టడం సరికాదు. మాకు రూ.3వేలు సరిపోవడం లేదు. ఎన్‌హెచ్ఎం స్కీం కు బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీం, ఆశాలపైకేంద్రం విధానాలు సరికాదు.

కేంద్రం వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె

ఎన్.శ్రీనివాస్, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ)



కేంద్రం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపడుతున్నాం. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచాలి. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పారిశుధ్య పనుల ప్రయివేటీకరణ నిలిపేయాలి. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి.

సమ్మెను జయప్రదం చేయాలి

జి.సునీత, శోభారాణి,
తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు





అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు వంటి సమస్యలను కేంద్రం పరిష్కరించలేదు. డీసీడీఎస్‌కు బడ్జెట్‌ను తగ్గించి నిర్వీర్యం చేస్తున్నది. ఈ సమ్మెలో జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొనాలి.

సమస్యలు పరిష్కారం కావడం లేదు

అశోక్, చంద్రశేఖర్,
సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ





రైతాంగ, కార్మికవర్గ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్రం ప్రయివేటు పరం చేస్తున్నది. కేంద్రం విధానాలు ఉద్యోగుల భద్రతతోపాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి. దేశంలో ఉద్యోగ కల్పన పడిపోయింది. నిరుద్యోగం 50శాతం గరిష్ట స్థాయికి పడిపోయింది. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయి. పేదల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

ఘనంగా ఉమర్‌ఖాన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత లైన్ పటాన్ ఉమర్‌ఖాన్ 66వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం హెలెన్ కెల్లర్స్ కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నడుమ ఆయన కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 1000 మంది బధిర విద్యార్థులు, వారి ఉపాధ్యాయులు, సంస్థ శ్రేయోభిలాషులు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, పాపిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ముగం, వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మధు కుమార్, బధుర్ల పాఠశాల ప్రిన్సిపాల్ సాజిదా ఖాన్ పాల్గొన్నారు. అంతకు ముందు హెలెన్ కెల్లర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ తులసి లక్ష్మీ మాట్లాడుతూ.. హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల అధినేత లైన్ పటాన్ ఉమర్ ఖాన్ పాఠశాలకి అభివృద్ధికి తన ఉద్యోగాన్ని వదిలి డిగ్రీ కాలేజ్‌ను స్థాపించి ఎంతో మందిని ప్రయోజకులు చేశారని తెలిపారు. ఇంకా ముమ్ముందు ఈ కళాశాలను యూనివర్సిటీ స్థాయికి తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపా ధ్యాయులు ఉమర్ ఖాన్‌ను సన్మానిచారు.

దినకరన్ నగర్, తారకరామానగర్ బస్తీల పేదలకు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దినకరన్ నగర్, తారక రామా నగర్ బస్తీల ప్రజలకు రైల్వే అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బస్తీవాసులతో వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ బస్తీలలో గత 30 ఏండ్లుగా నివాసం ఉంటున్న వారికి ఇక్కడి నుంచి వెళ్లాని రైల్వే శాఖ నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఏడో తేదీన రైల్వే అధికారి ఏడీఆర్ఎం గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు.

ఎన్నో ఏండ్లుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందజేసినప్పటికీ, రైల్వే అధికా రులు నోటీసులు ఇవ్వడం సరైనది కాదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అనారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, రావుల అంజయ్య, సురేష్, ఫరీద్, శ్రీకాంత్, అమీర్ పాల్గొన్నారు.

ప్రయివేట్ డిగ్రీ కళాశాలల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రాపర్తి సురేష్ గౌడ్



నవతెలంగాణ-ఉప్పల్

ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్ ఎన్నికైన్నారు. బుధవారం కొత్తపేటలోని శివాని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్, కోశాధికారిగా రమేష్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి రామారావు, పూర్వ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రయివేటు డిగ్రీ కళాశాలలపై ప్రభుత్వం చిన్నచూపు చూడొద్దని పేర్కొన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆఫ్లైన్ క్యాంపస్ ఆపివేయాలని, బీబీఏ, బీసీఏ, బీఎం ఎస్ కోర్సులకు సంబంధించి ఏఐసీటీ నుంచి మినహాయించాలని తీర్మానించారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెం.16 చండీశ్వరీ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.4.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాదన పురం శ్రీనివాస్,తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్, శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన మస్కికర్ శ్రీనివాసమూర్తి (63) గత నెల 28వ తేదీన నిజామాబాద్‌కు వెళుతున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కొంతకాలంగా అతని మతిస్థిమితం సరిగా లేదు. గతంలో ఇంటిలో నుంచి ఇలాగే వెళ్లి 10 రోజుల తర్వాత తిరిగి వచ్చాడు. ఈసారి అలాగే వస్తాడని చూసి ఎంతకూ రాకపోవడంతో ఆయన భార్య బుధవారం జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆల్వాల్‌లో లయోలా అకాడమీలో నేగోటిం 2 కే 24



నవతెలంగాణ-అల్వాల్

పట్టణంలోని లయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాలలోని ఇనిగో హాల్‌లో బుధవారం జరిగిన ఇనాగ్రల్ సెర్మోని ఆఫ్ నేగోటిం 2 కే 24 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ విషయానికి అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా అకాడమీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎం.జోసెఫ్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ లింబాద్రి, డీన్ డాక్టర్ రాచేల్ శాలిని, మేరీ ప్యాట్రిసియ, బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్ , అరుణ్ తేజ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కమిషనర్‌గా తేజ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరే షన్ నూతన కమిషనర్‌గా ఎల్. తేజ్ మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రామలింగం బదిలీ కాగా ఆయన స్థానంలో నూతన కమిషనర్‌గా వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

బోడుప్పల్ కమిషనర్‌గా జి.రామలింగం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా జి.రామలింగం బాధ్యతలు బుధవారం స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వేణుగోపాల్‌రెడ్డి జీహెచ్ఎంసీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. నూతన కమిషనర్‌కు కార్పొరేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

తూంకుంట కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా ఆర్.వెంకట గోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా సేవలందించి బదిలీపై తూంకుంట కమిషనర్‌గా వచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్‌పేట ఎంపీడీవోగా మమతబాయి



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట్ ఎంపీడీవోగా మమతాబాయి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంపీడీవోగా సేవలందించిన మమతాబాయి శామీర్‌పేటకు బదిలీపై వచ్చారు. శామీర్‌పేట ఎంపీడీవోగా సేవలందించిన వాణీ గరుదాస్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనితలాలి నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పూల్వామా అమర జవాన్లకు నివాళి



నవతెలంగాణ-కాప్రా

పూల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీరజవాన్లకు కుషాయిగూడ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, మల్కాజిగిరి అర్బన్ యువమోర్చా అధ్యక్షులు చల్లా ప్రభాకర్, భజరంగ్‌దళ్ మహంకాళి విభాగం కన్వీనర్ సుమంత్, కుషాయిగూడ కన్వీనర్ సాకేత్ అరుణ, కుషాయిగూడ కన్వీనర్ రాగిరి సాకేత్ గౌడ్, సాయిప్రణీత్, వేణు అభియాదవ్, కార్తీక్ తదితరులున్నారు.

'నరాల వరలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రపంచ వ్యాప్తంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన నరాల వరలక్ష్మికి ప్రతిష్టాత్మక 'గౌరవ డాక్టరేట్' ను కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత జితేందర్ సింగ్ శుంటి చేతుల మీదుగా బుధవారం అందజేశారు.వరలక్ష్మి వివిధ కంపెనీలకు సెక్రెటరిటీగా, కేంద్ర ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా, ఇన్సాల్వన్సీ ప్రొఫెషనల్ గా, రిజిస్టర్డ్ వాల్యూర్‌గా సేవలు అందించడంతో పాటు, పలు సంస్థల సహకారంతో విమెన్ ఎంపవర్మెంట్, ఎంట్రప్రెన్యూర్షిప్, స్టార్ట్ అప్ లకు తన వంతు సహాయ సహకారాలు అందించినట్లు ఆమె తెలిపారు. నిరుపేద యువతీ, యువకులకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందిం చేందుకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. తనకు గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీ, సెలక్షన్ కమిటీ, అవార్డు అందించిన జితేందర్ సింగ్ శుంటిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ధూల్ పేట్

16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని గౌలిగూడ, ఉస్మాన్ షాహీ ప్రాంతాలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గోషా మహల్ జోన్ సీఐటీయు కన్వీనర్ కె. జంగయ్య పిలుపు నిచ్చారు. సీఐటీయు జోన్ కమిటీ ఆధ్వర్యం లో సమావేశమై పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న దేశవ్యాప్త సమ్మె అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

'మోటార్ వాహనాల చట్టం-2019ను రద్దు చేయాలి'

- 16న ఆటో, క్యాబ్, లారీ, డీసీఎం వాహనాల బంద్‌ను జయప్రదం చేయండి
- తెలంగాణ రాష్ట్ర మోటర్ ట్రాన్స్ పోర్టు వెహికిల్స్ జేఏసీ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టం-2019, హిట్ అండ్ రన్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర మోటర్ ట్రాన్స్‌పోర్టు వెహికిల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఏఐటీయూసీ), అజయ్‌బాబు సీఐటీయు), వి. మారయ్య (బీఆర్‌టియు), ప్రవీణ్ (ఐఎఫ్‌టియు), ఎం.ఎ.సలీం, మిర్జా రఫత్‌బేగ్, లారీ యజమానుల సంఘం, రాజేందర్ రెడ్డి, క్యాబ్ జేఏసీ నాయకులు సల్లావుద్దీన్, నగేష్, సతీష్, బి.తిరుమలేష్ గౌడ్, దూపం ఆంజనేయులు, బి.రాజుగౌడ్, కిరణ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని గత 10 సంవత్సరాల నుంచి పెరగని ఆటో క్యాబ్ మీటర్ చార్జీలను పెంచాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రవాణా రంగ కార్మికులకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, ఆటోలకు ప్రభుత్వమే ఉచిత ఇన్సూరెన్సను ప్రవేశపెట్టాలని, అక్రమంగా తిరుగుతున్న ఓలా, ఊబర్, రాపిడో టూవిల్లర్‌లను నిషేధించాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉచిత యాప్‌ను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం 16న ఆటో, క్యాబ్, లారీ, రాష్ట్ర వ్యాపితంగా బంద్ చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ బంద్ లో రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సి.హెచ్.జంగయ్య, యం.డి.ఉమర్‌ఖాన్, క్రిష్ణమూర్తి, ఎ.బిక్షపతి యాదవ్, క్రిష్ణయ్య, ఎస్.కె.లతీఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకించాలి

- కార్మిక రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి
- ప్రజా, కార్మిక సంఘాల పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్పోరే ట్ మతతత్వ విధానాలను పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని కార్మిక రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారానికి 16న చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజా కార్మిక స్వతంత్ర సంఘాల ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రాక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు, ఐ ఎఫ్ టీయు సెంట్రింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా, ఎండి మక్బూల్, కె రామప్ప, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, జి పరమేష్, సిహెచ్ శ్రీనివాసులు, ఐఎఫ్‌టీయు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అనురాధ, హనుమేష్, బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామిల్ల ఐలయ్య, సీఐటీయు హైదరాబాద్ సౌత్ సెక్రెటరీ జంగయ్య, హైదరాబాద్ సెక్రెటరీ బి.రాజు, ఏ రాజు, తదిత రులు పాల్గొన్నారు. మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైన కార్మికులు రైతుల సామాన్య ప్రజల సమస్యలు పరిష్కరించక పోగా వాటిని పెంచి పోషించి భారత్ వెలిగిపోయేలా చేసిందన్నారు. కార్మికుల వేతనాలు 20% పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గాలు పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లుగా మార్చి 12 గంటల పని విధానం అమలు చేస్తూ పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలన్నారు. వాటిని పకడ్బందీ గా అమలు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. భవన నిర్మాణంలో వాడే ఇసుక ఇటు క సిమెంట్ స్టీల్ పెయింట్ తదితర ముడి సరుకు ధరలను నియంత్రించాలని కోరారు. అనుభవం లేని కార్మిక మంత్రిని నియమించి రాష్ట్రంలోని 25 లక్షల నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. కార్మిక వ్యతిరేక నియం తృత్వ కార్పొరేట్ మతతత్వ అనుకూల విధానాలను దుందు డుకుగా అమలు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ కు హటావో దేశ్‌కు బచావో నినాదంతో 16న జరిగే గ్రామీణ బంద్‌లో ప్రతి ఒక్క కార్మికుడు స్వచ్ఛం దంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి



- సీఐటీయు నగర నాయకులు జి.విఠల్

నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధాన నశించాలని సీఐటీయు నగర నాయకులు జి.విఠల్ అన్నారు. సీఐటీయు కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జియాగూడ కమేల ఆటో డైవర్స్‌కు కర పత్రాలు పంపిణీ చేసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రజలకు గత పదేళ్లుగా చేసిందేమీ లేదన్నారు. రైతంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భరత్ వెలిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటూ, మాయ మాటలతో మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి రావడం కోసం బీజేపీ కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తుందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, నేటికీ ఉద్యోగ కల్పన కల్పించలేక పోయిందన్నారు. నిరుద్యోగశాతం 50 సంవత్సరాలుగా గరిష్ట స్థాయికి చేరిందని ఆరోపించారు. బీజేపీ ప్రతి పేదవాడి అకౌంట్ లోకి రూ.15 లక్షలు వేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికీ ఏ ఒక్కరి అకౌంట్‌లోకి డబ్బులు వచ్చిన దాఖలాలు లేవన్నారు. అధిక ధరలు పెంచడంలో ముందు ందన్నారు ఏ రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయో ఆ రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గుతున్నాయన్నారు. సామాన్య ప్రజలు ధరలు పెరగుదలతో ఇబ్బంది పెడుతూ బడా పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని, కార్పొరేట్ ప్రభుత్వంలా వ్యవహరిస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ బీజేపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలని ఆటో కార్మికుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కార్వాన్ జోన్ కన్వీనర్ కళ్యాణ్, కో కన్వీనర్ చుక్క నరసింహ, నాయకులు డి యాదయ్య, కమేల ఆటో యూనియన్ కార్యదర్శి ఎస్ మల్లేష్, ఆటో డైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

రిసొనెన్స్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

డీఐఈఓ వడ్డెన్నకు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సీటీబ్యూరో

హిమాయత్ నగర్, ఎస్సార్ నగర్‌లో రిసోనెన్స్ కళాశాల ఎలాంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని డీఐఈఇ వడ్డెన్నకు ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కే.అశోక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయలు ఫీజులు పెట్టి అడ్మిషన్ దందా చేస్తున్నారని, ఇంటర్మీడియట్ బోర్డు ప్రకారం ఎలాంటి ప్రకటనలు చేయవద్దని ఉన్న రిసోనెన్స్ యాజమాన్యం హిమాయత్ నగర్, ఎస్సార్ నగర్ పరిధిలో మెట్రో పిల్లర్లకి 2023-24 అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని ప్రకటనలు చేస్తున్నారన్నారు.. హిమాయత్ నగర్ ఎస్సార్ నగర్‌లో ఉన్నటువంటి కళాశాల బిల్డింగులకి ఎలాంటి పర్మిషన్ లేకుండా ఉన్నాయని, చర్యలు తీసు కోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈసందర్భంగా డీఐఈఓ సానుకూలంగా స్పందిస్తూ హిమా యత్ నగర్, ఎస్సార్ నగర్ కాలేజీలకు నోటీసులు ఇచ్చి మూ సివేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక మంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమన్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

'విదేశీ సంస్కృతి వీడాలి..'

- పుల్వామా వీర జవాన్‌లకు నివాళి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విదేశీ సాంస్కృతి యువత వీడాలని ఏబీవీపీ చార్మినార్ నగర కార్యదర్శి రాహుల్ అన్నారు. కోఠి జిల్లాలోని స్థానిక సిటీ కళాశాల శాఖ ఆధ్వర్యంలో 2019 సంవత్సరంలో జరిగిన పుల్వామా దాడులలో వీర మరణం పొందిన జవాన్‌లను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విదేశీ సాంస్కృతి వీడి, యువత మన సాంస్కృతి నీ ఆచరించాలన్నారు. వాలెంటైన్స్ డే పేరిట అనేక మంది అమ్మాయిలు బలవన్మరణంకు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. అమర వీరులు సిఆర్‌పీఎఫ్ జవాన్‌ల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరిస్తూ అసంఘటిత కార్యక్రమలకు దూరంగా ఉండాలన్నారు. దేశం పట్ల దేశ భక్తి తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, కళాశాల కార్యదర్శి జితేందర్, కళాశాల ఉపాధ్యక్షుడు విగ్నేష్ విద్యార్థి నాయకులు అఖిల్, మధు, మహేష్, విజయ్, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం తగదు..

- దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం: సీఐటీయు



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్యం తగదని సీఐటీయు సౌత్ జిల్లా అధ్యక్షులు ఎం మీన, కార్యదర్శి ఎం శ్రావణ్ కుమార్ లు అన్నారు. సీఐటీయు సౌత్ జిల్లా ఆధ్వర్యంలో మలక్‌పేట్, యాపత్ పుర జోన్ లలోని ఆశ వర్కర్ల యూపీఎస్సీ సెంటర్లలో సమ్మె నోటీసులు మెడికల్ ఆఫీసర్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నా ఆశ వర్కర్లు సమస్యలను పరిస్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశాలకు గతంతో పోలిస్తే పనిగంటలు పని భారం పెరిగిందన్నారు. కానీ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం మాత్రం నేటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయలేదన్నారు. ఉదయం లేచిన దగ్గర్నుండి రాత్రి పడుకునేంత వరకు ఆశలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పనులు చేస్తున్నారన్నారు. డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజుల్లో కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడి కాపులు కాస్తున్నారన్నారు. మరోవైపు నిత్యావ సర వస్తువుల ధరలు అంటుతున్నాయన్నారు. ఈ పరిస్థితు ల్లో కనీస వేతనం రూ.26వేలు ఉంటేనే ఒక కుటుంబం బతికే పరిస్థితి ఉందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆశలకు కేవలం 3 వేలు మాత్రమే చెల్లిస్తున్నదన్నారు. 16న గ్రామీణ భారత్ బంద్‌ను ఆశలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రియ భరతనాట్యం నయనానందకరం



నవతెలంగాణ కల్చరల్

హావ భావాలు పలికించే నేత్రాలు పాదముద్రలలో లాలిత్యం నర్తనంలో చురుకు వెరసి సాయి శ్రియ భరత నాట్యం ప్రేక్షకులకు నయనానంద కలిగించింది. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై నాట్య తరంగ నాట్య సంస్థ నిర్వహణలో ప్రముఖ భారతనాట్య గురువు శుభ ధనంజయ శిష్యురాలు సాయి శ్రియ ఏనుగు భారత నాట్య అరంగ్రేటం జరిగింది. శ్రియ తొలి అంశంగా గణేషస్తుతి ప్రణమామ్యాహంతో ఆరంభించి నర్తకులకు పరీక్ష వంటిదైన అలరిపు జతి స్వరంలో పద కర ముద్రలలో ప్రతిభ కనబరిచారు. దేవి శ్రీదేవి వాగ్దేవి అంశంను రసభరితంగా నర్తించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి రెంటాల చంద్ర శేఖర్ మాట్లాడుతూ శ్రియ నర్తనం భవిష్యత్తు లో గొప్ప కళాకారిణి గాదేశానికి పేరు తెగలరన్నారు. సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం నాట్య గురువు డాక్టర్ ఉషా గాయత్రి డాక్టర్ పీ. రమా దేవి తదితరులు తమ అభినందనలు గురువుకు శిష్యురాలుకు తెలిపారు.

కులగణనకు అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఐక్యం కావాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

కులగణనకు అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఐకమత్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్ బీసీ భవన్ నుంచి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కులగణన చేయాలని, బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, స్కాలర్షిప్‌లు పెంచాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ స్టడీ సర్కిల్ మంజూరు చేయాలని, స్కాలర్షిప్, ఫీజులు బకాయిలు చెల్లించాలని బకాయిలు లేకుండా గ్రీన్ ఛానల్‌లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు.

భాగ్యనగర జీవన తరంగాలులో హృదయ రాగాలు



నవతెలంగాణ-కల్చరల్

భాగ్యనగరం పలు సంస్కృతులు భాషలకు నిలయమని ఆంజనేయులు తన హదయ రాగాలలో భిన్న ప్రజా జీవన తరంగాలు అక్షర రూపంలో తెచ్చారని ప్రముఖ చలన చిత్ర దర్శకుడు బి.నర్సింగ్‌రావు అన్నారు. ఎన్.టీ.ఆర్. స్టేడి యంలో గద్దర్ ప్రాంగణంలో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శనలో రవ్వా శ్రీహరి వేదికపై ప్రముఖ జర్నలిస్ట్ ఆంజనేయులు రచించిన హదయరాగాలు సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా నర్సింగ్ రావు సంపుటిని అవిష్కరించి మాట్లాడారు. గతంలో హైదరా బాద్ చరిత్ర తెలుసుకొనేందుకు సలామ్ హైదరాబాద్ గ్రంథం చదువే వారని నేడు హదయ రాగాలు కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఉస్మాన్ అలీ ఖాన్ పాలన నుంచి ఇప్పటి వరకు హైదరాబాద్ విశేషాలు మారిన రూపురేఖలు ఆంజనేయులు సంపుటిలో పొందుపరిచారనీ వివరించారు. జర్నలిస్ట్ విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయులు జర్నలిస్ట్ ఒత్తిడిలో కూడా రచనలు చేయ టం ఆయనలోని అక్షర ప్రేమకి నిదర్శనమన్నారు. బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ అధ్యక్షత వహిం చిన సభలో మానవ హక్కుల నేత గుర్నాథ్, సామాజిక ఉద్యమ కారులు రియాజ్ పాల్గొనగా బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షుడు కోయ చంద్ర మోహన్ వందన సమర్పణ చేశారు.

సున్నితమైన పదాలతో లోతైన భావాలను పిలుపు పుస్తకంలో కవి వ్యక్తం చేయడం గొప్ప విషయం

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

సున్నితమైన పదాలతో లోతైన భావాలను కవి పిలుపు పుస్తకంలో వ్యక్తం చేశారని కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలోని జరుగుతున్న హైదరా బాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో అమృత రాజ్ రచించిన పిలుపు పుస్తక కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నితమైన పదాలతో లోతైన భావాలను కవి పిలుపు పుస్తకంలో వ్యక్తం చేయడం గొప్ప విషయమన్నారు. ఆయన రచించిన ప్రతి కవిత సామాజిక సృజనతో కూడుకున్నవే అన్నారు. అమృత రాజ్ నిజమైన ప్రజాకవి అని మహిళా పక్షపాతి అని అతను భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలుగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రముఖ రచయిత్రి మెర్సీ మార్గరెట్ మాట్లాడుతూ కవి మనుషుల పట్ల తనకున్న ప్రేమ ఆవేదన ఆక్రోషం తన కవితల్లో చూపించారని మెచ్చుకున్నారు. తనకు కనబడ్డ ప్రతి అన్యాయాన్ని సమాజంలోని అవమానియాలను కవిత్వ రీకరించారని తెలిపారు. పుస్తక రచయిత అమృతరాజు మాట్లాడుతూ ఈ సామ్రాజ్యవాద కాలంలో మనిషిని ఎలా నాశనం చేస్తున్నారో చెప్పడమే లక్ష్యంగా తన కవిత్వాలు ఉంటాయని తెలిపారు.

నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠి బ్యాంక్ స్ట్రీట్ జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ ఎదురుగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ నల్ల పోచమ్మ టెంపుల్ అసోసియేషన్ చైర్మెన్ శ్రీకాంత్, అధ్యక్షుడు విట్టల్, కార్య దర్శి టీ.విజయ్ కుమార్, కోశాధికారి ఆర్ రవీందర్, బి.సత్యం పంతులు, ఎం శ్రీనాథ్, సిహెచ్ బ్రహ్మం, ఆర్ మురళీకృష్ణ, ప్రమోద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రూబీ స్టీవెన్సన్‌కు అవార్డు ప్రదానం



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్సన్ కు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవా ర్డు లభించింది. సమాజ సేవలో ఈ అవార్డు లభించింది. తిరుపతిలో జరిగిన సాహిత్య అకాడమీ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

భార్యను హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

నవతెలంగాణ-ముషీరాబాద్

తన భార్యను అతికిరాతకంగా హత్య చేసిన బాలకృష్ణ అనే వ్యక్తికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం బాగ్‌లింగంపల్లిలోని అచ్చయ్య నగర్‌లో నివాసముండే రజిని, బాలకృష్ణ దంపతులకు 2004 సంవత్సరంలో వివాహం జరిగింది. బాలకృష్ణ వేరే స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని వేరే వివాహం చేసుకోవాలని ఉద్దేశంతో 9వ నెల 27వ తేదీ 2013న అర్ధరాత్రి సమయంలో తన భార్య అయిన రజినినీ కత్తితో మెడపై పొడిచి హత మార్చాడు. ఈ సంఘటనపై చిక్కడపల్లి పోలీసులు అప్పటి ఇన్‌స్పెక్టర్ ఎమ్ రాజు కేసు నమోదు చేసిన చార్జిషీట్ దాఖలు చేయగా నాంపల్లి మూడవ అడిషన్ మెట్రో పాలిటన్ స్పెషల్ జడ్జ్ జే.కవిత వాదోపవాదనలు విన్న తర్వాత నిందితుడు బాలకృష్ణను దోషిగా నిర్ధారించి నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో విద్యార్థుల నృత్యాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ లో విద్యార్థులు తమనృత్యాలతో పుస్తక ప్రేమికులను ఎంతో ఆకట్టుకుంటున్నారు. తమ నృత్యంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్స్‌ను అందించారు. ప్రముఖ సినీ దర్శకుడు నర్సింగ్ రావు, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, సెక్రటరీ ఆర్ వాసు, ఉపాధ్యక్షులు కోయా చంద్ర మోహన్, చొక్కాపు వెంకట రమణ, అనీల తదితరులు.



వసంత పంచమి వేడుకలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు గడ్డం లక్ష్మణ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, చెంగలి సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

సెలవు దినంగా ప్రకటించడం హర్షదాయకం

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్



నవతెలంగాణ-సీటీబ్యూరో

గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితంగానే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించడం యావత్తు తెలంగాణ లంబాడి ప్రజలకు హర్షించదగ్గ విషయమని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ అన్నారు. బంజారా ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బంజారా ప్రజలందరూ సేవా లాల్ మహారాజ్ జయంతిని ప్రతి ఒక్కరు కుటుంబసభ్యులతో పండుగలా జరుపు కోవడం ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను బంజారా ఉద్యోగస్తులు, సేవాలాల్ సేన సైనికులు తమ తమ మండల జిల్లా స్థాయిలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

అంబర్‌పేటలో టీ స్టాల్ నిర్వాహకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-అంబర్‌పేట:



టీ స్టాల్ పెట్టుకొని జీవనం సాగించే ఓ వ్యక్తి అంబర్‌పేట పిఎస్ పరిధిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నాందేడ్ మాలేగావ్‌కు చెందిన దేవిదాస్ సోపాన్ వయస్సు (34) గోల్నాక శాంతినగర్‌లో నివాసము ఉంటూ కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో టీ స్టాల్ నిర్వహిస్తున్నారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతని భార్య పిల్లలతో పాటు ఇటీవల మహారాష్ట్రలోని తన స్వగ్రామానికి వెళ్ళింది. ఈ క్రమంలో ఈ నెల 13న మంగళవారం రాత్రి దేవి దాస్ తన ఇంట్లోని ఫ్యానుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే లాస్య నందితను పరామర్శించిన కేటీఆర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందితను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. బుధవారం అశోక్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి లాస్యనందిత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే లాస్యనందిత త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బంజారాహిల్స్

ఓ మహిళ అదృశ్యమైన ఘటన మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఓవైసీ పుర లక్ష్మీ నిలయంలో నివసిస్తున్న నూరి ఖానా అనే మహిళ మానసిక స్థితి సరిగా లేక అనారోగ్యంతో ఉండి ఈనెల 5న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో ఆమె తమ్ముడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ ఫిర్యాదు చేశాడు. మహిళకు వివాహమై కుమారుడు ఉన్నాడని ,ఇటీవల కాలంలో భర్త క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడని, ఆమె కుమార్తె కూడా అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని, అప్పటినుండి ఆమె అనారోగ్యం సరిగా లేదని తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఇంటి నుండి వెళ్లినప్పుడు బ్లాక్ అండ్ వైట్ బుర్కా, క్రీమ్ కలర్ డ్రెస్ లో వెళ్ళినట్టు, ఆమె ఎత్తు 5"4 ఉంటుందని, వినికిడి లోపం కూడా ఉందని, ఆమె తెలుగు, హిందీ మాట్లాడగలదని ఎవరికైనా ఆచూ కీ తెలిసిన యెడల మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ నెంబర్ 040-27853450, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సెల్ నంబర్ 8712571951, 8712661484 నెంబర్లకు తెలియపరచాలని కోరుతున్నారు.

గుండె జబ్బులపై అవగాహనకు 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ

- 19, 25, 30 ఏండ్లు ఉన్నవారు కూడా గుండెపోటుతో మరణిస్తున్నారు
- ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ దేశాల యువతను జాగృతం చేయ డానికి తన వంతు సహకారంగా గుండె జబ్బులతో బాధపడుతున్న భారతీయులలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో 'ది బ్రౌన్ హార్ట్' డాక్యుమెంటరీ చిత్రీకరిస్తున్నట్టు ఇండో అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఫిజిషియన్ డాక్టర్ నిర్మల్ జోషి తెలిపారు. బుధవారం బంజారాహిల్స్ లోని విరించి ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రఖ్యాత కార్డియాక్ సర్జన్, విరించి హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ ప్రతీక్ భట్నా గర్‌తో కలిసి డాక్టర్ నిర్మల్ జోషి పాల్గొని ప్రసంగించారు.

భారతదేశం ప్రపంచంలోని అత్యుత్తమ వైద్యులను కలిగి ఉందన్నారు. వీరు భారత దేశంతో పాటు యూకే, యూఎస్ఏ, ఆస్ట్రేలియా తదితర దేశాలలో ప్రాక్టీస్ చేస్తున్నారని చెప్పారు. ఎక్కడ పని చేసినా భారతదేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని తెలిపారు. ఇది ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. తాను నిర్మిస్తున్న డాక్యుమెంటరీ పేరు 'ది బ్రౌన్ హార్ట్' అని.. సుమారు 35 నుంచి 40 ఏండ్లు హెల్త్ కేర్‌లో ప్రాక్టీసు చేశానన్నారు.రోగులను జాగ్రత్తగా చూసుకున్నానని తెలిపారు. ఈ సమయంలో రోగిని జాగ్రత్తగా చూసుకున్నప్పుడు,ఒక జీవితాన్ని ప్రభావితం చేయొచ్చన్నారు.డాక్టర్ భట్నాగర్ కూడా ఒక వ్యక్తిని జాగ్రత్తగా చూసుకున్నప్పుడు, ఒకరి జీవితాన్ని ప్రభావితం చేస్తారన్నారు.బ్రౌన్ హార్ట్ అనే కాన్సెప్ట్ అనేక జీవితాలను ఏకకాలంలో ప్రభావితం చేసే చాలా పెద్ద పని దీనిని బ్రౌన్ హార్ట్ అని పిలవడానికి కారణం, భారతీయుల హృదయం ప్రత్యేకమైనదన్నారు.

మనలో చాలా మంది త్వరగా గుండె పోటుకు గురవుతున్నారని చెప్పారు. చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు వచ్చే గుండె పోటులో 50 శాతం 50 ఏండ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికేనన్నారు. భారతీయులలో గుండె జబ్బులు ఇతరులతో పోలిస్తే 2 నుంచి 4 రెట్లు అధికంగా ఉందని 19, 25, 30 ఏండ్లు ఉన్న వారు గుండెపోటుతో ఆకస్మికంగా మరణిస్తున్నారని తెలిపారు. తాము డాక్యుమెంటరీని నిర్మించే పనిలో పడ్డామన్నారు. తరచూ బయటకు వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నామని, ఎవరూ మన మాట వినడం లేదని ప్రపంచం లోని అగ్రశ్రేణి గుండె నిపుణులతో మాట్లాడి చిత్రీకరించే పనిని చేపట్టానని చెప్పారు.

అనంతరం ప్రతీక్ భట్నాగర్ మాట్లాడుతూ బీఐఎంపీ బైపాస్ సర్జరీ విస్తృత ప్రయోజనాలను వివరించారు. ప్రామాణిక కేసులలో ఒక శాతం కంటే తక్కువ రిస్క్‌తో చేసిన ఈ సర్జరీ ఇప్పటికే రోగులలో జీవన నాణ్యత పరిమాణాన్ని ఎలా మెరుగుపరిచిందని చెప్పారు.గుండెకు బైపాస్ సర్జరీ అవసరమయ్యే రోగులందరూ గరిష్ట ప్రయోజనాల కోసం ఈ బైపాస్ సర్జరీ చేయించుకోవాలని సూచించారు. ఈ బైపాస్ సర్జరీ రోగికి దీర్ఘకాల జీవితాన్ని ఇస్తుందన్నారు. ఇది బైపాస్ సర్జరీ లేకుండా చేయబడుతుందన్నారు. ఇందులో గుండెను కత్తిరించడం గానీ,గుండెను ఆపడంగానీ, కృత్రిమ గుండె ఊపిరితిత్తుల యంత్రాన్ని ఉపయోగించడంగానీ జరగదన్నారు. కొట్టుకునే గుండెకు శస్త్రచికిత్స చేస్తామన్నారు. దీంతో స్ట్రోక్, కిడ్నీ దెబ్బతినడం, కాలేయం దెబ్బతినడం వంటి అన్ని ప్రమాద కారకాలను మినహాయించగలుగుతామని డాక్టర్ జోషి ప్రశంసలు పొందిన చిత్ర నిర్మాత అన్నారు.

ఫ్రెంచి ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ వేదుల మాట్లాడుతూ... ఆయన సినిమాలు లండన్‌లోని సత్యజిత్ రే ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహ పలు ఉత్సవాల్లో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. ఈ చిత్రం కోసం ప్రపంచంలోని ప్రముఖ గుండె నిపుణులను ఇంటర్వ్యూ చేసి వారి అభిప్రాయాలను తీసుకుంటున్నారన్నారు. యూఎస్, యూకేలో షూటింగ్ కంప్లీట్ చేసి ఇప్పుడు ఇండియన్ లెగ్ షూట్ చేస్తున్నారన్నారు.

ఆస్పత్రి సీఈఓ మాట్లాడుతూ...ప్రస్తుతం భారతదేశంలో అనేక ఆస్పత్రుల్లో హృద్రోగా సమస్యలతో బాధపడుతున్న వారిలో లేదా మరణిస్తున్న వారిలో అత్యధికంగా మధ్య వయ స్కుల వారే ఉన్నారని వీరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా విరించి ఆస్పత్రి రెండు తెలుగు రాష్ట్ర ప్రజలతోపాటు దేశ ప్రజలకు సేవనందించే కార్యక్రమంలో భాగస్వాములు అవుతుందని తెలిపారు.

నాలాలో బాలుడి మృతదేహం లభ్యం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అదృశ్యమైన బాలుడు నాలాలో శవమై తేలిన విషాద ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గ భవాని నగర్‌లో బాలుడు కార్తీక్ (11) మంగళవారం రాత్రి 8 గంటలకు ఆడుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. అయితే బుధవారం ఉదయం సమీపంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్క్ స్థలంలోని నాలాలో బాలుడు మృతదేహం లభించింది. గమనించిన స్థానికులు జూబ్లీహిల్స్ పోలీసులకు సమాచారం తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. బాలుడి మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రులు ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదు. అయితే పోస్టుమార్టం రిపోర్టు వస్తే కానీ బాలుడిని ఎవరైనా హత్య చేసి నాలాలో వేశారా? లేక ప్రమాదవశాత్తు ఆడుకుంటూ నాలాలో పడిపోయి చనిపోయాడా నిర్ధారించడం జరుగుతుందని, అన్ని విషయాలు కేసు దర్యాప్తులో తెలుస్తాయని జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

రాంగోపాల్‌పేట్‌లో పనులు పూర్తి చేయాలి



- కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్
- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బేగంపేట

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ఎన్నో ఏండ్లుగా పేరుకు పోయిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ బుధవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మురుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కువగా బట్టల బజార్‌కు వచ్చే వారికి మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రాణిగంజ్ మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు.విక్టోరియా రాణిగంజ్‌లో మొదటి అంతస్తు నిర్మించిన మిగిలిన పనులు పూర్తి కాలేదని.. అలాగే అదనపు అంతస్తు నిర్మించడంతో పాటు జిమ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రాణిగంజ్‌లో తెలంగాణ టూరిజం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మల్టీలెవెల్ పార్కింగ్‌ను అక్కడకు తెస్తే వాహనాల పార్కింగ్ సమస్య తీరుతుందని ఆమె చెప్పారు. పాన్‌బజార్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాలుపైన మొదటి అంతస్తు కూడా నిర్మించాలని సూచించారు. శానిటేషన్ వర్కర్లు 40 శాతం తక్కువగా ఉన్నారని వారిని పూర్తిగా నియమించి పారిశుధ్య పనులు మెరుగుపర్చాలన్నారు. జైనులు నివసించే డీవీకాలనీ ప్రవేశం వద్ద ఓ హోటల్‌లో మాంసాహారం విక్రయిస్తూ వారికి ఇబ్బంది కలిగిస్తు న్నారని.. రోడ్డును ఆక్రమించి క్రయ విక్రయాలు వాటిని వెంటనే తొలగించాలని చెప్పారు. జీరా, మెక్లోడ్డూడా గార్డెన్ల పనులు హడావిడిగా ప్రారంభోత్సవాలు చేసినా వాటి పనులు ఇంకా ప్రారంభించలేదని చెప్పారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం చుట్టూ ఆక్రమణలతో నిండిపోయిందని చెప్పారు. గత 2 ఏండ్ల క్రితం శంఖుస్థాపనలు చేసిన పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. కొన్ని కమ్యూనిటీ హాళ్లు స్థానిక నాయకులు కబ్జాలు చేసిన వాటిని స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

కుక్కల దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలి



